# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

జులై - 2013

సంపుటి-39 సంచిక : 7



## సంపాదక వర్గం

సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు

ఎం. సంయుక్త

ఎన్. పురుషోత్తమరావు

టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు

డా॥ ఏ. విద్యాదేవి


## ఈ సంచికలో...


విశ్వంలో విద్య - 2
పతానావస్థలో ఎయిడెడ్ విద్యా వ్యవస్థ - 3
టీచర్లపై పెరుగుతున్న పని భారం - 5
విద్యా వికాస వేదిక డిమాండ్ - 6
బలహీన పడుతున్న విద్యాహక్కు చట్టం - 7
ముఖ్యమైన ప్రాతినిధ్యాలు - 8
ఎయిడెడ్ రేషనలైజేషన్ జిఓల వివరణ - 9
చారధామ్ విషాదం - 11
వీడిన మబ్బులు (కథ) - 12
యుటియఫ్‌లో సభ్యులుగా చేరండి - 15
బ్యానర్ (కవిత), పాఠకుల అభిప్రాయాలు- 16
ఇంటర్ కమీషనరేట్ ఎదుట ధర్నా - 17
కంప్యూటర్ విద్య బోధనకు శాశ్వత... - 18
ప్రశ్నోత్తరాలు - 20
ఉద్యమవార్తలు...
రౌండ్‌టేబుల్ సమావేశాలు - 22
కార్యవర్గ సమాశేలు - 24
విద్యా సంబరాలు - 27
ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన సభలు - 29
ఎయిడెడ్ రేషనలైజన్‌పై సదస్సులు... - 31
ప్రభుత్వ ఉత్తర్వులు - 32



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 850-00 |
| 5 సం॥ చందా | : | ₹ 450-00 |
| సం॥ చందా | : | ₹ 100-00 |
| విడిప్రతి | : | ₹ 10-00 |

SBI Online
A/c No. 30206957939



**ఐక్య ఉపాధ్యాయ**

గగన్‌మహల్ రోడ్ నం. 7

దోమల్‌గూడ, హైదరాబాద్-29

Ph.No. : 040-27636840

Fax. No. : 040-27650366

MobileNo. : 9490300573

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya@gmail.com


# మరణ శాసనం

విద్యాహక్కు చట్టానికి వక్ర భాష్యం చెబుతూ, ఎయిడెడ్ పాఠశాలల హేతుబద్ధీకరణ కోసం విడుదల చేసిన ఉత్తర్వులు 39,40ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆ పాఠశాలలకు మరణ శాసనం లిఖించింది. స్వాతంత్ర్యానికి పూర్వంనుండే రాష్ట్రంలో విద్యా సేవలందించి ఎందరో మేధావులను, దేశ భక్తులను అందించిన ఘన చరిత్ర కలిగిన ఎయిడెడ్ పాఠశాలలు కాలగర్భంలో కలిసిపోనున్నాయి. ఉపాధ్యాయులు, సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తున్నామంటూ వ్యవస్థను సర్వ నాశనం చేసేందుకుద్దేశించిన చక్కెర పూసిన విషగుళికల వంటివి ఈ జిఓలు. కొద్దిమందికి పదోన్నతులు రావచ్చు, కొన్ని పాఠశాలల్లో తాత్కాలికంగా కొన్ని ఖాళీలు భర్తీ కావచ్చు కానీ అంతిమంగా ఈ దశాబ్దం చివరికల్లా ఎయిడెడ్ విద్యా వ్యవస్థ అంతరించిపోయే ప్రమాదం దాపురించింది.

విద్యాహక్కు చట్టం 6 నుండి 14 సంవత్సరాల వయస్సు కలిగిన బాల, బాలికలందరికీ నాణ్యమైన విద్యను ఉచితంగా అందించటానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. కానీ ఉన్న అవకాశాలను హరించమని చెప్పలేదు. ప్రాథమిక పాఠశాలల్లో 30:1 నిష్పత్తి ప్రకారం 60మంది విద్యార్థుల వరకు కనీసం ఇరువురు టీచర్లుండాలంటే 30లోపు పిల్లలుంటే పాఠశాల మూసివేయమని అర్థమా? ప్రభుత్వ, స్థానిక సంస్థలలో 10మందిలోపు వుంటే పాఠశాలలను మూసివేసిన ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలల విషయంలో 30మంది పైగా వుంటేనే పాఠశాలను కొనసాగించాలని ఆదేశించటం వివక్ష కాదా? ఇంకా యుపిఎస్‌లలోని 6,7 తరగతులలో 30మంది, హైస్కూళ్ళలో 6 నుండి 10 తరగతులలో 75మందిలోపు విద్యార్థులుంటే పాఠశాలలు మూసివేయాలని నిర్ణయించటం కూడా విద్యాహక్కు స్ఫూర్తికి విరుద్ధం. అసలు ఎయిడెడ్ పాఠశాలల్లో పిల్లలెందుకు తగ్గారో ప్రభుత్వం ఏనాడైనా ఆలోచన చేసిందా? గత దశాబ్దంన్నర కాలంగా పదోన్నతులు, నియామకాలపై నిషేధం కొనసాగుతోంది. రిటైరైన, మరణించిన ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీలుగానే ఉండిపోతున్నాయి. బోధించే ఉపాధ్యాయులు లేరు. కనీసం విద్యావాలంటీర్ల నియామకానికీ అనుమతి లేదు. మరి విద్యార్థులెందుకుంటారు ఈ బళ్ళల్లో! ఒకప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేలకుపైగా ఉన్న ఎయిడెడ్ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం నాటికి 3335కి కుదించుకుపోయాయి. పనిచేసే ఉపాధ్యాయుల సంఖ్య 24వేల నుండి 12,137కు తగ్గిపోయింది. అయినా గత సంవత్సరం ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య 5,56,896. ఇప్పుడు కూడా 46:1 విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి కొనసాగుతున్నది.

హేతుబద్ధీకరణ అంటే పాఠశాలల్లో అదనపు పోస్టులను అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు చేయటం, ఉపాధ్యాయులను బదిలీ చేయటం. కానీ ప్రభుత్వం ఉత్తర్వులలో పేర్కొన్న ప్రకారం అవసరమైన పాఠశాలల్లో మంజూరైన పోస్టులు ఖాళీగా వుంటేనే మూతవేసిన పాఠశాలలనుండి లేదా అదనంగా ఉన్న పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ను మాత్రమే బదిలీ చేసి వారి పోస్టులను రద్దు చేస్తారు. పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండి మంజూరైన పోస్టులు లేని పాఠశాలలకు అవసరం మేరకు కొత్త పోస్టులు మాత్రం మంజూరు చేయరు. ఇతర పాఠశాలల్లో అదనంగా ఉన్న పోస్టులనూ తరలించరు. ఇదేం న్యాయం? 1998 నుండి రాష్ట్రంలో అమలు జరుగుతున్న హేతుబద్ధీకరణ విధానానికి భిన్నంగా వుంది ఈ ప్రక్రియ. అంటే ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా వున్న పదివేల పోస్టులూ తక్షణం రద్దు చేసేందుకు పన్నిన కుట్రే ఈ రేషనలైజేషన్ ప్రక్రియ.

ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ విధానాల అమలులో భాగంగా ప్రపంచబ్యాంకు నిర్దేశించిన షరతులకు అనుగుణంగానే ప్రభుత్వ విద్యారంగంపై దాడి కొనసాగుతోంది. ఆ క్రమంలోనే తీవ్రమైన వేటు ఎయిడెడ్ విద్యా సంస్థలపై పడింది. ఇది ఇక్కడితోనే ఆగుతుందని అనుకోలేం. ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలకు కూడా విస్తరిస్తుంది. ఇప్పటికే జిఓ నం.41 ద్వారా 1 కి.మీ. పరిధిలో కనీసం 20మంది బడిఈడు పిల్లలుంటేనే ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలంటూ ప్రభుత్వం రాష్ట్ర విద్యాహక్కు చట్టాన్ని సవరించింది. అంటే వచ్చే సంవత్సరం 20లోపు విద్యార్థులున్న పాఠశాలల మూతకు రంగం సిద్ధమైందన్నమాట.

ఇటువంటి ప్రమాదకర పరిస్థితులలో ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండి ఐక్యంగా ప్రతిఘటిస్తేనే ఈ దాడిని సమర్థవంతంగా తిప్పికొట్టగలము. ఆ క్రమంలోనే 39,40 జిఓల సవరణ కోసం ఐక్యంగా ఉద్యమించాలి. ప్రస్తుతం మంజూరై వున్న ఏ ఒక్క పోస్టునూ రద్దు చేయకూడదు. అర్హులైన ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు కల్పించాలి. ఖాళీ పోస్టులలో నియామకాలు చేపట్టాలి. 2 సంవత్సరాలు సమయమిచ్చి అప్పటి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా హేతుబద్ధీకరణ నిర్వహించాలి. అదనపు పోస్టులను అవసరమైన పాఠశాలలకు తరలించి, ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలి. ఉన్నత పాఠశాలల్లోని అదనపు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఇంగ్లీషు, ఫిజికల్‌సైన్స్ పోస్టులుగా మార్పు చేయాలి. ఈ డిమాండ్లు సాధించుకోవడానికి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవటానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యారంగ శ్రేయోభిలాషులందరూ పూనుకోవాలి. ☯

## విద్యా నిధుల కోతను వ్యతిరేకిస్తూ పోర్చుగీసు ఉపాధ్యాయుల పోరాటం

పోర్చుగీసు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు నూతన పాలసీలను తీసుకు వచ్చింది. ఈ పాలసీ ప్రకారం ప్రభుత్వ విద్యారంగానికి చేసే కేటాయింపుల్లో భారీగా కోతలు విధించనుంది. ఉపాధ్యాయుల పని గంటలు పెంచటం, ఉపాధ్యాయులను తొలగించటం, తొలగించిన ఉపాధ్యాయులకు కంపెన్సేషన్ తగ్గించటం, వివిధ అలవెన్సులను తగ్గించటం ద్వారా ఖర్చులను తగ్గించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఈ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ జూన్ 15న పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లో వేలాది టీచర్లు నిరసన ప్రదర్శన చేశారు. జూన్ 17 నుండి పోర్చుగల్‌లో సెకండరీ పాఠశాలల జాతీయ స్థాయి పరీక్షలు జరుగుతాయి. ఆ రోజు పోర్చుగల్ ఉపాధ్యాయులు దేశ వ్యాప్త సమ్మె నిర్వహించాలని నిర్ణయించారు.

## నైజీరియా ఉపాధ్యాయుల సమ్మె

క్రాస్ రివర్, కోగి, బోర్నో, నైగర్, సోకోటీ మొదలైన 11 రాష్ట్రాల ఉపాధ్యాయులు వేతనాల పెంపు, కనీస వేతనాల అమలు కోసం నైజీరియా యూనియన్ ఆఫ్ టీచర్స్ (ఎన్‌యుటి) ఆధ్వర్యంలో జూన్ 1న సమ్మె చేశారు. ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలు, సర్వీసు కండిషన్స్ ఉన్నప్పుడే దేశంలో నాణ్యమైన విద్య అందించడం సాధ్యమని సంఘ నాయకులు స్పష్టం చేశారు.

## కొరియన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కొరియన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూన్ 22న దక్షిణ కొరియా ఉపాధ్యాయ సంఘం (కెఆర్‌టియు - ఎడ్యుకేషన్ స్కూల్) నిర్వహించనున్న ఉద్యమానికి మద్దతు తెలుపుతూ అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ ఆధ్వర్యంలో అమెరికా ఉపాధ్యాయ సంఘాల నాయకులు జూన్ 19న వాషింగ్టన్ డిసిలోని కొరియన్ ఎంబసీ వద్ద పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. వీరు దక్షిణ కొరియా అధ్యక్షునికి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లేఖను వ్రాసి ఎంబసీ అధికారులకు అందించారు.

## ఇంగ్లాండ్‌లో ఉపాధ్యాయుల సమ్మె

వాయువ్య ఇంగ్లాండ్‌లోని వేలాదిమంది ఉపాధ్యాయులు తమ వేతనాలు, సర్వీసు కండిషన్స్, పెన్షన్ మొ॥ అంశాలపై గతంలో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయటానికి ప్రభుత్వం అంగీకరించని కారణంగా సమ్మెబాట పట్టారు. దేశంలోని ఉపాధ్యాయులను, ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించటానికే ఈ సమ్మె అని సంఘ నాయకులు తెల్పారు. గత మూడు సంవత్సరాలుగా దేశంలోని సంకీర్ణ ప్రభుత్వం ఉపాధ్యాయుల జీతాలు, పెన్షన్, సర్వీసు కండిషన్ల మీద పెద్ద ఎత్తున దాడి చేస్తోందని, ఈ దాడులు సమర్థించుకొనేందుకు ప్రభుత్వ కార్యదర్శి ఉపాధ్యాయులపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని, ప్రభుత్వ విద్యారంగాన్ని ముక్కలు చేస్తున్నారని, ఫలితంగా ఉపాధ్యాయ వృత్తి, ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో పడ్డాయని అన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవటానికి, ఉపాధ్యాయుల సర్వీసు కండిషన్స్ మెరుగు పరచుకోవటానికి గతంలో అంగీకరించిన వేతన పెంపుదలను, పెన్షన్‌ను సాధించుకొనే వరకు ఈ సమ్మె చేయవలసి వస్తోందని సంఘ నాయకులు అన్నారు.



## సైన్యంలో మొదటి మహిళా ఎడిసి గనీవ్ లాల్జీ

సైన్యంలో మహిళా అధికారులను ప్రోత్సహిస్తూ, లక్ష్యాత్మక స్థాయిలను పెంచాలని సైన్యం ఏర్పాటు చేసిన అధ్యయన బృందం ఆదేశించిన నేపథ్యంలో ఆర్మీ చీఫ్ తీసుకున్న నిర్ణయం భారత సైన్యంలో మొట్టమొదటిసారిగా ఒక మహిళా అధికారిని ఎడిసిగా నియమింపజేసింది. యువ ఇంటెలిజెన్స్ అధికారి లెఫ్టినెంట్ గనీవ్ లాల్జీ ఈ ఘనత సాధించింది.

ఎడిసిలుగా నియమించబడే అధికారులు సైన్యంలోని అత్యున్నత కమాండర్లు, ఆర్మీ చీఫ్‌కు వ్యక్తిగత సహాయకులు గా పనిచేస్తారు. మూడవ తరం సైనికాధికారిణి అయిన లాల్జీ అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియలో విజేత కాగలిగింది. ఇది భవిష్యత్తులో ఎందరో మహిళలు సైన్యంలో ముఖ్యపాత్ర పోషించడానికి స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

## అగర్తలాలో ఎస్‌టిఎఫ్ఐ కార్యవర్గ సమావేశం

ఎస్‌టిఎఫ్ఐ కేంద్ర కార్యవర్గ సమావేశం ఆగస్ట్ 11,12 తేదీలలో త్రిపుర రాష్ట్రం అగర్తలాలో నిర్వహిస్తున్నట్లు ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి కె.రాజేంద్రన్ తెలిపారు. ఈశాన్య ప్రాంతంలోని గిరిజన రాష్ట్రమైన త్రిపురలో త్రిపుర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం (టిజిటిఏ), త్రిపుర ఉపాధ్యాయ సంఘ (టిటిఏ)ల ఆతిథ్యంలో మొట్టమొదటిసారిగా ఈ సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

## ఇగ్నో బిఇడికి దరఖాస్తుల ఆహ్వానం

ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) విజయవాడ రీజనల్ సెంటర్ వారు ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు దూరవిద్య బిఇడి కోర్సు-2014లో ప్రవేశానికి నిర్వహించే అర్హత పరీక్షకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు ఫారాలను 31 జులై 2013లోగా ఇగ్నో అధ్యయన కేంద్రాల నుండి రు.1000/- చెల్లించి పొందవచ్చు లేదా ఇగ్నో వెబ్‌సైట్ www.ignou.ac.in నుండి డౌన్‌లోడ్ చేసుకొని పూర్తి చేసిన దరఖాస్తుకు రూ.1050/- డిడి జతచేసి ఇగ్నో రీజనల్ సెంటర్, విజయవాడకు ఆగస్ట్ 8లోగా పంపించాలి. 2013 సెప్టెంబర్ 8 (ఆదివారం)నాడు వ్రాత పరీక్ష నిర్వహిస్తారు. పూర్తి వివరాలను నోటిఫికేషన్‌లో లేదా వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

# పతానావస్థలో ఎయిడెడ్ విద్యావ్యవస్థ



నాగటి నారాయణ
యుటియఫ్ రాష్ట్ర గౌ॥అధ్యక్షులు

పాఠశాల విద్యాశాఖ విడుదల చేసిన జిఓ 40తో ఎయిడెడ్ విద్యా వ్యవస్థ పతనానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. విద్యార్థులు 30లోపు వుండే ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లోని 6,7 తరగతుల్లో 30మందిలోపు వుంటే అవి, 6-10 తరగతుల్లో 75మందిలోపు విద్యార్థులు వుండే హైస్కూళ్లను దండగమారి పాఠశాలలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఆయా పాఠశాలల్లో ప్రభుత్వ ఖర్చుతో నడుస్తున్న టీచర్ పోస్టులను రద్దు చేస్తోంది. ఆ పోస్టుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వేరే చోటికి పంపిస్తారు.

ఇక రెండో విషయం, విద్యార్థులు ఎక్కువగా వుండే ఎయిడెడ్ స్కూళ్లలో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి (1:30) మరియు స్టాఫ్ ప్యాట్రన్ మేరకు అర్హత వున్న ఎయిడెడ్ పోస్టులను వుంచుతారు. మిగిలిన వాటిని రద్దు చేస్తారు. కొన్ని పాఠశాలల్లో ఎయిడెడ్ పోస్టుల దామాషాకి మించి ఎక్కువమంది విద్యార్థులు వున్నారు. వాటికి అదనంగా కావాల్సిన పోస్టులను యిచ్చేది లేదని ప్రభుత్వం తేల్చేసింది. అలాంటి స్కూళ్లలో యాజమాన్యాలు స్వంత ఖర్చుతో చాలా సంవత్సరాల నుండి అన్ఎయిడెడ్ ఉపాధ్యాయులతో పని చేయిస్తున్నారు. వారు ఏదో ఒకనాటికి ఎయిడెడ్ పోస్టుల్లోకి విలీనం అవుతామనే ఆశతో నామమాత్రపు జీతాలతో పనిచేస్తున్నారు. అలాంటి వారి ఆశలన్నీ అడియాశలు అయినట్లే. కొన్ని స్కూళ్లలో ఎయిడెడ్‌తోపాటు అన్ఎయిడెడ్ సెక్షన్‌లు నడుస్తున్నాయి. కొంతకాలం తర్వాత వాటికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ వస్తుందనే నమ్మకంతో నడుపుతున్నారు. ఈ జీఓతో అవి శాశ్వతంగా అన్ఎయిడెడ్‌గానే మిగిలిపోతాయి. కాలంగడుస్తున్నకొద్దీ ఎయిడెడ్ టీచర్లు రిటైర్ అవుతుంటే వాటిలో నియామకాలు లేనందున అవి క్రమంగా రద్దయిపోతుంటాయి. కొంతకాలం తర్వాత ఎయిడెడ్ స్కూళ్లు అన్నీ అంతరించిపోతాయి. ఎయిడెడ్ పోస్టుల రద్దుల పర్వం కాలేజీల్లో ఇప్పటికే అమల్లో వుంది. ఎయిడెడ్ కాలేజీల్లో రిటైర్మెంట్ వలన, ప్రమోషన్ వలన ఖాళీ అయ్యే లెక్చరర్ పోస్టులను రద్దుచేస్తూ 2005లోనే జిఓ 35 వచ్చింది. ఆనాడు సరైన ప్రతిఘటన లేకపోవటంతో ప్రభుత్వ పన్నాగం ఫలించింది. అదే ప్రయోగాన్ని ఇప్పుడు ఎయిడెడ్ స్కూళ్లకు విస్తరించింది.

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ పరిపాలనలోనే ఎయిడెడ్ స్కూళ్లు, కాలేజీల వ్యవస్థ ఆవిర్భవించింది. విద్యావ్యాప్తి కోసం ఆనాడు దేవాలయాలు, చర్చిలు, ధార్మిక సంస్థలు, విద్యా దాతలు, స్వచ్ఛంద సంస్థలు నడిపే విద్యాలయాలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ సదుపాయం కల్పించి ప్రభుత్వమే ప్రోత్సహించింది. లక్షలాదిమందికి ఎయిడెడ్ పాఠశాలలే విద్యాదానం చేశాయి. స్వాతంత్రోద్యమ కారుల నుండి ఈనాడు అత్యున్నత స్థానాల్లో వున్న రాజకీయ నాయకులు, అధికారులు, మేధావులు, విద్యావేత్తల్లో అనేకమంది ఎయిడెడ్ విద్యాలయాల నుండి ఎదిగి వచ్చినవారే. ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్.టి.రామారావు, కె.రోశయ్య, వై.ఎస్.రాజశేఖర రెడ్డి ఏదో దశలో ఎయిడెడ్ విద్యాలయాల్లో చదివినవారే. అలాంటి చరితాత్రక ఎయిడెడ్ విద్యాలయాలు ఈనాడు ప్రభుత్వ తప్పుడు విధానాల వలన చరిత్ర కాలగర్భంలో కలిసిపోతున్నాయి. 2004 అక్టోబర్ (మెమో నం.12080) నుండి ఎయిడెడ్ స్కూళ్లలో ఉపాధ్యాయ నియామకాలపైన నిషేధం విధించారు. అది సరైంది కాదని, ఎయిడెడ్ స్కూళ్ల పట్ల ప్రభుత్వ బాధ్యత విస్మరించ కూడదని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల మేరకేనని పేర్కొంటూ మరియు ఎయిడెడ్ స్కూళ్ల విషయంలో 2012 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుకనుగుణంగా అంటూ వాటికి విరుద్ధంగా యిచ్చిన తాజా ఉత్తర్వుల్లో ఎయిడెడ్ పోస్టుల రద్దుకు, స్కూళ్ల మూసివేతకు ప్రభుత్వం పూనుకొన్నది.

ఒకనాడు 5వేలుపైగా వుండే ఎయిడెడ్ స్కూళ్ల సంఖ్య ఈనాడు (2012-13) 3335కి పడిపోయింది. ఉపాధ్యాయుల సంఖ్య 23వేల నుండి 13వేలకు తగ్గిపోయింది. ఖాళీగా వున్న 10వేల ఎయిడెడ్ పోస్టుల్లో జిఓ 40 దెబ్బతో దాదాపు ఒకేసారి 5వేల పోస్టులు రద్దవుతాయి. మిగిలినవి ఏడాదికి కొన్ని (రిటైర్మెంట్స్‌తో) చొప్పున రద్దయిపోతాయి. ఇప్పటికీ ఎయిడెడ్ స్కూళ్లలో 5.56 లక్షలమంది విద్యార్థులు వున్నారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతుల వారే ఎక్కువగా వుంటారు. ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి (1:30) ప్రకారం యింకా 6వేలమంది ఉపాధ్యాయుల అవసరం వున్నది. హైస్కూళ్లలో ఇంగ్లీష్, తెలుగు, ఫిజికల్‌సైన్స్ తదితర సబ్జెక్ట్ టీచర్లు యింకో 5వేలమంది కావాలి. వెరసి 11వేలమంది ఉపాధ్యాయులను నియమిస్తే ఎయిడెడ్ విద్యాలయాలు ఎంతో బాగా పనిచేస్తాయి. ఆ స్కూళ్లల్లో చదివే విద్యార్థులకూ నాణ్యమైన విద్యను అందించే అవకాశం వున్నది. ఇంగ్లీష్ మీడియం సెక్షన్స్‌ని కూడా గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కి అనుమతిస్తే మరికొన్ని లక్షలమంది విద్యార్థులకు ఎయిడెడ్ విద్యను అందించవచ్చును. ప్రైవేట్ అన్ఎయిడెడ్ పేరుతో వసూలు చేస్తున్న ఫీజుల భారాన్ని తొలగించవచ్చును.

ఎయిడెడ్ స్కూళ్ల పట్ల ప్రభుత్వ వివక్ష దశాబ్దకాలంగా పెరుగుతూ వస్తోంది. ఎయిడెడ్ స్కూళ్లను, టీచర్లను వదిలించుకొనే ప్రభుత్వ చర్యలు ప్రపంచబ్యాంక్ షరతులను నెత్తికెత్తుకున్న తెలుగుదేశం పార్టీ పరిపాలనలోనే ప్రారంభమైనవి. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం యాక్ట్ 9/2000 తెచ్చి ఎయిడెడ్ టీచర్ల అన్ఎయిడెడ్ సర్వీస్‌ని ఎత్తేసింది. ఉపాధ్యాయ సంఘాల ఉద్యమాలు మరియు ఆనాటి రాజకీయ పరిస్థితుల్లో ఆ దుర్మార్గమైన చట్టం సవరించబడింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర రెడ్డి ప్రభుత్వం యాక్ట్ 37/2005 మరియు యాక్ట్ 26/2006 తీసుకువచ్చి అన్ఎయిడెడ్ సర్వీస్‌ని పూర్తిగా రద్దు చేసింది. ఎయిడెడ్ టీచర్ల జీతాల్లో, పెన్షన్‌లలో భారీగా కోతలు విధించారు. జిఓ 1014 తీసుకొచ్చి ఎయిడెడ్ సిబ్బందికి ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని ఎత్తేసింది. 2007లో యాక్ట్ 11/1995ని సవరించి ఎయిడెడ్ విద్యాలయాల మెయింటెనెన్స్ గ్రాంట్‌కి నీళ్లొదిలారు. విద్యా హక్కు చట్టం, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, కంప్యూటర్ విద్య తదితర పథకాల ప్రయోజనాలను ఎయిడెడ్ స్కూళ్లకు వర్తింపజేయటం లేదు. కనీసం పేద వర్గాల పిల్లలకు కూడా రెండు జతల దుస్తులు ఇవ్వటం లేదు. ఇంతటి తీవ్రమైన వివక్ష గతంలో ఎన్నడూ లేదు.

రాష్ట్ర విద్యారంగంలో చరిత్రాత్మకమైన సేవలు అందించిన ఎయిడెడ్ విద్యా వ్యవస్థను విచ్ఛిన్నం చేయటం సరైంది కాదు. ఈ విషయాన్ని ప్రభుత్వం పున:పరిశీలించాలి. ఎయిడెడ్ విద్యాలయాలను యధాతథంగా కొనసాగించటానికి, వాటిని మరింత అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ఇందుకు సంఘాలు, సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి. ఇంగ్లీష్, తెలుగు, ఫిజికల్‌సైన్స్ వంటి పోస్టులతో 1:30 నిష్పత్తికి మించి విద్యార్థులు వున్న హైస్కూళ్లు, యుపిఎస్‌లకు అదనంగా గ్రాంట్-ఇన్-ఎయిడ్ పోస్టులను అనుమతించాలి. విద్యార్థులు తక్కువ వుండే పాఠశాలల్లో మిగులుగా తేలే పోస్టులను అవసరమైన ఎయిడెడ్ స్కూళ్లకు షిఫ్ట్ చేయాలి. హైస్కూళ్లలో తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం సెక్షన్స్‌కి అనుమతి యిచ్చి, వాటికి అవసరమైన ఉపాధ్యాయులను గ్రాంట్-ఇన్-ఎయిడ్‌తో యివ్వాలి. ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఎయిడెడ్ స్కూళ్లలోని విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు సమకూర్చాలి. పతనమవుతున్న ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రక్షించి సజీవంగా కొనసాగించేందుకు ప్రత్యేక కృషి జరగాలి. ☯

# INDIRA GANDHI NATIONAL OPEN UNIVERSITY
# REGIONAL CENTRE, VIJAYAWADA

## ADMISSION TO MANAGEMENT PROGRAMMES (MP) OPENMAT-XXXIV BACHELOR OF EDUCATION (B.Ed.), POST BASIC B.SC. NURSING (OPENNET-III) PROGRAMMES - JANUARY 2014

### MANAGEMENT PROGRAMME

IGNOU invites applications for the following Degree/ Diploma programmes in Management:

- Master of Business Administration (MBA)
- Diploma in Management (DIM)
- Post Graduate Diploma in Management (PGDIM)
- Post Graduate Diploma in Human Resource Management (PGDHRM)
- Post Graduate Diploma in Financial Management (PGDFM)
- Post Graduate Diploma in Operations Management (PGDOM)
- Post Graduate Diploma in Marketing Management (PGDMM)
- Post Graduate Diploma in Financial Market Practice (PGDFMP)

All the above programmes have multi-media design, and technology aided delivery systems. These are offered through countrywide network of study centres. The University will be admitting the students for the above degree/diplomas in Management starting from January, 2014 through an Entrance Test 'OPENMAT-XXXIV' to be held on Sunday, the 8th September, 2013 all over the country.

**ELIGIBILITY FOR ADMISSION:**

1. Graduation in any discipline with 50% marks for General Category/45% for Reserved Category, with 3 years (Post qualification) managerial/supervisory/ professional experience.

**OR**

Professional Degree with 50% marks in: Engineering/ Medicine/ Chartered Accountancy (ICAI)/Cost and Works Accountancy (ICWAI)/ Company Secretaryship (ICSI)/Law.

2. Clearance of OPENMAT conducted by IGNOU.

**LAST DATE: Filled in form for Entrance Test 'OPENMAT-XXXIV' must reach, the Registrar (SED), IGNOU, Maidan Garhi, New Delhi - 110068, by Registered Post/Speed Post on or before 8th August, 2013.**

### BACHELOR OF EDUCATION (B.Ed.) PROGRAMME

The B.Ed. Programme offered by IGNOU is an innovative programme utilizing self instructional materials and information technology along with interactive personal contact programmes. The programme is essentially a judicious mix of theoretical and practical courses to develop in practicing teacher's appropriate knowledge, skills, understanding and attitudes.

The B.Ed. Programme of IGNOU is recognized by the NCTE vide their Letter No. F3/DL-83/99/7807-7812 dated 31.05.1999 and is offered in NCTE approved Training Colleges in the country.

The admission to this programme is on the basis of an Entrance Test to be conducted on Sunday the 8th September, 2013 all over the country.

**Duration**: 2 years
**Medium of Instruction:** English & Hindi

**ELIGIBILITY FOR ADMISSION:**

1. A Bachelor's degree or a higher degree with fifty (50%) percent marks from a recognized University. However, teachers appointed prior to the commencement of NCTE Regulation, Norms and Procedures, second amendment regulation dated 30.3.2010 the requirement of 50% marks shall not apply.
2. Serving teachers with two years (2 years) teaching experience in a Government or Government Recognized School..
3. The reservation for SC/ST/OBC and other categories shall be as per the rules of the Central/State Government whichever is applicable. There shall be relaxation of 5% marks for them.

Candidates who have appeared in the qualifying examination (Bachelor/higher degree) and the result are awaited can also apply.

**LAST DATE: Filled in form should be submitted at the concerned Regional Centre on or before 8th August, 2013.**

### POST BASIC B.Sc. NURSING PROGRAMME (OPENNET-III)

Admission will be done through an Entrance Examination (OPENNET-III) to be conducted on Sunday, 8th September, 2013 at all India level.
**Duration** : 3 years
**Medium of Instruction** : English
**ELIGIBILITY FOR ADMISSION:** 10+2 with three years Diploma in General Nursing and Midwifery (GNM) with minimum of two years experience in the profession. (For male nurses or nurses who have not done midwifery in the GNM programme should have a certificate in any of the nursing courses of 6-9 months duration prescribed by the Indian Nursing Council in lieu of midwifery). **OR** 10th class (Matriculation) or its equivalent with three years diploma in General Nursing and Midwifery (GNM) with minimum of five years experience in the profession. (For male nurses or nurses who have not done midwifery in the GNM programme should have a certificate in any of the nursing courses of 6-9 months duration prescribed by the Indian Nursing Council in lieu of midwifery). The B.Sc. N(PB) form can be downloaded from website. However, the prospectus will be available in Regional Centers after 5th July, 2013.
**Last Date:** Filled in form must reach, the Registrar (SED), IGNOU, Maidan Garhi, New Delhi - 110068, by Registered Post/Speed Post on or before **8th August, 2013.**

**NOTE :** * There is no age bar for admission to the above Programmes. * The University reserves the right to grant/deny admission to the candidates.

### ADMISSION FOR UNDER GRADUATE AND POST GRADUATE PROGRAMMES FOR JULY 2013 CYCLE

The last date for admission into various Certificate, Diploma, Bachelor and Master Degrees Programmes for July 2013 session is 31st July 2013 with a late fee of Rs. 500/-. Filled in forms have to be submitted to Regional Centre, Vijayawada on or before 31st July 2013. Applications forms are available at the LSCs also.
For details contact to the Regional Centre, Vijayawada. Filed-in forms for July 2013 cycle need to be submitted to the Regional Centre, Vijayawada only.

### AVAILABILITY OF STUDENT HANDBOOK & PROSPECTUS

IGNOU Regional Centre, SKPVV Hindu High School Premises, Kothapet, Vijayawada – 520001 (0866-2565253, 2565959) and SC-0102, V.R. College, Nellore (0861-2301316, 2322226), SC-0104, TJPS College, Guntur (0863-2244955), SC-0148, Kavitha Memorial Degree College, Khammam (08742-223799, 253949), SC-0159, Sri Padmavathi Mahila Vishwavidyalayam, Tirupati (0877-2284593), SC-0106, Saibaba National Degree College, Anantapur (08554-235970, 241141), SC-0108, Osmania College, Kurnool (08518-43834) PSC-0160, IASE, Sri Venkteswara University, Tirupati-517502 (0877-2249811, 2289367), PSC-0162, St. Josephs College of Education, Sambasivapet, Guntur (0863-2223090), PSC-0163, A.J. College Of Education, Rajupet, Machlipatnam (08672-222266) by sending a sum of Rs. 1050/- each through a Demand Draft in favour of IGNOU payable at Vijayawada or by paying Rs. 1000/- in cash at the respective sale counters. Please write your name and address on the back of the DD. **Last date for receipt of request for 'PROSPECTUS' by post is 31st July, 2013.**

Application form and prospectus can also be downloaded from the website: www.ignou.ac.in and sent along with a DD for Rs. 1050/- for Management Programme/B.Ed./B.Sc.N(PB) in favour of IGNOU payable at Vijayawada in case of Bachelor of Education (B.Ed.) programme by Registered/Speed Post at the following addresses:

| ADDRESS WHERE TO SUBMIT THE APPLICATION FORM | PROGRAMME |
|---|---|
| Indira Gandhi National Open University, Block-12, Maidan Garhi, New Delhi-110068 | OPENMAT and Post Basic B.Sc. Nursing |
| IGNOU Regional Centre, , SKPVV Hindu High School Premises, Kothapet, Vijayawada – 520001 | Bachelor of Education (B.Ed.) Programme |

**Form is also available at www.ignou.ac.in**

# టీచర్లపై పెరుగుతున్న పని భారం



ఎం.కోటేశ్వరరావు
ప్రముఖ పాత్రికేయులు

ఇప్పటికే పని భారంతో ఉన్న మన టీచర్లు భవిష్యత్‌లో మరింత భారాన్ని మోయాల్సిన పరిస్థితులు రాబోతున్నాయి. పశ్చిమ దేశాలలో ఏం చేస్తే దానిని గుడ్డిగా పునరావృతం చేయటంలో మన అధికార యంత్రాంగం, పాలకులు ముందున్నారు. జూన్ 25న విడుదలైన ఓయిసిడి(ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కోపరేషన్ అండ్ డెవలప్‌మెంట్) విడుదల చేసిన నివేదికలోని అంశాలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. పాలకవర్గాలకు నొప్పి కలగకుండా వ్యవహరించే ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్(ఇఐ) కూడా గర్హించాల్సి వచ్చింది. టీచర్ల వేతనాలకు కోతలు, పని గంటలు పెంచుతున్నట్లు ఆ నివేదిక పేర్కొన్నది. సంక్షుభిత పరిస్థితులలో అవకాశాలన్నీ ఉన్నత విద్యావంతులకే దక్కుతున్న స్థితిలో ప్రపంచమంతటా నాణ్యమైన విద్యను అందించాలన్న ఆకాంక్ష నానాటికీ పెరుగుతోంది. ఇటువంటి స్థితిలో పాలకవర్గాలు విద్యపై పెట్టుబడులను తగ్గించేందుకు పూనుకున్నాయి. ఓయిసిడిలోని ఎక్కువ దేశాలలో జిడిపి పెరుగుతున్నప్పటికీ సంక్షోభం కారణంగా పొదుపు పేరుతో విద్యారంగంపై చేస్తున్న ఖర్చు మూడోవంతు దేశాలలో తగ్గించారు. సంక్షోభం ప్రారంభంలో 2008-10 సంవత్సరాలలో ఎస్తోనియా(10), హంగరీ(10), ఐస్‌లాండ్(12), ఇటలీ(7), అమెరికా(ఒకశాతం) చొప్పున విద్యారంగ బడ్జెట్లకు కోత పెట్టాయి. అదే 2011-12లో మొత్తం 34 దేశాలకు గాను 15 చోట్ల కోతలు విధించారు. తొలిసారిగా 2000 సంవత్సరం తరువాత 2009-11 సంవత్సరాల మధ్య అన్ని స్థాయిల్లో టీచర్ల వేతనాలు సగటున రెండుశాతం తగ్గాయి. జపాన్, ఫ్రాన్స్, గ్రీస్, స్విడ్జర్లాండ్‌లో 2000-11 మధ్య వేతనాలు తగ్గగా, 2009-11 సంవత్సరాల మధ్య అదనంగా అమెరికాతో సహా మరో 15 దేశాలలో తగ్గాయి. ఒయిసిడి దేశాలలో బెంచ్‌మార్క్ వేతనాలలో కిండర్ గార్డెన్ టీచర్లు 80శాతం, ప్రాథమిక పాఠశాలల టీచర్లు 82, లోయర్ సెకండరీ టీచర్లు 85, హయ్యర్ సెకండరీ టీచర్లు 89శాతం వేతనం మాత్రమే పొందుతున్నారు. సగం దేశాలలో బోధనా సమయాన్ని పెంచారు. జపాన్, ఇజ్రాయెల్‌లో ప్రాథమిక టీచర్లకు 15శాతం, పోర్చుగల్, స్పెయిన్‌లో అప్పర్ సెకండరీ టీచర్లకు 25శాతం ఇలా అనేక దేశాలలో బోధనా సమయాన్ని పెంచారు.

## విద్య అసమానతలతో పేదలకు నష్టం

ధనవంతులూపేదల మధ్య ఉన్న సంపదల అంతరం వారి పిల్లల మీద కూడా పడుతుందా? అవును అని అమెరికా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తాజాగా ప్రచురించిన ఒక పుస్తకం చెబుతోంది. అమెరికాకు ఇతర దేశాల నుంచి వచ్చిన వారి పిల్లలు, అక్కడి పిల్లల మధ్య అదే విధంగా భిన్నమైన ఆర్థిక నేపథ్యం ఉన్నవారి పిల్లల మధ్య తేడా గురించి రచయితలు దీనిలో చర్చించారు. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ప్రుడెన్స్ కార్టర్ తేడా ఎలా ఉందో ఒక ఉదాహరణతో చెప్పారు.

ఒక ఎత్తైన భవనపు చివరి అంతస్తుకు చేరాలంటే ధనికుల పిల్లలు చిన్న వయసులోనే స్కూలుకు వెళ్లటం వంటి అవకాశాలతో వారు లిఫ్ట్ ఎక్కి వేగంగా పై అంతస్తుకు వెళుతుండగా పేదల పిల్లలు పగిలిన మెట్లు, ఆసరా పట్టుకొనేందు కు పక్కనే రెయిలింగ్‌లు కూడా లేక ఎక్కడ పడిపోతామో అన్నట్లు మెల్లగా ఎక్కి ఆలస్యంగా వెళుతున్నట్లుగా పరిస్థితి ఉందన్నారు. వీరికి పుట్టుకతో నే అవకాశాల అంతరం ప్రారంభం అవుతుంది. జీవితంలో ఒకే రకమైన అవకాశాలు వారికి రావటం లేదు. అందరికీ సమాన అవకాశాలు కల్పించలేకపోవటమే కాదు, ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని కార్టర్ చెబుతున్నారు. జీవిత కాలంలో ఆదాయం, ఉత్పాదకత నష్టం వలన 160 బిలియన్ డాలర్లు సంభవిస్తుందని, సామాజికంగా సంభవించే నష్టం కూడా కలుపుకుంటే పేదలకు తగిన విధంగా విద్య గరపని కారణంగా 600 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. మనం ఎక్కువగా సాధించిన వాటి గురించే కేంద్రీకరిస్తున్నాం తప్ప అవకాశాల గురించి పట్టించుకోవటం లేదని కార్టర్ చెప్పారు. విద్యావ్యవస్థను ఒక వ్యాపారం అనుకుంటే నాణ్యమైన ముడిసరకులను పెట్టుబడిగా పెడితేనే ఫలితం సక్రమంగా ఉంటుందని గ్రహించాలన్నారు. పరీక్షల్లో మార్కులు సాధించటాన్నే మనం చూస్తే విద్యా రంగంలో ఉన్న అంతరాన్ని తగ్గించలేమని స్పష్టం చేశారు.

మన సమాజానికి దీన్ని వర్తింప చేసుకొని చూస్తే అంతరం, దాని వలన జరుగుతున్న నష్టం ఎంత తీవ్రంగా ఉంటోందో అర్థం చేసుకోవచ్చు. ఐక్యరాజ్యసమితి 2015 నాటికి అందరికీ విద్య అందించాలనే లక్ష్యాన్ని నిర్ణయించిన విషయం తెలిసినదే. అది ఎంతవరకు అమలు జరుగుతున్నదని పర్యవేక్షించేందుకు ఐరాస అనుబంధ సంస్థ యునెస్కో ప్రతి ఏడూ పర్యవేక్షక నివేదికలను విడుదల చేస్తోంది. తాజా నివేదికలోని అంశాలను చూసినపుడు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం ప్రచురించిన పుస్తకంలోని అంశాలను ఈ నివేదిక బలపరిచేదిగా ఉంది. ఈ శతాబ్ది ప్రారంభంలో ప్రపంచంలో ఒకటో తరగతిలో చేరిన వంద మంది పిల్లల్లో ఐదవ తరగతికి చేరేసరికి కేవలం 75 మందే మిగులుతున్నారు. అయితే ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్న 2011లో కూడా పరిస్థితి అదే విధంగా ఉందని యునెస్కో నివేదిక పేర్కొన్నది. మధ్యలోనే బడి మానేస్తున్న పిల్లలెవరు? బడి ఈడులో బడి బయట ఉన్న వారెందరు?

ప్రపంచంలో 2011లో 5.72 కోట్ల మంది బడి బయట ఉంటే వారిలో మధ్యలో మానుకున్నవారు 23శాతం, బడిలో చేరేందుకు అవకాశం ఉన్నవారు 28శాతం, అసలు చేరే అవకాశం లేనివారు 49శాతం ఉన్నారు. దక్షిణ, పశ్చిమాసియాలో కోటీ 24లక్షల మంది ఉండగా వారిలో పైన పేర్కొన్నవారి శాతాలు వరుసగా 36,17,47గా ఉన్నాయి. ఇదే ఉత్తర అమెరికా, పశ్చిమ ఐరోపా(ధనిక దేశాలు)లో 12లక్షల మంది ఉండగా 20,78, 3శాతాలుగా ఉన్నాయి. అంటే ఆలస్యంగా అయినా బడికి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. అత్యంత దుర్భర పరిస్థితులు ఉన్న సబ్ సహారా ప్రాంత దేశాలలో బడి బయట 2.98 కోట్ల మంది ఉన్నారు. వారిలో బడికి వెళ్లే అవకాశం లేనివారు 57శాతం మంది ఉన్నారు.

బడికి వెళ్లని పిల్లల కుటుంబాల ఆర్థిక స్థితిగతులు 57 దేశాలలో ఎలా ఉన్నాయో చూడండి. ధనికులు, ఎగువ మధ్యతరగతి, మధ్య

## ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని నిరోధించాలి

# విద్యా వికాస వేదిక డిమాండ్

విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో జూన్ 23న హైదరాబాద్‌లోని పాఠశాల విద్యా సంచాలకుల కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యారంగ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. వేదిక కన్వీనర్ ఎన్.నారాయణ అధ్యక్షత వహించగా మాజీ పార్లమెంట్ సభ్యులు పి.మధు, ఎమ్మెల్సీ పి.సుధాకర్‌రెడ్డి, లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి చెన్నయ్య, పాఠశాల విద్యాశాఖ విశ్రాంత అదనపు సంచాలకులు పి.వీరభద్రారెడ్డి తదితరులతో పాటు వివిధ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర విద్యారంగం ముఖ్యంగా పాఠశాలల్లో ముసురుకొన్న సమస్యలు గురించి చర్చించి కొన్ని డిమాండ్లను రూపొందించారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో సగటున ఇద్దరు లేక ముగ్గురు టీచర్లే వున్నారు. 10వేల పాఠశాలల్లో ఒక్క టీచరే వున్నారు. 10మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన యుపిఎస్‌ల్లో ఐదారుగురే వున్నారు. అందువలన సరైన విద్యాబోధన జరగటం లేదు. ప్రతి యేటా వినియోగించే 55వేలమంది విద్యావాలంటీర్‌లను యింతవరకు నియమించలేదు. ఖాళీగా వున్న 25వేల రెగ్యులర్ టీచర్ పోస్టుల్లో కొత్త వారిని నియమించటం లేదు. అందువలన 80వేలమంది ఉపాధ్యాయులను వెంటనే నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను నివారించాలి. జిఓ 40ని సవరించి ఎయిడెడ్ స్కూళ్లలో ఖాళీగా వున్న 10వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లలో తగినంతమంది ఉపాధ్యాయులను నియమించాలి.

విద్యాహక్కు చట్టం ప్రకారం విద్యార్థులకు యివ్వాల్సిన పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల దుస్తులు వెంటనే యివ్వాలి. ఈ ఎన్‌టైటిల్‌మెంట్స్‌కి తిలోదకాలు యిస్తున్న జిఓ 41ని సవరించాలి. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు నిర్వహించాలి. 3 సంవత్సరాల వయసు నిండిన బాలబాలికలను బడిలో చేర్చుకోవాలి. మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహార విలువలతో పాటు ఉదయం అల్పాహారం సాయంత్రం ఉపాహారం యివ్వాలి. అన్ని పాఠశాలలకు వంటశాలలు, స్టోర్ రూమ్‌లు ఏర్పాటు చేసి తరగతి గదుల నిర్వహణకు ఆటంకం లేకుండా చేయాలి. త్రాగునీటి సదుపాయాలు, టాయ్‌లెట్స్ నిర్వహణ ఏర్పాట్లు చేయాలి. పాఠశాలల పరిశుభ్రత, కాపలాకోసం, బోధనేతర సిబ్బందిని నియమించాలి. ఎంఇఓ పోస్టులు భర్తీచేసి పర్యవేక్షణ, తనిఖీ వ్యవస్థలను పునరుద్ధరించాలి.

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల భారాలను నియంత్రించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అసలు సమస్యలు పరిష్కరించకుండా విద్యా సంబరాలు జరుపుకొంటున్న ప్రభుత్వ వైఖరిని సమావేశం ఆక్షేపించింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి ప్రాతినిధ్యాలు చేయటంతోపాటు విశాలమైన విద్యా వికాస ఉద్యమాన్ని నిర్మించాలని సమావేశం తీర్మానం చేసింది.

తరగతి వారి పిల్లలు 43శాతం ఉండగా పేదల పిల్లలు 57శాతం ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని వారు 23, పట్టణాలలో 12శాతం మంది బడికి వెళ్లటం లేదు. బాలికల్లో 21, బాలల్లో 20శాతం మంది సగటున ఉన్నారు. అన్ని తరగతుల వారిలో బాలికలు ఎక్కువ మంది బడికి వెళ్లటం లేదు. అయితే అందరికీ విద్య లక్ష్యం దగ్గర పడేకొద్దీ బడికి వెళ్లని పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని అందరూ భావించారు. ఈ శతాబ్ది ప్రారంభం(2000 సం)లో 10.2కోట్ల మంది ఉండగా 2010 నాటికి 5.9 కోట్లకు తగ్గగా, మరుసటి ఏడాదికి 5.7కోట్లకు తగ్గింది. ఈ ధోరణి చూస్తుంటే అందరికీ విద్య లక్ష్యం చేరటం 2015 గడువులోగా సాధ్యం కాదేమోనని యునెస్కో వ్యాఖ్యానించింది. దీనికి ఒక కారణంగా ధనిక దేశాలు విద్యకు అందిస్తున్న సహాయం తగ్గించటంగా పేర్కొన్నది. రెండువేల సంవత్సరం నుంచి 2005 మధ్య 10.2 కోట్ల నుంచి 7.05 కోట్లకు తగ్గగా తదుపరి ఆరు సంవత్సరాలలో 5.72కోట్లకు మాత్రమే తగ్గింది.

### విద్యకు తగ్గుతున్న ధనిక దేశాల సాయం

ధనిక దేశాలు చేస్తున్న సాయం 2009 తరువాత నుంచి తగ్గటం ప్రారంభమైంది. దీనికి కారణం 2008 నుంచి ప్రారంభమైన ఆర్థిక సంక్షోభమే అని చెప్పనవసరం లేదు. అమెరికా,ఐరోపా ధనిక దేశాలు ఆఫ్ఘనిస్తాన్ వంటి చోట్ల యుద్ధాలకు ఏటేటా బడ్జెట్లు పెంచుతున్నారు. సిరియా వంటి చోట్ల కొత్త దాడులకు రంగం సిద్ధం చేస్తున్నారు. వాటికి నిధుల కొరత లేదుగాని పేద, వర్ధమాన దేశాలకు చేస్తున్న సాయానికి కోత విధించటం ఆ దేశాల వర్గ నైజానికి నిదర్శనం. విద్యా సాయం విషయానికి వస్తే 2002–2009 మధ్య 670 కోట్ల డాలర్ల నుంచి 1440 డాలర్లకు పెరిగింది. మరుసటి ఏడాది అంతే మొత్తం ఉండగా 2011లో 1340 కోట్లకు తగ్గింది. అయితే కొన్ని దేశాలు పెంచిన తరువాత ఈ స్థితి ఉందని గమనించాలి. సంక్షోభపు దెబ్బ ఎక్కువగా ఉన్న అమెరికా, ఫ్రాన్స్, జపాన్, నెదర్లాండ్స్, కెనడా ఎక్కువగా తగ్గించాయి. పరిస్థితి తీవ్రంగా ఉన్న ఐరోపా యూనియన్ సంస్థల సాయం 65.8 నుంచి 57 కోట్ల డాలర్లకు పడిపోయింది.

ధనిక దేశాలు చేస్తున్న సాయం దాన గుణంతో చేస్తున్నది కాదని గ్రహించటం అవసరం. పది రూపాయల కానుక వేసి అంతులేని సంపదలు అనుగ్రహించమని దేవాలయాల్లో దండాలు పెట్టే వారి మాదిరే ధనిక దేశాలు కూడా సాయాన్ని ఎరగా చూపి వ్యాపారాన్ని రాబట్టుకొనేందుకు చూస్తాయి. మన దేశం బ్రిటన్ హెలికాప్టర్లు, విమానాలు కొనుగోలు చేయని కారణంగా డిఎఫ్ఐడి సాయాన్ని నిలిపివేయాలని బ్రిటన్ పార్లమెంటులో ఎంపీలు బహిరంగంగానే డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే నిజంగా సాయం అవసరమైన నిరుపేద దేశాలకు బదులు అధికాదాయ దేశాలకే ఎక్కువ సాయం చేస్తున్నారు. ఉదాహరణకు 2010లో అల్పాదాయ దేశాలకు 20.47 కోట్లు, ఇతర దేశాలకు 30.46 కోట్ల డాలర్లు ప్రాథమిక విద్యకు అందించగా 2011లో ఈ మొత్తాలు 18.68, 31.86 కోట్లుగా ఉన్నాయి. గడువులోగా అక్షరాస్యత సాధించాలంటే ఈ దేశాలకు ఏడాదికి ఏటా 2600 కోట్ల డాలర్లు అవసరం.

తమ స్థూల జాతీయాదాయంలో 2015 నాటికి 0.7శాతం మొత్తాన్ని సాయంగా అందచేస్తామని ఐరోపా ధనిక దేశాలు వాగ్దానం చేయగా 2011 నాటికి 0.56శాతానికి చేరింది. ఇదే సమయంలో అంత మొత్తానికి వాగ్దానం చేయకపోగా అమెరికా ఇచ్చింది కేవలం 0.19శాతమే. ప్రపంచంలో తానే ఏకైక అగ్రదేశమని, అందరూ తన గుప్పిటలో ఉండాలని కోరుకొనే అగ్రరాజ్యం అమెరికా తీరిది.

# బలహీన పడుతున్న విద్యాహక్కు చట్టం



ఎ.నర్సిరెడ్డి
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

బాలల ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (35 ఆఫ్ 2009) 26 ఆగస్టు 2009న భారత రాష్ట్రపతి ఆమోదం పొందింది. ఈ చట్టం 2010 ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అమలులోకి వచ్చింది. ఇప్పటికి మూడు సంవత్సరాలు గడిచి, నాల్గవ సంవత్సరము కొనసాగుతుంది. అమలులోకి వచ్చిన మూడు సంవత్సరాలకే చట్టంలోని అంశాలన్నీ అమలు చేయాలని చట్టం చెబుతుంది. నేటికి 50% కూడ అమలు కాలేదు. అసలు చట్టమే 6-14 సం॥ మధ్య వయస్సుగల బాలబాలికలకు 1-8 తరగతులకు మాత్రమే పరిమితము చేయబడింది. ఈ చట్టం అమలుకు సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వము జిఓ 20; తేది. 03.03.2011లో విడుదల చేసింది. ఈ జిఓకు మరికొన్ని సవరణలు చేస్తూ జిఓ 130; తేది. 09.09.2011 మరియు జిఓ 41; తేది. 18.06.2013న విడుదల చేశారు. చేసిన సవరణలు చట్టం అమలును మెరుగుపర్చే విధంగా ఉండాలి, కాని ఉన్న కొన్ని అవకాశాలను తొలగించారు. జిఓ 20లోని రూల్ 3 సబ్‌రూల్ 13లో "Free Education" means and includes providing Elementary Education to all children with no direct costs like fee/ capitation fees or indirect costs like fee for stationary etc., to be borne by the parents of child. The Govt. shall provide free Text Books, Note Books @ one Note Book per subject and other writing material, Mid Day Meals with nutritional values, Uniforms in Nighbourhood Schools run by the Govt." అని యున్నది. జిఓ 41 ప్రకారము పై సబ్‌రూల్‌ను ఈ రకంగా సవరించారు. "Free Education means and includes providing Elementary Education to all Children with no direct or indirect costs like fees / capitation fees etc.," దీని ప్రకారము ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనము, నోటు పుస్తకాలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వముపై లేకుండా చేస్తుంది. క్షేత్ర స్థాయిలో పరిశీలించినపుడు వీటిని తప్పనిసరిగా అందించవలసి యున్నది. నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, జామెట్రి బాక్స్ కొనుక్కోలేని విద్యార్థులు చాలమంది యున్నారు. మధ్యాహ్న భోజనము నాణ్యత పెంచుటకు ఒక్కొక్క విద్యార్థికి చెల్లించే రు.4/-లేక 4.65/-ను కనీసము రు.10/-లకు పెంచవలసి ఉన్నది. ఇప్పటికి ప్రభుత్వ పాఠశాలల్లో 20% మంది విద్యార్థులు ఉదయం ఏమి తినకుండా పాఠశాలకు వస్తున్నారు. 30% వరకు అరకొరగానే తింటున్నారు. వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేకుండా వుంటున్నారు. ఇటువంటి వారికి ఉదయం సాయంత్రం అల్పాహారం అందించాలి.

చట్టంలోని రూల్ 8 సబ్‌రూల్ 'సి'లో "బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షకు గురికాకుండా, ప్రాథమిక విద్యను చేపట్టి, పూర్తి చెయ్యటంలో ఏ కారణంగా కూడా ఆటంకాలు లేకుండా చూడటం" అని వున్నది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగానే నేటికి 100% ఎన్‌రోల్మెంట్ సాధించలేకపోయాము. బలహీన వర్గాల కుటుంబాల పిల్లలు, తల్లి దండ్రులకు అనారోగ్యము కల్గితే, ఇంటి పని కొరకు వీరిని బడి మాన్పించవలసిందే. ఆర్థిక అవసరాల కొరకు కూడ పిల్లలను పనికి పంపిస్తున్న వారున్నారు. అట్టి విద్యార్థిని ప్రతికూల పరిస్థితి నుండి బడికి రప్పించడము ఉపాధ్యాయులకు తలకుమించిన భారంగా వుంటుంది. ఈ స్థితిలో నున్న కుటుంబాలకు ఆర్థిక సహాయము అందిస్తే తప్ప ఆ పిల్లలు బడికి రాలేరు. ఈ చర్యలు తీసుకోకుండా 6-14 సంవత్సరాల మధ్య వయస్సుగల బాలబాలికలందరికీ విద్య అందించలేరు. ఆ వైపుగా చర్యలు ప్రారంభించాలి.

విద్యాహక్కు చట్టం యాక్ట్ 37/2009; తేది. 01.04.2010 నుండి అమలులోకి వచ్చిన తర్వాతనే ప్రభుత్వ, పంచాయితీరాజ్ పాఠశాలలు మరియు ఉపాధ్యాయుల రేషనలైజేషన్ కొరకు జిఓ 55,61లు 2011లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్ఎంఎస్ఏ పోస్టుల భర్తీ కొరకు జిఓ 3, 2012లో విడుదల చేశారు. ఎయిడెడ్ పాఠశాలల రేషనలైజేషన్ గురించి జిఓ 40 జూన్ 2013లో జారీ చేశారు. ఈ నాలుగు జిఓలు కూడ విద్యాహక్కు చట్టం ప్రకారమే చేస్తున్నామని జిఓలలో పేర్కొన్నారు. వాటిలోని అంశాలు మాత్రము పొంతన లేకుండా వున్నాయి. జిఓ 61లో 10లోపు విద్యార్థులుంటే పాఠశాల మూసివేస్తామన్నారు. జిఓ 40 ప్రకారము ఎయిడెడ్ స్కూల్స్‌లో 30లోపు వుంటే మూసివేస్తామని, తేది. 19.06.2013న జారీ చేసిన జిఓ 41 ప్రకారము 20కి తక్కువ విద్యార్థులున్న పాఠశాలను మూసివేస్తామన్నారు. ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో 6,7 తరగతులలో 30 కంటే తక్కువమంది విద్యార్థులుంటే, తరగతులు రద్దు చేస్తామన్నారు. జిఓ 55లో 20కి తక్కువగా వుంటే దగ్గరలోవున్న ఉన్నత పాఠశాలలో గాని, ప్రాథమికోన్నత పాఠశాలలోగాని విలీనం చేయమన్నారు. ఉన్నత పాఠశాలల్లో 280మంది విద్యార్థుల వరకు సింగిల్ సెక్షన్స్‌గా పరిగణించి 9మంది ఉపాధ్యాయులను జిఓ 55 ప్రకారము నిర్ణయించారు. ఇక్కడ సెక్షన్‌కు సగటున 56మంది విద్యార్థులుంటారు. జిఓ 3లో తరగతికి 35గా నిర్ణయించారు. జిఓ 40లో తరగతికి 32గా నిర్ణయించారు. ఇలా జిఓకు ఒక రకంగా సంఖ్యను నిర్ణయించటము సమంజసము కాదు. ప్రభుత్వము జీతాలు చెల్లించే అన్ని యాజమాన్యాలకు ఒకే రకమైన ఉత్తర్వులు ఇవ్వాలి, పై జిఓలన్నీ విద్యాశాఖ ద్వారానే జారీ అయినవి.

రేషనలైజేషన్‌లో పాఠశాలలోని విద్యార్థుల మొత్తం సంఖ్యను పరిగణిస్తున్నారు. అలా కాకుండా తరగతిని ప్రమాణంగా తీసుకోవాలి. 1998-2005 మధ్యన జారీ చేసిన రేషనలైజేషన్ జిఓలలో తరగతినే ప్రమాణంగా తీసుకున్నారు. ప్రస్తుతమున్న జిఓలను ఒక పాఠశాలలో 6వ తరగతి-42, 7వ తరగతి 38, 8వ తరగతి-70, 9వ తరగతి- 62, 10వ తరగతి -58, మొత్తం=270మంది విద్యార్థులుంటే, ఈ తరగతులకు ఒక్కొక్క సెక్షన్‌గానే నడపాలి.

70మంది విద్యార్థులతో తరగతి నిర్వహించటం చాలా కష్టం. జిఓ 55లోని అనెగ్జర్-3లో 520మంది విద్యార్థులు 9 సెక్షన్స్‌కు ఒక హిందీ స్కూలు అసిస్టెంట్‌ను మాత్రమే సూచించారు. పీరియడ్స్-3 ప్రకారము 9 సెక్షన్స్ నిర్ణయించారు. 520మంది విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకనము నిర్వహించలేరు. హిందీ స్కూల్ అసిస్టెంట్ కూడ 5 సెక్షన్స్‌కు ఒక పోస్టు చొప్పున వుండాలి. 820మంది విద్యార్థులు 14 సెక్షన్స్‌కు ఒక పిఇటి పోస్టు నిర్ణయించారు. ఇంతమంది విద్యార్థుల శారీరక దారుఢ్యాన్ని ఒక పిఇటి నమోదు చేసి, అవసరమైన వ్యాయామ విద్య అందించలేరు. ఈ నిబంధనల ద్వారా విద్యాహక్కు చట్టం పకడ్బందిగా అమలయ్యే అవకాశములేదు. చట్టమే 6-14 సంవత్సరాల వయస్సు, 1-8 తరగతుల వరకే పరిమితమయ్యింది. అట్టి చట్టంలోని సానుకూల అంశాలను తొలగించే విధంగా పైన పేర్కొన్న జిఓలున్నవి. చట్టం అమలు కొరకు సమగ్రమైన ఒకే జిఓను అన్ని యాజమాన్య పాఠశాలలకు వర్తింపచేస్తూ జారీ చేసి, అమలు చేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యారంగ శ్రేయోభిలాషులు ఆశిస్తున్నారు.

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు

విద్యారంగం – ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి, విద్యాశాఖాధికారులతో యుటియఫ్ రాష్ట్ర నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పలు ప్రాతినిధ్యాలు చేశారు. ఉచిత పాఠ్య పుస్తకాలు అన్ని టైటిల్స్ సకాలంలో అందించాలని, బోధనా సామాగ్రి అందజేయాలని, ఉచిత దుస్తులు తక్షణం పంపిణీ చేయాలని, మంచినీళ్ళు, మరుగుదొడ్లు, మరమత్తులు, వంటశాలలు వంటి మౌలిక వసతులు సమకూర్చాలని చెప్పాము. పాఠశాలలకు అందించే రకరకాల గ్రాంట్లు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచి తక్షణమే విడుదల చేయాలని చెప్పారు.

ఖాళీగా ఉన్న ఎంఇఓ, డివైఇఓ పోస్టుల భర్తీకి వెంటనే చర్యలు చేపట్టాలని, పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు యివ్వాలని, ఇంగ్లీషు మీడియం తరగతుల బోధనకు అదనంగా 7 స్కూల్ అసిస్టెంట్స్ పోస్టులు యివ్వాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు యివ్వాలని, యాక్ట్ 37/2005, యాక్ట్ 1/2005లను రద్దు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రాతినిధ్యాలు చేశారు.

### 2013 డిఎస్‌సి షెడ్యూలు తక్షణమే ప్రకటించాలి తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలి

పాఠశాలలు తెరిచేనాటికి 25వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. పెరిగిన ఎన్‌రోల్మెంట్, ఇంగ్లీషు మీడియం తరగతులు, అప్‌గ్రేడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను లెక్కిస్తే మరో 50వేల పోస్టులు అవసరమవుతాయి. కావున తక్షణ అవసరం కోసం తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖమంత్రి, విద్యాశాఖాధికారులకు ప్రాతినిధ్యాలు చేసి చర్చించాము. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు శాసన మండలిలో చర్చ పెట్టారు. ఫలితంగా ప్రభుత్వం ప్రకటించిన ఖాళీల వరకు 20వేలు తాత్కాలిక ఉపాధ్యాయుల నియమకాలకు రంగం సిద్ధం చేస్తుంది. ఖాళీ పోస్టులతో నిమిత్తం లేకుండా అవసరం ప్రాతిపదికగా తాత్కాలిక ఉపాధ్యాయులను నియమించాలని యుటియఫ్ డిమాండ్ చేసింది.

### ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రమోషన్స్, బదిలీల షెడ్యూల్ ఇవ్వాలి

ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రమోషన్లు యివ్వాలని, బదిలీలు, నియామకాలు చేపట్టాలని గత 8 సం॥లుగా పోరాడుతూ వచ్చాము. ఎట్టకేలకు ప్రభుత్వం జులైలో 39,40 ఉత్తర్వులు యిచ్చింది. ఈ రెండు జిఓలలో ఫలితం తక్కువ, ప్రమాదం ఎక్కువ. ఈ ఉత్తర్వులు అమలు చేస్తే ఎయిడెడ్ పాఠశాలలు త్వరలో కనుమరుగౌతాయి. కావున 39,40 జిఓలను సమూలంగా సవరించాలని ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖాధికారులకు ప్రాతినిధ్యాలు చేశారు. షెడ్యూల్ విడుదలకు కమీషనర్‌కు ప్రాతినిధ్యం చేశారు.

### మోడల్ స్కూళ్లలో ఎంపికైన ఉపాధ్యాయులకు లీన్ సౌకర్యం

ప్రభుత్వ, పంచాయితీరాజ్ యాజమాన్యంలో పనిచేస్తూ ఆదర్శ పాఠశాలల్లో ట్రైన్డ్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లుగా ఎంపికైన వారిని లీన్‌పై రిలీవు చేయుటకు ఆదేశాలు యివ్వాలని పాఠశాల విద్యా సంచాలకులకు యుటియఫ్ పక్షాన ప్రాతినిధ్యం చేశారు. ఆ మేరకు వారిని రిలీవు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారులకు డిఎస్‌సి నుండి ఆదేశాలు యిచ్చారు. మూడు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసినవారు మూడు సంవత్సరాలలోగా అవసరమనుకుంటే తిరిగి పాత పోస్టులో చేరే అవకాశం వుంటుంది.

### ప్రభుత్వ, పంచాయితీరాజ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లలో 40% కోటా అమలు చేయాలి

ఉన్నత విద్యాశాఖ జూనియర్ లెక్చరర్ల ఖాళీ పోస్టులు 90% ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని యుటియఫ్ తరపున అభ్యంతరం తెలియజేశాము. సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌కు అనుగుణంగా విడుదలైన జిఓ 223; తేది.18.09. 2008ను ఆనాడే అబియన్స్‌లో ఉంచుతున్నట్లు ఆనాటి ముఖ్యమంత్రి ప్రకటించారు. సుప్రీం జడ్జిమెంట్ విద్యాశాఖకు వర్తించదని విద్యాశాఖ మొత్తాన్ని ఒకే యూనిట్‌గా చూడాలని ఆ మేరకు జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్స్‌లో ప్రభుత్వ, పంచాయితీరాజ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు 40% కోటా అమలు చేయాలని విద్యాశాఖమంత్రి, ఇంటర్ మీడియట్ కమీషనర్, విద్యాశాఖ కార్యదర్శి ప్రాతినిధ్యం చేశారు.

### ఆర్‌విఎం పోస్టులలో నియామకమైన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి

జిఓ 43 ఆర్థిక; తేది.23.02.2013 ద్వారా మంజూరైన 10,917 పోస్టులలో బదిలీల ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపు కొన్ని జిల్లాలలో ట్రెజరీ అధికారులు నిలుపుదల చేశారు. వీరికి జీతాలు చెల్లించాలని ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, డిటిఏ, పాఠశాల విద్యా డైరెక్టర్‌లతో యుటియఫ్ పక్షాన పలుమార్లు ప్రాతినిధ్యాలు చేశారు. ఆ మేరకు జులై 1వ తేదీన ఈ ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని కోరుతూ పాఠశాల విద్యా డైరెక్టరు, డిటిఏ హైదరాబాద్‌కు వారు లేఖ వ్రాశారు.

### హైకోర్టు జడ్జిమెంట్ మేరకు 01.06.2001 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇప్పించాలి

610 జిఓ అమలులో భాగంగా ఆయా జిల్లాలలో నియామకమైన నాన్ లోకల్ కేటగిరీ ఉపాధ్యాయులు ఆ జిల్లాలోనే కొనసాగుటకు ట్రిబ్యునల్ ఉత్తర్వులు పొందారు. దీనిపై 07.12.2012న హైకోర్టు కామన్ జడ్జిమెంట్ యిస్తూ 01.06.2001 ముందు ఆనాటి నిబంధనల ప్రకారం నియామకమైన నాన్‌లోకల్ ఉపాధ్యాయులకు మినహాయింపు యిచ్చింది. ఆ మేరకు ఈ ఉపాధ్యాయులకు ఆయా జిల్లాలలో బదిలీలు, ప్రమోషన్లు అమలు చేయాలని యుటియఫ్ ప్రాతినిధ్యాలు చేసింది. ఆ మేరకు మే నెలలో జరిగిన బదిలీలలో వీరిని కౌన్సిలింగ్‌కు అనుమతించారు. ప్రమోషన్లకు కూడా అనుమతించాలని చేసిన ప్రాతినిధ్యం మేరకు 2013 మే 6వ తేదీన డిఎస్ఇ నుండి విద్యాశాఖ కార్యదర్శికి లేఖ పంపారు. దీనిపై విద్యాశాఖ కార్యదర్శికి కూడా యుటియఫ్ పక్షాన ప్రాతినిధ్యం చేశారు.

# ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఎయిడెడ్ సిబ్బంది సర్వీసుల రేషనలైజేషన్ నిబంధనలు జిఓలు 39,40ల వివరణ



కె.ఎస్.ఎస్. ప్రసాద్
యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

***జి.ఓ.39లోని ముఖ్యాంశాలు:***

గతంలో ప్రైవేటు యాజమాన్యాలు పాఠశాల స్థాపన, రికగ్నిషన్, పరిపాలన మరియు కంట్రోలుకు సంబంధించిన రూల్సు, 1993 కి సంబంధించిన జి.ఓ.యం.యస్.నెం: 1, తేది 1-1-1994లో రూలు 10, సబ్‌రూల్(17)కు జి.ఓ.39 ద్వారా సవరణలు చేశారు.

*(1)* ఒక ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాల ఏ కారణం చేతనైనా తప్పనిసరిగా మూసివేయబడినప్పుడుగాని, పాఠశాల యాజమాన్యం సిబ్బందిని అక్రమంగా తొలగించినప్పుడుగాని, రెండు వరుస సంవత్సరాలలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గినప్పుడుగాని, ఎయిడెడ్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎయిడెడ్ సిబ్బందిని రేషనలైజ్ చేసే ప్రక్రియ నిర్వహించినప్పుడు గాని, సంబంధిత అధికారి సిబ్బందిని పోస్టుతో గాని పోస్టు లేకుండాగాని జిల్లాలో అవసరమైన ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలలకు బదిలీ చేయవచ్చు.(గతంలో రేషనలైజేషన్ అనేది లేదు. పోస్టుతో సహా అని ఉంది. బదిలీ ప్రైవేటు ఎయిడెడ్ మరియు స్థానిక సంస్థల పాఠశాలలకు అని ఉంది. అవి తొలగించారు. ఇది నష్టం)

*(2)* దీనితోపాటు 17(ఎ) అదనంగా చేర్చినది. పై విధంగా చర్య తీసుకొన్నప్పుడు ఒక పాఠశాలలో ఎయిడెడ్ పోస్టు సర్‌ప్లస్ అయితే (ఎక్కువ అయితే) ఆ పోస్టులోని ఉపాధ్యాయుణ్ణి/బోధనేతర సిబ్బందిని వేరొక ఎయిడెడ్ సంస్థకు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఆ తేదీ నుండి ఆ పోస్టు రద్దు అవుతుంది. ఇది దుర్మార్గం. ఆ స్కూలులో విద్యార్థులు పెరిగినా మరల టీచరు రాడు.

***<u>జి.ఓ.40, తేది 18-06-2013.</u>*** బోధన, బోధనేతర సిబ్బంది ప్రమోషన్లు, అవసరమైన స్కూళ్ళకు అదనంగా గల టీచర్లు, సిబ్బందిని బదిలీ చేయటం గురించి.

వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులు, విద్యాహక్కు చట్టంలోని అంశాలను పరిగణలోకి తీసుకొని ఈ నియమ నిబంధనలు రూపొందించినట్లు ఉత్తర్వుల్లో చెప్పారు.

***<u>టీచర్లను రేషనలైజ్ చేసేప్పుడు పాటించవలసిన నియమ నిబంధనలు:</u>***

*(1)* ఈ రేషనలైజేషన్ వలన ప్రైవేటు ఎయిడెడ్ పాఠశాలల్లో గ్రాంట్-ఇన్-ఎయిడ్ పోస్టుల సంఖ్య పెరగరాదు.

*(2)* ఒక పాఠశాలలో అదనంగా ఉన్న టీచర్లను జిల్లాలో అవసరముండి, ***<u>శాంక్షన్ అయి ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టుల్లోనికి మాత్రమే బదిలీ చేస్తారు.</u>*** అంతే కాని ఒక పాఠశాల నుండి అవసరమున్న వేరొక పాఠశాలకు **పోస్టుషిఫ్ట్ చెయ్యరు.**

*(3)* ఈ రేషనలైజేషన్ పరిధి, ఉద్దేశ్యము ఎయిడెడ్ పోస్టులలో పని చేస్తున్న టీచర్లకు వారి యాజమాన్యములో గల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఎయిడెడ్ పోస్టులలోకి ప్రమోషన్లు కల్పించటం, అదనంగా ఉన్న వారిని ట్రాన్స్‌ఫర్ చేయటం, ఇంకా అదనంగా ఉన్నట్లు గుర్తించిన ఎయిడెడ్ పోస్టులలోని ఉపాధ్యాయులను జిల్లా స్థాయి రేషనలైజేషన్ కమిటీ ద్వారా ఉపాధ్యాయులు అవసరమై, ఖాళీగా ఉన్న ఇతర యాజమాన్యాల పాఠశాలల్లోని పోస్టులకు బదిలీ చేయటం. దీని కోసం ఒక పాఠశాలలో అనుమతించే గరిష్ట ఎయిడెడ్ టీచరు పోస్టులు **(MATPP)** అనుబంధము-3 ననుసరించి నిర్ధారిస్తారు.

(4) ముందుగా జిల్లా విద్యాశాఖాధికారి ప్రతి ఎయిడెడ్ పాఠశాలకు సబ్జెక్టు వారీగా ఎంత మంది సిబ్బంది ఉండాలో అనుబంధము **1a, 1b, 1c** లలోని సూచనల ప్రకారం నిర్ధారిస్తారు. **<u>ఇది ఆ పాఠశాలకు అవసరమైన టీచర్ల సంఖ్య.</u>**

(5) పైన పేర్కొన్న అవసరమైన సంఖ్య పాఠశాలకు కేటగిరీ వారీగా శాంక్షన్ అయిన ఎయిడెడ్ పోస్టుల సంఖ్య(SAP)కు పరిమితమై ఉండాలి. అంటే పాఠశాలకు అనుమతింపబడే గరిష్ట ఎయిడెడ్ పోస్టులు **(MATPP)** ఇప్పటికే శాంక్షన్ అయిన పోస్టుల సంఖ్య **(SAP)** కన్నా తక్కువగా గాని మహా అయితే సమానంగా గాని ఉంటుంది. విద్యార్థుల నమోదు ఎక్కువగా ఉన్న పాఠశాలకు **SAP** కన్నా ఎక్కువ టీచరు పోస్టులు అవసరమైనా వారికి అదనపు పోస్టులు ఇవ్వరు. (మరి **MATPP** వలన లాభం ఏమిటి?)

(6) అప్పర్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ విషయంలో రేషనలైజేషన్ కేటగిరీ వారీగా అనుబంధం-1లో పేర్కొన్న స్టాఫ్ ప్యాట్రన్ ప్రకారం నిర్విహిస్తారు. **(HM, SA(M), SA(Sci), SA(SS), SA(1st L), SA(2nd L), SA(PE), SGT, PET, LPs, CI/DM/Music.)**

(7) ఈ మార్గదర్శకాల ప్రకారం ఒక పాఠశాలలో అదనంగా ఉన్న ఒక ఉపాధ్యాయుణ్ని/బోధనేతర సిబ్బందిని బదిలీ చేయాలంటే ముందుగా ఆ పాఠశాలలో పని చేస్తున్న ఆ కేటగిరీలోని ఉపాధ్యాయుల సిబ్బంది నుండి అప్షన్ తీసుకోవాలి. లేకపోతే ఆ పాఠశాలలో ఆ కేటగిరీలోని సంబంధిత పోస్టులో పని చేస్తున్న అందరిలో జూనియర్‌తో ప్రారంభించి బదిలీ చేయాలి. ఒక కేటగిరీ పోస్టు 2 అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులు కవర్ చేస్తే ఆ సబ్జక్టులో జూనియర్ మోస్టు ఉపాధ్యాయుణ్ణి అనుబంధం-**IV** ప్రకారం గుర్తించాలి. ఉదా: **SA(Sci), SA(M/PS), SA(SS)**

(8) ఒక పాఠశాలలో రేషనలైజేషన్ ప్రక్రియలో అదనం (సర్‌ప్లస్)గా గుర్తించబడే ఉపాధ్యాయులు

**ఈ క్రింది పాఠశాలలను non-viable పాఠశాలలుగా గుర్తిస్తారు.**

(1) ఉపయోగం లేని **(non-viable),** పాఠశాలల్లో పని చేసే ఎయిడెడ్ ఉపాధ్యాయులు

ఎ) 1 నుండి 5 తరగతులలో 30 లోపు నమోదు గల స్కూల్స్
బి) 6,7 తరగతుల్లో 30 లోపు నమోదు గల అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లోని 6,7 తరగతులు
సి) 6 నుండి 10 తరగతుల్లో 75 లోపు నమోదు గల హైస్కూల్స్
డి) 1 నుండి 5 తరగతుల్లో 30 నమోదు గల హైస్కూల్స్‌లోని ప్రైమరీ తరగతులు.

(2) ప్రతి కేటగిరీలోనూ అనుబంధం IV ప్రకారం అనుమతించిన గరిష్ట ఎయిడెడ్ టీచర్ పోస్టులకన్నా **(MATPP)**, పని చేస్తున్న టీచర్ల సంఖ్య **(WT)** ఎక్కువగా ఉంటే ఎక్కువగా ఉన్న పోస్టులు సర్‌ప్లస్ అవుతాయి.

**(WT - MATPP = +V number)**

(3) ఇప్పటికే మూసివేయబడిన ఎయిడెడ్ స్కూల్స్‌లోని టీచర్లు, పిల్లలు అసలు లేని (0- ఎన్‌రోల్‌మెంట్) పాఠశాలల్లోని టీచర్లు, ఒక ఎయిడెడ్ పాఠశాలలో జీతం తీసుకొంటూ ఇతర పాఠశాలల్లో/ఆఫీసుల్లో పని చేస్తున్న టీచర్లు సర్‌ప్లస్ టీచర్లుగా గుర్తింపబడతారు.

(9) రేషనలైజేషన్ ప్రక్రియ రెండు స్టేజిల్లో నిర్వహిస్తారు.

**స్టేజి-1:** అదే యాజమాన్యంలోని పాఠశాలల్లో టీచర్లకు ప్రమోషన్లు మరియు సర్‌ప్లస్ టీచర్లకు జిల్లాలోని వారి పాఠశాలల్లోకి బదిలీలు.

**స్టేజి - 2:** ఒక యాజమాన్యంలోని సర్‌ప్లస్ టీచర్లను జిల్లాలోని వేరొక యాజమాన్యంలోని అవసరమైన పాఠశాలల్లోకి బదిలీ.

(1) స్టేజి-1 రేషనలైజేషన్: మొదట **MATPP** ప్రకారం అర్హత గల స్కూల్ అసిస్టెంట్‌ల నుండి హెడ్మాష్టర్లుగా తరువాత / అర్హతగల **SGT**ల నుండి స్కూల్ అసిస్టెంట్స్‌గా పాఠశాల పరిధి **(within unit)** మరియు జిల్లా పరిధి **(within unit)**లో ఆయా యాజమాన్యాలే ప్రమోషన్లు ఇస్తాయి. అలా ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిన సర్‌ప్లస్ టీచర్లను యాజమాన్యాలే జిల్లాలోని వారి యాజమాన్యంలోని టీచర్లు అవసరమైన ఇతర పాఠశాలల్లోని శాంక్షన్ అయి ఖాళీగా ఉన్న పోస్టులలోకి బదిలీ చేస్తారు. ఈ ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్‌లు స్టేజి-1 రేషనలైజేషన్ కోసం **RJDSE** ఛైర్మన్‌గా నియమించబడిన కమిటీ యొక్క ఆమోదము **(approval)**తో జరగాలి.

(10) స్టేజి-1 ప్రక్రియ పూర్తి అయిన తర్వాతనే స్టేజి-2 ప్రక్రియ ప్రారంభించాలి.

ఎ) స్టేజి-1 రేషనలైజేషన్ పూర్తికాగానే జిల్లా విద్యాశాఖాధికారి జిల్లాలో అన్ని పాఠశాలల్లో మిగిలిన సర్‌ప్లస్ టీచర్ల జాబితాను కేడరువారీగా వారి సీనియారిటీ ప్రకారం తయారు చెయ్యాలి. కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఛైర్మన్‌గా నియమించబడిన స్టేజి-2 రేషనలైజేషన్ కమిటీ ఈ సర్‌ప్లస్ టీచర్లను వారి సీనియారిటీ ప్రకారం జిల్లాలోని అవసరమున్న పాఠశాలలకు కేటగిరీ వారీగా ట్రాన్స్‌ఫర్ చేస్తుంది.

బి) స్టేజి -2లో రెండు రౌండ్లుగా కౌన్సిలింగ్ ఉంటుంది.

(1) అవసరమైన పాఠశాలల్లో అనుబంధం-IIలో చూపిన విధంగా కనీస ఉపాధ్యాయుల సంఖ్య ఉండేట్లు

(2) మిగిలిన సర్‌ప్లస్ టీచర్లను మిగిలిన అవసరమైన ఖాళీలలో నింపేట్లు

**రౌండ్ (1) :** ఈ రౌండ్‌లో అన్ని పాఠశాలల్లో అనుబంధం-2లో చూపిన విధంగా కనీస ఉపాధ్యాయుల సంఖ్య ఉండేట్లు సర్‌ప్లస్ లిస్టులోని **DEO** తయారు చేసిన ఉపాధ్యాయులకు కేటగిరి వారీగా పాఠశాలను కోరుకునే అవకాశం ఇస్తారు. ఏ టీచరూ ఆ పోస్టులను కోరుకోకపోతే లిస్టులోని ఆ కేటగిరీలోని చివరి వ్యక్తితో మొదలుపెట్టి అవసరమైన పాఠశాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ఆవిధంగా అన్ని పాఠశాలల్లో కనీస ఉపాధ్యాయుల నియామకం జరగటంతో మొదటి రౌండ్ పూర్తి అవుతుంది. తర్వాతనే రెండవ రౌండ్ కౌన్సిలింగ్ మొదలవుతుంది.

**రౌండ్ (2):** ఈ రౌండ్‌లో అవసరమైన అన్ని పాఠశాలలకు కేటగిరీ వారీగా సర్‌ప్లస్ టీచర్ల కౌన్సిలింగ్ జరుపుతారు. ప్రతి సర్‌ప్లస్ టీచరు తప్పనిసరిగా ఒక పాఠశాలను కోరుకోవాలి.

**కౌన్సిలింగ్ జరిగే వరుస క్రమం : SA(M), SA(BS), SA(PS), SA(SS), SA(Eng), SA(1st L), SA(2nd L), SA(PE), SGT, LP-(1st L), LP(2nd L), PET & CI.**

(11) స్కూలు అసిస్టెంట్ నుండి హెడ్మాష్టరు పోస్టుకు, **SGT** నుండి స్కూలు అసిస్టెంట్ పోస్టుకు ప్రమోషన్ ఇచ్చేప్పుడు, సర్‌ప్లస్ టీచర్లను అవసరమైన పాఠశాలలోని ఖాళీ పోస్టులలోకి **MATPP** ప్రకారం ట్రాన్స్‌ఫర్ చేసేప్పుడు అనుబంధాలలో సూచించిన స్టాఫ్ ప్యాట్రన్ తప్పక అనుసరించాలి. నాన్ లాంగ్వేజ్ సబ్జక్టుల స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేసేప్పుడు, సర్‌ప్లస్ స్కూల్ అసిస్టెంట్లను బదిలీ చేసేప్పుడు, వారు ఏ మీడియంలో 10వ తరగతి ఆపై స్థాయిలో చదివారో ఆ మీడియం స్కూల్స్‌కే పంపాలి.

(12) ఖాళీ పోస్టుల భర్తీ / ప్రమోషన్లపై విధించిన బ్యాన్‌ను ఈ రేషనలైజేషన్ కొరకు మాత్రమే పరిమితంగా సడలిస్తున్నారు.

(13) రేషనలైజేషన్ ఫలితంగా ఒక పాఠశాలలో సర్‌ప్లస్‌గా గుర్తించిన పోస్టు దానిలో పనిచేసే వ్యక్తి వేరొక పాఠవాలకు బదిలీ అయిన నాటి నుండి **రద్దు అవుతుంది.**

(14) రేషనలైజేషన్ కొరకు నియమింపబడిన కమిటీలు

(ఎ) **స్టేజ్ -1 కమిటి : RJDSE** (ఛైర్మన్), **DEO**(మెంబర్ కన్వీనర్), మెంబర్లు (1) **C&DSE** చే నియమించబడిన **IASE/CTE/DIET** ప్రిన్సిపాల్ (2) సంబంధిత ఉప విద్యాశాఖాధికారి (3) సంబంధిత పాఠశాల కమిటీ ఛైర్మన్ / ప్రెసిడెంట్‌చే నామినేట్ చేయబడిన కరస్పాండెంట్/ప్రతినిధి లేదా స్పెషల్ ఆఫీసరు.

**(బి) స్టేజి -2 కమిటీ:** కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ (ఛైర్మన్), **DEO** (మెంబర్ కన్వీనర్), మెంబర్లు (1) **C&DSE**చే నియమించబడిన **IASE/CTE/DIET** ప్రిన్సిపాల్, (2) సంబంధిత ఉప విద్యాశాఖాధికారి, (3) సంబంధిత పాఠశాల కమిటీ ఛైర్మన్/ప్రెసిడెంట్‌చే నామినేట్ చేయబడిన కరస్పాండెంట్ / ప్రతినిధి లేదా స్పెషల్ ఆఫీసరు.

(15) బోధనేతర సిబ్బంది రేషనలైజేషన్ : జి.ఓ. 40లోని 8,9,10 పేరాలలో సూచించిన నిబంధనలన్నీ బోధనేతర సిబ్బంది ప్రమోషన్లు, సర్‌ప్లస్‌గా గుర్తింపబడిన సిబ్బంది బదిలీలు అనుబంధము 4లోని నింబంధనల ననుసరించి జరపాలి.

(16) **C&DSE**, హైదరాబాద్ వారు రేషనలైజేషన్ ప్రక్రియకు సంబంధించిన షెడ్యూలును నోటిఫై చేస్తారు. ☯



## చార్‌ధామ్ విషాదం

# ప్రకృతి వైపరీత్యం - పాలకుల నిర్లక్ష్యం

డా॥ఎ.విద్యాదేవి
హన్మకొండ,వరంగల్ జిల్లా



జూన్ 16,17 తేదీల్లో కురిసిన భారీ వర్షాలకు ఉత్తరాఖండ్‌లోని కేదార పర్వతం పైనున్న చౌరాబరి సరస్సు పొంగిపొర్లి కేదారధామంపై విరుచుకుపడింది. కొండచరియలను కలిపేస్తూ, బండలను పెకిలించు కుంటూ ఉగ్రరూపం దాల్చిన మందాకిని ఎంతోమంది ప్రాణాలను హరించివేసింది. 10వేలకుపైగా అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఇప్పటికీ ఎంతమంది మృత్యువాత పడింది ఖచ్చితంగా చెప్పలేక పోతున్నది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. గౌరీకుండ్, కేదార్ నాథ్ మధ్య 80% మార్గం వరదలకు కొట్టుకుపోయింది. చాలా చోట్ల వంతెనలు కూలిపోయాయి. చారధామ్ యాత్ర పునరుద్ధరణకు కనీసం 2 సం॥ పడుతుందని అధికారులు అంటున్నారు.

మందాకిని నదికి ఇరువైపులా ఉన్న కొండ ప్రాంతంపై భాగాల నుండి పెద్ద ఎత్తున వర్షం పడటంతో కొండచరియలు విరిగి నీటిలో కలిగి బురదగామారి కేదార్‌నాథ్ పరిసరాలను ముంచివేసింది. రాంబా, గౌరికుండ్ రెండు గ్రామాలు వరదల్లో పూర్తిగా కొట్టుకుపోయాయి. దాంతో దిగువనున్న రుద్రప్రయాగ వరకున్న గ్రామాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామాలకు గ్రామాలే తుడిచిపెట్టుకు పోయాయంటటే ఆస్తి, ప్రాణ నష్టాలను అంచనావేయడం కష్టమే కదా! గంగా, ఉప నదుల పరీవాహక ప్రాంతంలో పెద్దఎత్తున జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించడం వల్ల తీవ్ర నష్టం ఏర్పడింది. జాతీయ రహదారులు భారీ వర్షం కారణంగా ధ్వంసమయ్యాయి. ఇంత తీవ్రస్థాయిలో కుంభవృష్టి, ఇంతకుమునుపు రాలేదని స్థానికులు చెబుతున్నప్పటికీ 72 సంవత్సరాల క్రితం ఇటు వంటిదే (కొంత తక్కువ మొత్తం నష్టం వాటిల్లి ఉండవచ్చు) జరిగిందని వార్తా కథనాల భోగట్టా.

భక్తులు దేవాలయ ప్రాంగణంలో ఉన్నప్పుడే వరద తీవ్రంగా ముందుకొచ్చి వారు తేరుకునే లోపే పైనుండి బండరాళ్ళు, మట్టి బురద రూపంలో వారిని కబళించివేసింది. ఎంత దారుణం? వందలాది కాదు వేలాదిమంది ప్రవాహంలో కొట్టుకుపోయాయి. నదికి ఇరువైపునున్న చెట్లపై శవాలు వేలాడుతున్నాయి. బురదలో, ఇసుకలో కూరుకుపోయిన శవాలు కుళ్ళిపోయి సహాయక చర్యలు చేపట్టే వారిని అనారోగ్యం పాలు చేస్తున్నాయి. కేదార్‌నాథ్ దేవాలయ ప్రాంగణం శవాల సముద్రంగా మిగిలిపోయింది.

గౌచార్ కేంద్రంగా కేదార్‌నాథ్‌లో సహాయక చర్యలు నిర్వహించారు. భారత సైన్యం రంగంలోకి దిగి హెలీకాప్టర్ల సాయంతో ఆహారపదార్థాలు, నీరు అందించడం, పోగలిగే చోట్ల నుండి జనాలను వారిళ్ళకు పంపించడం చేస్తున్నారు. ఇంతగా సహాయ చర్యలు కొనసాగిస్తున్నా బద్రీనాథ్, హార్సిల్ ప్రాంత అడవుల్లో చిక్కుకున్న భక్తులు బయటకు రాలేకపోతున్నారు. వాతావరణం సహకరించక సహాయ చర్యలు కొనసాగించే 2 హెలీకాప్టర్లు కూలిపోయాయి. 20మంది సిబ్బంది మరణించారు. కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించింది. పలు రాష్ట్రాలు సహాయం ప్రకటించాయి. మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరూ స్పందించారు. బాధితులను ఆదుకునేందుకు పునరావాసానికి తమవంతు సాయం చేస్తున్నారు. వరద సహాయక చర్యల్లో సైతం రాజకీయాలు చోటు చేసుకున్నాయి. మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష ఎంపిలు డెహ్రాడూన్‌లో కీచులాడుకోవడం బాధాకరం. ఎ.పి. భవన్‌లో టిడిపి వైద్య శిబిరానికి అనుమతి నిరాకరించడం కూడా సమంజసంగా లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాఖండ్‌లో పునరావాస కార్యక్రమాలకు రూ.50 కోట్లు సహాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల జెఏసీ, పెన్షనర్లు ఒక రోజు మూలవేతనంలో విరాళంగా ప్రకటించింది.

కేదార్‌నాథ్‌లో మరణించిన వారికి సామూహిక దహన సంస్కారాలు నిర్వహించారు. కేదార్‌నాథ్ ఆలయం గతంలో 400 సం॥ల పాటు పూర్తిగా మంచుకింద ఉన్న కారణంగానే వరద ఆలయాన్ని ముంచెత్తినా ఆలయం చెక్కుచెదరలేదని డెహ్రాడూన్ దాడియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హిమాలయన్ జియాలజీ శాస్త్రవేత్తలు తెలిపారు. మందాకినీ ప్రళయ తాండవానికి ఉత్తరాఖండ్‌లో పెద్ద పెద్ద భవంతులు కూలిపోయాయి. ముప్పై అడుగుల శివుడి విగ్రహం వరదల్లో కొట్టుకుపోయింది.

ఇంతటి క్లిష్ట పరిస్థితుల్లోనూ సైనం, పారా కమెండోలు తమవంతు బాధ్యతను నిర్వహిస్తూ ఎందరో బాధితులను రక్షిస్తున్నారు. ఈ ప్రళయంలో మరణించిన వారందరికీ నివాళులర్పిస్తూ, ఇంకా మిగిలిపోయిన బాధితులు క్షేమంగా ఇళ్ళకు చేరాలని కోరుకుందాం. అయితే భక్తులను ఎక్కువ మొత్తంలో అనుమతించడం, వ్యాపార దృష్టి, స్వారపరత్వంతో చెట్లను నరికివేయడం, లెక్కకు మించి జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించడం నల్ల పర్యావరణంలో సమతుల్యత దెబ్బతిని ఇంతటి తీవ్ర విపత్తు సంభవించింది. ఇందుకు పాలకులే బాధ్యత వహించాలి.

మరణించిన, ఆస్తులు కోల్పోయిన వారికి కంటితుడుపు చర్యగా సాయం చేస్తాననడం, ఇకముందు ఇలాంటి విపత్తులు సంభవించకుండా చర్యలు చేపడతామనం, చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఉంది. ముందుగానే మేల్కొని భారీ రవాణాను ఆపగలగడం, రోడ్డు మార్గాలు సరిచేయడం, చెట్లను నరికివేయకుండా చూస్తే బాగుండేది. ఇకముందైనా పర్యావరణాన్ని కాపాడుకుందాం! ఆపదలు రాకుండా చూసుకుందాం.

కథలు – కవితల పోటీలో ద్వితీయ బహుమతి గెలుపొందిన కథ

# వీడిన మబ్బులు

ఇంకా తెల్లవారలేదు.

"ఎప్పుడు పట్టిన ముసురో ఇది. ఇప్పుడల్లా యిడిసిపెట్టేటట్టు అగపడ్డంలా... పని చేటుకొచ్చిందే...పాడువాన" అని గొణుక్కుంటూ అపార్ట్‌మెంట్ అవరణను శుభ్రం చేయడానికి చీపురు అందుకున్నాడు వాచ్‌మన్ వెంకటయ్య తలంటు పోసుకున్నట్టు చీపురులో నుంచి జలజలా నీళ్ళు కారుతున్నాయి. అర్ధరాత్రి నుండి కురుస్తున్న కుండపోతకు రోడ్డు మీది నీళ్ళు చెత్తాచెదారం పోగేసుకుని గ్రౌండ్ ఫ్లోర్‌లోకి ఎగదన్ను కొని వస్తున్నాయి.



పి.గోపీనాథ్
వేదాయపాళెం, నెల్లూరు జిల్లా

"ఇక చిమ్మేదేంది? వాన వెలిసిందాక ఇదేదరువు గదా...! వానా కాలంలో నాకీ పాట్లు తప్పవు. ఒక పనిని రెండింతలు చేయిస్తది మాయదారి వాన" అనుకుంటూ చీపురును ప్రక్కన పడేసి గోడవారగా అనుకొని కూర్చుని కురుస్తున్న వానను అలాగే చూస్తూ ఉన్నాడు.

ఉన్నట్టుండి ఏదో గుర్తుకొచ్చినట్టు లేచి గబగబా ఇంట్లోకిపోయి గొడుగు, టార్చ్‌లైట్ వేసి వెదికాడు. రోడ్డుమీద కొంత దూరం అటూ ఇటూ నడుస్తూ మరుగున్న చోటల్లా లైటు వేసి వెదుక్కుంటూ..."ఇంత లావు వానలో యిది యేడకి పోయి సచ్చిందో...? యేడనైనా ఈనిందో ఏం పాడో..." అనుకుంటూ మళ్ళీ అపార్ట్‌మెంట్ అవరణలోకి వచ్చాడు.

×××

వెంకటయ్య పట్నానికి వచ్చి ఐదేళ్ళయింది. ఊర్లో పనుల్లేక, భార్య ఆరోగ్య పరిస్థితి బాగలేక పొట్టకూటి కోసం ఊరొదిలి పెట్టిన తనకు తెలిసిన వాళ్ల ద్వారా అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్ ఉద్యోగంలో కుదిరాడు. వచ్చే మూడు వేల జీతం ఏ మూలకూ సరిపోదు. పల్లెలో నలుగురితో కలివిడిగా తిరిగినోడు కాబట్టి ఇక్కడ కూడా చుట్టు ప్రక్కల వాళ్ళ అవసరాలకు వెళ్తుంటాడు. దిక్కులేని కుక్క ఒకటి అపార్ట్‌మెంట్ ముందు మూలుగుతూ పడి వుంటే చేరదీసి రోజూ ఒక ముద్ద పెడుతున్నందుకు దాన్ని లోపలిదాకా రానివ్వొద్దని షరతు. ఇద్దరు కొడుకుల్లో పెద్దోడికి చదువు అబ్బక పనిలో చేరాడు. చిన్నోడినైనా చదివించుకుందామని దగ్గర్లోని మున్సిపల్ బడిలో వేశాడు. వాళ్ళ చదువు, తన సంపాదనకంటే భార్య అనారోగ్యం పెద్ద సమస్య. కానీ తన తాగుడే అతి పెద్ద సమస్య అంటుంది భార్య లక్ష్మి.

"ఎందుకయ్యా... అట్టా తాగి డబ్బూ, ఆరోగ్గెం తగలబెట్టుకుంటావ్? మనిద్దరిలో ఎవరు ముందు సస్తారో... అని పోటీ పెడుతుండావా?" అని ఎన్నోసార్లు వాపోయింది. వింటూ మౌనంగా ఉండిపోతాడు. మామూలప్పుడైనా ఒకటి రెండుసార్లు భార్యను గదమాయించాడేమో గాని తాగినప్పుడు మాత్రం యోగిలా మారిపోవడం వెంకటయ్యలోని ప్రత్యేకత. ఎందుకంటే తాను చేస్తున్నది తప్పు అని తెలుసు కదా. ఊరొదిలి పెట్టి పట్నానికి వచ్చిన ఈ ఐదేళ్ళలో తన బతుకు, భార్య ఆరోగ్యం బాగుపడిందీ లేదు. బావుకున్నది ఏమీ లేదు.

అపార్ట్‌మెంట్ ప్రక్కనే ఉన్న ఇంట్లో అద్దెకుంటున్న భాస్కర్ ఉదయాన్నే నాలుగు గంటలకు అలారం మోతతో బద్ధకంగా నిద్రలేచి కిటికీలోంచి చూస్తూ "వర్షం కురుస్తున్నట్టుందే..." అన్నాడు భార్యతో.

అప్పటికే నిద్రలేచి వంటకు సిద్ధమైన సరస్వతి "అс... రాత్రి నుంచి కురుస్తున్నట్టుంది" అంది. "ఎండైనా... వానైనా నాలుగురాళ్ళ కోసం రోజూ నరకయాతన" అంటూ మంచం మీదినించి లేచాడు.

పుట్టినప్పటి నుండి పట్నవాసానికి అలవాటు పడిన భాస్కర్‌కు పల్లెటూర్లో కాపురముండడం ఇష్టం లేదు. రోజూ ఉదయం ఐదు గంటలకు బయల్దేరి మూడు గంటల ప్రయాణంలో రెండు బస్సులు మారి పల్లెటూర్లో ఉద్యోగం చేస్తూ, రాత్రి ఏడు గంటలకు ఇల్లు చేరడం అతని దినచర్య.

"ఈ రోజు సెలవు పెట్టకూడదూ...?" అంది సరస్వతి.

"వీలు కాదు..రెండే రెండు సిఎల్స్ మిగిలున్నాయి. ఇంకా మూడు నెలల వరకు జాగ్రత్తగా వాడాలి" అన్నాడు.

"ఉన్న సెలవులన్నీ మీటింగ్‌లనీ, సెమినార్లనీ సమాజ సేవకు ఖర్చు చేస్తారు. సెలవులతో బాటు నెల జీతాన్ని కూడా ధారాళంగా ధారపోస్తారు. నెలాఖరున డబ్బు లేదనీ, సంవత్సరం చివర్లో సెలవులు లేవనీ అంటుంటారు. ఏమిటో మీ ధోరణి?" అంది.

"ఏమిటి? పొద్దున్నే నీ గోల?"

"గోల కాదండీ. మనకూ ఓ ఆడపిల్ల ఉంది. కొంత సొమ్ము పొదుపు చేయాలి. సంసారానికి చాలని ఉద్యోగ భారంలో సమాజ సేవ ఇముడుతుందా..! చెప్పండి?" అంటూ సరస్వతి చేస్తున్న హితబోధనకు అడ్డు తగులుతూ

"అబ్బా! ఊరికే విసిగించకు సరస్వతీ..." అన్నాడు మొహం చిట్లించి.

"ఏమన్నా మాట్లాడితే విసుగు అంటారు. సరేలే నాకెందుకు? వేడి నీళ్ళు తోడనా?" అంది.

"ఊс..!" అంటూ టూత్‌బ్రష్ తీసుకొని బాత్రూమ్ వైపుకు కదిలాడు.

స్వభావ రీత్యా భాస్కర్ సౌమ్యుడే. ఉద్యోగంలో, వ్యవహారంలో దక్షత గల వ్యక్తిగా పేరు తెచ్చుకుంటూనే సొంత లాభం కొంత మానుకొని ఏదైనా చెయ్యాలనే తలంపుతో స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తుంటాడు. కొన్ని విషయాలు పట్టించుకోని మనస్తత్వం. ముఖ్యంగా ఇంటి విషయాలు. అందుకే ఇంట్లో మైనస్ మార్కులు పడుతుంటాయి. అనేక సందర్భాల్లో పలు విషయాల్లో భార్యాభర్తల మధ్య ఏర్పడుతున్న అభిప్రాయభేదం అంగీకారాన్ని కుదర్చలేక ఓడిపోతూ ఉంటుంది.

"ఆలన పాలన చూసుకుంటున్నానుగా" అని అతను అంటే

"అచ్చట ముచ్చట తీరడం లేదుగా.." అని ఆమె అంటుంది.

"సినిమాలు, షికార్లు, గుళ్ళూ, గోపురాలూ... ఇదేనా జీవితం అంటే...?"

"కనీసం ఇవి గూడా లేని జీవితం ఎందుకు" అని ఎదురు ప్రశ్న.

దీనికి తోడు అటూ ఇటూ అనేక సంఘటనలు. దూరాన్ని మరింత పెంచేస్తూ...

"నీది అర్థం లేని అసంతృప్తి..." అంటాడు భాస్కర్.

"మీది నిర్ధాక్షిణ్యమైన నిర్లక్ష్యం" ఆమె సమాధానం.

"సంపార సేవకు అంకితమవడం తప్పేం కాదు. అలాగని గొప్ప కూడా కాదు. దానికి అంతమెప్పుడో చెప్పు"

"సంపార సేవ పట్టని సమాజ సేవకు అర్థం, పరమార్థం ఏమిటో మీరు చెప్పండి. దాన్ని త్యాగం అంటారా? అని సూటి ప్రశ్న.

ఈ విధంగా సాగుతున్న వాళ్ళ సంసారంలో... అర్థం లేని ఆవేదన,

అసంతృప్తి గూడు కట్టుకున్న సగటు స్త్రీగా సరస్వతి, నిర్లక్ష్యం నిండిన పురుషాధిక్యతకు ప్రతినిధిగా భాస్కర్ ఒకరి దృష్టిలో ఒకరు మిగిలి పోయారు.

డ్యూటీకి వెళ్ళడానికి తయారైన భాస్కర్ వాకిలి తెరిచాడు. ఇంకా చీకటిగానే ఉంది. లైట్ ఆన్ చెయ్యగానే వరండాలో ముడుచుకొని పడుకున్న కుక్క కనిపించింది.

"ఇది ఇక్కడికొచ్చి పడుకుందేమిటి?" అంటూ, "సరస్వతీ...దీన్ని ఇంట్లోకి రానివ్వొద్దని చెప్పానా?" అన్నాడు.

"నేనేం ఆహ్వానించలేదు. వర్షానికి అదే వచ్చినట్లుంది. దిక్కులేని ఆడకుక్క కదా.. అని మిగిలినప్పుడు ఓ ముద్ద పడేస్తున్నానంతే.." అంటూ హాల్లోంచి బయటికొచ్చి భాస్కర్‌కు గొడుగును అందించింది.

"వీధి కుక్కలకు ఆహారమే కదా ఆహ్వానం. మగదైతే పోనీ ఫర్వా లేదులే అనుకోవచ్చు. ఆడకుక్కను ఇంటికి అలవాటు చేస్తే ఇబ్బంది. ఆ వెంకటయ్యకు పనిపాటా లేక ఇదొకటి వాడింట్లో ఉంచి సాక్కోవచ్చుగా. ఇలా వీధి మీదికి వదిలాడు" అంటూ "ఛేయ్...ఫో" అని గొడుగుతో అదిలించాడు. అది "కుయ్యో..." మంటూ గేటు క్రింద నుంచి దూరి వానలో తడుస్తూ బయటికి పరిగెత్తింది.

"అపార్ట్‌మెంట్ వాళ్ళు లోపలికి రానివ్వొద్దన్నారట. అందుకే బయటనే ఉంచి దాని బాగోగులు చూసుకుంటున్నాడు..." అంది సరస్వతి బాధగా కుక్కను చూస్తూ.

"ఆс..వాడికే దిక్కులేదు. మళ్ళీ ఈ కుక్కొకటి"

"ప్చ్... ఆడ జాతి బతుకే అంత...కనడం, సాకించడం, చావడం... ఇది తప్ప ఇంకేముంది? మగజాతి లాగా దర్జాగా తిరగడం కాదుగా? తల్లి, తండ్రి, మొగుడూ, సంసారం, సంఘాలు, చట్టాలూ అన్నీ వున్న ఆడమనిషికే దిక్కు లేదు. ఇంక కుక్క బతుక్కి దిక్కెక్కడిది? ఆ వెంకటయ్య లాంటి వాళ్ళైనా ఉండబట్టి సరిపోయింది. లేకుంటేనా.." అంటూ నిర్వేదంగా మాట్లాడుతున్న భార్యతో "ఏమిటి? ఉన్నట్టుండి కుక్క నుంచి ఎక్కడికో వెళ్ళిపోతున్నావ్? పొద్దున్నే మనకెందుకీ కుక్క గోల? టైమైంది. వెళ్ళొస్తా.." అంటూ బయలుదేరాడు.

×××

భాస్కర్ వెళ్ళగానే సరస్వతి లోపలికొచ్చి తలుపు గడియవేసి పడుకుంది. తనకు ఊహ తెలిసినప్పటి నుంచి "నువ్వు ఆడదానివి" అని పదేపదే గుర్తు చేసిన సంఘటనలన్నీ జ్ఞప్తికి వస్తున్నాయి. ఆటల్లో, మాటల్లో, చదువుల్లో, సహవాసంలో, అవసరాల్లో, వ్యవహారాల్లో... ఆఖరికి ఇప్పుడు సంసారంలో ఎన్నిసార్లు తన కోరికలను అణచుకోవలసి వచ్చిందో... ఎన్నిమార్లు తన మాటకు విలువలేకుండా పడిపోయిందో లెక్క వేసుకుంటోంది. ఆడదంటే లెక్కలేని సమాజానికి మొక్కి బతుకుతున్న సంప్రదాయబద్ధ స్త్రీ జాతి తానులో తాను కూడా ఓ ముక్కే కదా. అందుకే లెక్క తేలడం లేదు. ఎక్కడో.... ఒకరూ... అరా... ఆడవాళ్ళు చరిత్ర సృష్టించారని "ఆడది అబల కాదు, సబల" అంటూ ఊదర కొట్టేస్తారు. వాళ్ళను ఆదర్శంగా తీసుకొమ్మని స్త్రీ జాతి మొత్తానికి ఒక ఉచిత సలహా పారేస్తారు. కానీ 'ఫలానా స్త్రీ నాకు ఆదర్శం' అని చెప్పిన మగాడు ఒకడైనా ఉన్నాడా....? ఇక భార్య సేవలకు బహుమానాలు ఆశించడం అత్యాశ అనుకుంది మనసులో. ఎవరెన్ని మాటలు చెప్పినా ఆడదంటే పిల్లల్ని కని, పెంచి, పోషించి, ఇంటిపని, వంటపనితో సంసారం సాగించే జీవయంత్రమే కదా... అలా నిరంతరం పనిచేస్తూ అంతమైపోవాల్సిందేనా?

ఉన్నట్లుండి సరస్వతి మనసులో కొత్త ఆలోచన ఉదయించింది.

"ఒకవేళ ఆ యంత్రం ఉత్పత్తిని ఆపేస్తే ఏమవుతుంది?... "Crisis" అంటే "సంకటం"...."Human Crisis".

సరస్వతి ఆలోచనల్లో వేగం పెరిగింది. పరిష్కార మార్గం దొరికినట్టు మనసు తేలికవుతూ వుంది. కొత్త ఊహలతో ఆలోచనలు కొనసాగిస్తూ ఉంది.

"అన్ని జీవజాతుల్లోని ఆడ యంత్రాలన్నీ ఉత్పత్తిని ఆపేస్తే..? "హహ్హహ్హా..." అప్రయత్నంగా గట్టిగా నవ్వింది.

"ఇంకేముంది...మరింత సంక్షోభం సంభవించదూ...!? ఎవ్వరూ కలలో కూడా ఊహించని "Bio-Crisis" స్త్రీ జాతి విముక్తికి ఇదొక్కటే పరిష్కారమార్గం. వరం అని కీర్తించబడుతున్న మాతృత్వ భారం తీరిపోతే బాధలన్నీ అంతమై పోతాయి".

వాస్తవ ప్రపంచంలో విలువకు నోచుకోని తన ఆలోచనలు అత్యంత గౌరవప్రదంగా ఊహా ప్రపంచంలో నిర్భయంగా విహరిస్తున్నందుకు మనసు ఆనందంలో తేలిపోతూ ఉంది.

అంతరిక్షం నుండో... భూ అంతర్భాగం నుండో పుట్టుకొచ్చే అవాంతరాల వల్ల కాకుండా... జీవ పునరుత్పత్తిని ఆపేసి ఆడజాతి ఈ భూతలం మీద సృష్టించే సంక్షోభం ద్వారానే యుగాంతం సంభవించాలి. అఘాయిత్యాలకూ, ఆత్మహత్యలకూ సమాధానంగా ఆడది చరిత్ర సృష్టించడమంటే ఇదే. అని ఆలోచిస్తుండగానే తెల్లారింది.

×××

కమ్ముకున్న మబ్బులన్నీ ఒక్కొక్కటిగా తొలిగిపోతున్నాయి. జోరు తగ్గిన వాన సన్నటి తుంపరగా మారిపోతూ ఉంది. రోడ్డు మీద పర వళ్ళు తొక్కిన నీరు ఆవేశం చల్లారిన శరీరంలోని రక్త ప్రసరణలా ప్రక్కలకు జారి పాయలుగా మారి పల్లానికి చేరుకుంటోంది.

సరస్వతి మెయిన్ డోర్ తెరిచి గేటు దగ్గరకొచ్చి నిలబడింది. ఎదురుగా వెంకటయ్య రెండు చేతుల్లో బుల్లి కుక్క పిల్లల్ని పొదివి పట్టుకొని అపార్ట్‌మెంట్ వైపుకు నడిచిపోతున్నాడు. సరస్వతి వెంకటయ్యను చూసి పలకరింపుగా నవ్వింది.

వెంకటయ్య ఆగి "పొద్దున లెగిసిన కాణ్ణించి మా కుక్క కనపడకపోయే తలికి తెగ ఆలోసెనయిపోయిందమ్మా. ఈ వాన దెబ్బకు ఆ బడికాడికి పోయి పడుకోని రేత్తిరి ఆడనే ఈనినట్టుండాది. యియ్యిగో మూడు పిల్లలు" అంటూ తాత అయినంత సంతోషంగా చెప్పాడు వాటిని సరస్వతికి చూపిస్తూ.

పొద్దున్నే తమ ఇంట్లోంచి పరుగెత్తిన కుక్కను జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఒక్క క్షణం మౌనం దాల్చి, వెంటనే తేరుకొని "ఈ వానలో ఎక్కడ పెడతావు వీటిని?" అంది.

"మొన్న అపార్ట్‌మెంట్‌లో పెళ్ళి జరిగినప్పుడు టెంకాయ మట్టలు కట్టుళ్ళా. అయ్యన్నీ యిప్పుదీపి పడేసుండాయి. వాటితో అరుగుకాడ సిన్న గూడు కడతుండా. కళ్ళూ, కాళ్ళూ వొచ్చిందాకా ఆడనే పడుంటాయి. దిగుల్లేదు" అన్నాడు.

వెంకటయ్య వెనకాలే "కుయ్...కుయ్..."మంటూ తోక ఊపుతూ వస్తున్న తల్లి కుక్క ఆగి వెంకటయ్య చేతిలోని తన పిల్లలకేసి ఆత్రంగా చూస్తోంది.

"నీ బిడ్డల్ని నేనేం సెయ్యడం లేదు లేమ్మా.. తల్లీ రాపోదాం.." అంటూ కదలబోయాడు.

"వెంకటయ్యా... దీంతో ప్రతియేటా నువ్వు వేగలేవు. పశువులాసుపత్రికి తీసికెళ్ళి స్టెరిలైజేషన్ చేయించు" అంది సరస్వతి.

"అంటే...!" అమాయకంగా అడిగాడు.

"పిల్లలు పుట్టకుండా ఆపరేషన్..మనుషులకు చేస్తారే.. అలాంటిదే.."

ఆ మాటకు గట్టిగా నవ్వుతూ, "ఏందీ...! కుక్కలకు గూడా ఆపరేషనుందా?" అన్నాడు.

"అన్ని జంతువులకూ ఉంది. ఆడ వాటికి స్పేయింగ్ అనీ మగవాటికి

న్యూటరింగ్ అని చేస్తారు. ఆపరేషన్ వద్దనుకుంటే మందులు కూడా వున్నాయి. ఇప్పుడు సైన్స్ ఎంతో అభివృద్ధి చెందింది".

"అంటే... జాతిని అంతం సేసెయ్యడానికి ఇన్ని రకాలుగా అభిరుద్ది సెందిందన్న మాట సైనుసు. మొదట్లో మనుషుల జనాభా తగ్గించడానికి ఆపరేషన్ అన్నారు. అది ఆడి పిండాల్ని సంపేదాకా పోయింది. ఇప్పుడు ఎవుర్ని సూసినా మగ బిడ్డ కోసం తెగ బాద, ఆడబిడ్డ పుడుతుందంటే ఎక్కడ లేని బయం. ఎంత దిగజారిపొయ్యారమ్మా... ఈ మనుషులు...! మా బామ్మర్ది ఒకడు ఇట్టాగే పెళ్ళానికి కడుపొస్తే...లోపల ఆడపిండం ఉందని తెలిసి కడుపు తీయించాడు. యెంతపని సేసావురా యెదవ నాయాలా! నాకిచ్చుంటే సాక్కుందును గదా. అంటే ఈసారి పుడితే నీకేలే... అని యెటకారంగా మాట్లాడినాడు. ఆ తర్వాత మగబిడ్డ కోసం ఎదురుసూపులే తప్ప అసలింక బిడ్డలే పుట్టని గొడ్రాలైంది ఆ మనిషి. ఇట్టాంటియన్నీ సాలక ఇప్పుడు జంతువుల మీద పడ్డారన్న మాట." అన్నాడు వెంకటయ్య ఆవేశంగా.

"అయితే ఆడపిల్ల పుట్టి ఎవర్ని ఉద్దరించాలంటావు? పుట్టినాక ఆ ఆడదాన్ని ఉద్ధరించడానికి అన్ని చోట్లా నీబోటి వాళ్ళుండొద్దూ...!?" అంది సరస్వతి నవ్వుతూ.

"మనం ఉద్దరించేదేందమ్మా..మనిషైనా, జంతువైనా..మనల్ని నమ్ము కోనున్నందుకు సాదక బాదకాలు అర్థం సేసుకునే మనసుంటే సాలు. అది లేకనే జంతువులు ఎట్టికి పడి పెరుగుతుంటే...మనుషులు గుట్టుగా 'సంసారం' అని పేరు బెట్టుకోని కొట్టుకోని సస్తా ఉండారు.."

'ఎలా బతికినా బాధలన్నీ ఆడ జాతికేగా వెంకటయ్యా!... అందుకే సంతాన భారం వద్దంటున్నా..." అంది.

"లేదమ్మా...కనాలి...ఆడదే కనాలి."

"ఏం? ఎందుకని?" గట్టిగా అడిగింది తన్నుకొచ్చిన ఆవేశాన్ని దాచుకోలేక.

ఆమె మనసులో ఏదో బాధ గూడు కట్టుకుని ఉందని గ్రహించాడు వెంకటయ్య. కొంచెంసేపు మౌనంగా ఉండి "ఆడదే కనలేనంటే..యింకె వురు కంటారు సెప్పమ్మా...? పవిత్తరమైన ఆ బాద్దెతను మోసే శక్తి మగజాతి కెక్కడుందమ్మా..?దానికి వోళ్ళకి యోగ్గెత కూడా లేదు. ఇందాక నువు సెప్పిన సైనుసు ఇంకా..ఇంకా...అబిరుద్ది సెంది మగోళ్ళు కూడా బిడ్డల్ని కనేటట్టు శిక్ష వేసేస్తే... అప్పుడు మగోళ్ళందరూ సచ్చినట్టు ఆడ పిల్లల్నే కనే రోజులోస్తాయి లేమ్మా..." అంటూ వెళ్ళిపోయాడు.

×××

సాయంత్రం ఇంటికి వచ్చిన భాస్కర్‌కు కాఫీ కప్పు అందిస్తూ ఉంది సరస్వతి.

కప్పు చేతిలోకి తీసుకొని "రాత్రి మనింట్లో కొచ్చిన కుక్క ఈనినట్టుందే... దానికోసం బయట ఒక గూడు కూడా కట్టినట్టున్నాడు ఆ పిచ్చి వెంకటయ్య. ఆ శునకోద్ధారకురుడికి ఇదేం పిచ్చో...?" అన్నాడు నవ్వుతూ.

సరస్వతి ఒక్కసారిగా భాస్కర్ కళ్ళలోకి తీక్షణంగా చూసింది. అంతకు ముందెప్పుడూ ఎరుగని ఆ చూపుకు భాస్కర్ కళ్ళు తట్టుకోలేక పోయాయి. చేతిలోని కాఫీ కప్పు కంపించింది.

భాస్కర్ ఈ హఠాత్పరిణామానికి విస్తుపోయాడు.

"ఆడదాన్ని కడుపులో కాటేస్తూ...వంటింట్లో పాతేస్తున్నది చాలక ఆమె మాతృత్వాన్ని పడకటింటి ఫ్యాక్టరీలో బంధించి లాభదాయకమని కీర్తిస్తూ మగ సరుకునీ, నష్టదాయకమని నిందిస్తూ ఆడ సరుకునీ అవసరాన్ని బట్టి ఉత్పత్తి చేయిస్తున్న ఈ రోజుల్లో కూడా... మాతృత్వం ఒక పవిత్ర వరం అని ఇంకా నమ్ముతున్న పిచ్చోడు వెంకటయ్య. పుట్టిన పసికందు నుంచి పండు ముసలిదాకా ఆడదైతే చాలు అన్న రీతిలో తెగబడి అఘాయిత్యాలు చేస్తున్న ఈ రోజుల్లో...తన బావమరిది పెళ్ళాం కడుపులోని ఆడపిండం చెదిరిపోయినందుకు గుండెలు బాదు కుంటున్న వెర్రిబాగులో..." అంటుండగానే సరస్వతి కళ్ళ నిండా నీరు పొర్లుతోంది. గొంతు బొంగురు పోతోంది. "పిచ్చోడు కాబట్టేనేమో...! పెళ్ళి పేరుతో భార్యగా దొరికిన కాంట్రాక్ట్ లేబరర్ చేత కాసు ఖర్చు లేకుండా కాలుమీద కాలేసుకొని సకల చాకిరీ చేయించుకునే మగ మహారాజుల మధ్య మంచాన పడ్డ భార్యకు మంచినీళ్ళందించే దగ్గర్నుంచి అన్ని సేవలు సహనంతో చేస్తూ ఆనందిస్తున్నాడు."

"సరస్వతీ..." అంటూ మధ్యలో వారించబోయిన భర్తను "నన్నాపకండి..." అంటూ హూంకరించి ఇంకా చెప్పుకుంటూ పోతోంది.

"మరీ...ఎంత పిచ్చోడంటే...దారిన పొయ్యే దరిద్రం అని మీబోటి సమాజ సేవకులెందరో భావించే దిక్కులేని ఆడ కుక్కను కన్న కూతురిలా కాపాడుకుంటూ...స్టెరిలైజేషన్ చేయించమంటే జాతిని నాశనం చేసేందుకా...సైన్స్ అని విలపించాడు. మగాళ్ళందరూ ఆడ పిల్లలను కనే రోజులు రావాలని శపించాడు. ఆడదాని మనసును, బాధను అర్థం చేసుకునే అసలైన వెంకటయ్యలో ఉన్నట్టు మీలో ఎంతమంది మగాళ్ళలో ఉందో చెప్పండి?" అంటూ గట్టిగా ప్రశ్నించింది.

ఆమె అంతగా అప్‌సెట్ అవడం భాస్కర్ ఎప్పుడూ చూడలేదు. భుజాలపై చేతులు వేసి "ప్లీజ్...సరస్వతీ... ఏమైంది నీకు? కంట్రోల్ యువర్‌సెల్ఫ్" అంటున్నాడు. కానీ ఆమె వినిపించుకునే స్థితిలో లేదు. అతని పట్టు వదిలించుకుని దూరంగా జరిగింది. ఆమె కళ్ళు అగ్ని పర్వతాల్లా, కన్నీళ్ళు లావాలా కనిపిస్తున్నాయి భాస్కర్‌కు.

"మీరు చేస్తున్న సమాజ సేవలో మీ స్వార్థం ఉందో..లేదో...నాకు తెలీదు.. దాని పరమార్థం ఏమిటో కూడా నాకు అర్థం కాదు. కానీ వెంకటయ్య చేస్తున్న సేవలో నిస్వార్థమైన ప్రేమ, త్యాగం ఉన్నాయి. త్యాగాలు ఆడవాళ్ళే కాదు మగాళ్ళు కూడా చేస్తారని వెంకటయ్యని చూసి తెలుసుకున్నాను. మగవాళ్ళందరిదీ పురుషాధిక్యత అని భావించాను. కానీ పురుష లాలిత్యం కూడా ఉంటుందని గ్రహించాను. ఏదో తెలియని ఆవేదనలోంచి నాలో పుట్టిన కసితో...మా ఆడ జాతి పునరుత్పత్తిని ఆపేసి సంక్షోభం సృష్టించాలని ఊహించాను. దాంట్లో నా స్వార్థం తప్ప ఇంకేమీ లేదు. కానీ వెంకటయ్య లాంటి మంచి మగాళ్ళకు ఆడజాతి భారం కాకూడదని అదే కోరికను మరింత బలంగా కోరుకుంటున్నాను. ఈ కోరిక అమానుషమే అయినా ఆశించిన అంతం ఎప్పుడు సంభవిస్తుందా...!? అని ఆశగా ఎదురు చూస్తున్నాను." అని కదలబోతూ "చివరిగా ఒక్కమాట."

"మీరు వేదికలెక్కి చెప్పే రాజారామ మోహన్‌రాయ్, గురజాడ, కందుకూరి, పూలే వంటి మహానుభావులకు వెంకటయ్య వారసుడని గ్రహించండి. అతన్ని మీరు శునకోద్ధారకుడు అన్నారు. శునకోద్ధారకుడు మాత్రమే కాదు... స్త్రీజనోద్ధారకుడు, దేశోద్ధారకుడు కూడా అని గుర్తు పెట్టుకోండి..." అంటూ విసురుగా బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది.

××××

కుర్చీలో అలాగే కూర్చుని ఆలోచిస్తున్న భాస్కర్‌కు టైమెంతైందో కూడా తెలీలేదు. వెంకటయ్య సంస్కారం ముందు తన చదువు చిన్న బోయిందనిపిస్తోంది. అతని విచక్షణ తనలోని అవలక్షణాలను తవ్వి తీస్తున్నట్లుగా తోస్తున్నది. తన సమాజసేవకు జోడించాల్సిన మరో కొత్త కోణాన్ని అతనికి సాక్షాత్కరింప జేసింది. ఆడదాని ఆవేదనను అర్థం చేసుకొని, ఆవేదనను అంతంచేసే ప్రయత్నాలకు ప్రతి మగాడి డైరీలో కొన్ని పేజీలుండాలని కొత్తగా తను నేర్చుకున్న పాఠానికి శీర్షికలా భాస్కర్ కళ్ళలో వెంకటయ్య మెదులుతున్నాడు. మెల్లగా కుర్చీలోంచి లేచి కిటికీలోంచి బయటికి చూశాడు. మెరుస్తున్న నక్షత్రాలతో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది. పట్టిన ముసురు వదిలినట్టుంది. ◉

# ఉపాధ్యాయ పెన్నిధి, ఉద్యమాల సారధి

# యుటియఫ్‌లో సభ్యులుగా చేరండి

2013 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఉపాధ్యాయులందరికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) శుభాకాంక్షలు తెలియజేస్తున్నది. 2013 మే నెలలో విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ విద్యా సంస్థలలో మంచి ఫలితాలు వచ్చాయి. ఈ విజయానికి కారకులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు యుటియఫ్ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ ఫలితాలు ప్రభుత్వ విద్యారంగంపై విశ్వాసాన్ని పెంచుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో కూడా ఇంకా మెరుగైన ఫలితాల కోసం కృషి చేయగలరని ఆకాంక్షిస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆవిర్భవించి 2013 ఆగస్టు 10 నాటికి 39 ఏండ్లు నిండుతాయి. ఈ 39 ఏండ్ల కాలంలో అన్ని మేనేజిమెంట్లు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంత పోరాటాలు నిర్వహించి అసాధారణ మైన విజయాలు సాధించడం జరిగింది. కొన్ని సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయుల ఐక్య ఉద్యమంలోను, ఉద్యోగులు, ఉపాధ్యాయుల, కార్మికుల, పెన్షనర్ల (జెఏసి)లోను కీలకమైన పాత్ర నిర్వహించి అనేక విజయాలు సాధించడం జరిగింది. సమస్యల పరిష్కారానికి పోరాటం చేయడంతోపాటు కాలానుగుణంగా ఆయా పే రివిజన్ కమిటీలకు మంచి ప్రతిపాదనలు చేసి ఉపాధ్యాయులకు మెరుగైన వేతన స్కేళ్లు సాధించడంలో ముఖ్య భూమిక పోషించాము. ముఖ్యంగా గత 2010 పీఆర్‌సీలో సాధించిన వేతన స్కేళ్ళు ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాయి. 2008,2012 డిఎస్‌సి వారు మంచి ప్రయోజనం పొందారు. ఈ పీఆర్‌సీతోనే రాష్ట్ర జెఏసీ ద్వారా జరిగిన పోరాటాలలో కుదుర్చుకొన్న 11 డిమాండ్లపై ఉత్తర్వులు ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచాయి.

ముఖ్యంగా అప్రెంటిస్ వ్యవస్థ రద్దు కోసం నిరంతర పోరాటాలు, నిరవధిక నిరాహార దీక్షలు చేసి ఆ వ్యవస్థ రద్దు చేయించుకోవడం గొప్ప చారిత్రక విజయం. అయినా 2012 ఉపాధ్యాయులకు పూర్తి జీతాలు అమలు కావడానికి మరో పోరాటం చేసి వివరణ ఉత్తర్వులు యిప్పించాల్సి వచ్చింది. స్పెషల్ విద్యావలంటీర్ల సమస్యలపై చేసిన లెక్కలేనన్ని పోరాటాల వలన నోషనల్ ఇంక్రిమెంట్లు, పాత పెన్షన్ సాధించడంతో పూర్తి పరిష్కారం అయ్యాయి. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించాము. మున్సిపల్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు పరిష్కారానికి కృషి చేశాము. ఎయిడెడ్ విద్యా సంస్థల ప్రమోషన్లు, రేషనలైజేషన్‌ల కోసం చేసిన కృషి ఫలితంగా త్వరలో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. కెజిబివి టీచర్లు, విద్యావలంటీర్లు కంప్యూటర్ టీచర్ల పోరాటానికి మద్ధతు పలికి సహకారం అందించాము. ఆర్‌విఎం నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించబడిన వర్కు టీచర్లు, డ్రాయింగ్ టీచర్లకు చేయూతనివ్వాలి.

పండితుల, పిఇటిల అప్‌గ్రేడేషన్, యాక్ట్ 1/2005, యాక్ట్ 37/2005ల రద్దు, స్పెషల్ టీచరు సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు వంటి సమస్యలు సాధించుకోవాలి. ఎంఇఓ, డిప్యూటి ఇఓ, డైట్ లెక్చరర్ల పోస్టులను పదోన్నతి ద్వారా భర్తీ చేయుటకు అడహాక్ రూల్స్ రూపొందించుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాము. జెఎల్స్ ప్రమోషన్స్ కూడ సాధించు కోవాలి. మే నెలలో బదిలీలు జరిగినా 25వేల పోస్టులు ఖాళీగా ఉండటంతో రిలీవింగ్ సమస్య వచ్చింది.

10వ పీఆర్‌సీలో మెరుగైన వేతనాలు, సౌకర్యాల కోసం ప్రతిపాదనలు చేశాము. తాత్కాలిక భృతి, సకాలంలో పీఆర్‌సీ అమలు కోసం పోరాటాలు చేయాల్సి వుంది. జేఏసి తరపున ఎన్ని సమావేశాలు, పోరాటాలు జరిగినా హెల్త్‌కార్డులు యింకనూ రాలేదు. పాఠశాల విద్యారంగంలో లక్షమంది కొత్త ఉపాధ్యాయులకు పాత పెన్షన్ లేకుండా పోయింది. విశాఖ, విజయవాడ 010 హెడ్ జీతాలు, ఎయిడెడ్, మున్సిపల్ సమస్యలపై మరోసారి పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వుంది.

విద్యాహక్కు చట్టం సమగ్రంగా అమలు చేయుటకు అవసరమైతే పాఠశాల యాజమాన్య కమిటీలతో కలిసి ప్రత్యక్ష కార్యాచరణ చేయాలి. ప్రాథమిక పాఠశాలల్లో స్వీపరు మరియు అటెండర్ పోస్టులు, ఉన్నత పాఠశాలల్లో స్వీపర్, అటెండర్ పోస్టులతోపాటు జూనియర్ అసిస్టెంటు మరియు నైట్‌వాచ్‌మెన్ పోస్టులు మంజూరు చేయుటకు అన్ని వర్గాల సహాయ, సహకారాలు తీసుకోవాలి. ఆర్ఎంఎస్ఏ, ఆర్‌విఎం పథకాలు పాఠశాలల అభివృద్ధికి మరియు విద్యార్థుల నమోదు పెరుగుదలకు ఉపయోగించుకోవాలి. సక్సెస్ ఉన్నత పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం తరగతుల బోధనకు అదనముగా ఏడు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరికి కృషి చేయాలి.

పాఠశాల విద్య, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారము చేపట్టాలి. ప్రభుత్వ పాఠశాలల అవసరాన్ని ప్రజలందరు గుర్తించే విధంగా విద్యావికాస ఉద్యమాన్ని నిర్మించాలి. ప్రభుత్వ పాఠశాలల అవసరాన్ని సామాన్య, మధ్యతరగతి తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలి.

ఉపాధ్యాయులందరూ యుటియఫ్‌లో సభ్యులుగా చేరి సంఘాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ యిచ్చే అన్ని పిలుపుల్లోనూ భాగస్వాములు కావాలని కోరుతున్నాము. అన్నింటి ధరలు హద్దులేకుండా పెరుగుతున్నాయి. సంవత్సరకాలం సంఘ నిర్వహణకు, పోరాటాలకు ఆర్థిక సహకారం మీరు అందించాలి. సంఘ సభ్యత్వంతోబాటు, జనరల్ ఫండ్ రూపంలో విరివిగా విరాళాలు యిచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఆగస్ట్ 10న యుటియఫ్, 12న ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా నిర్వహించండి

ఆగస్ట్ 10న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) 40వ వ్యవస్థాపక దినోత్సవం, ఆగస్ట్ 12న స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టిఎఫ్ఐ) 14వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, మండల, పట్టణ కేంద్రాలలో ఆగస్ట్ 10న యుటియఫ్ పతాకాలను, జిల్లా,డివిజన్ కేంద్రాలలో ఆగస్ట్ 12న ఎస్‌టిఎఫ్ఐ పతాకాలను ఆవిష్కరించాలి. ఉపాధ్యాయులను సమీకరించి వర్తమాన విద్యారంగం, విద్యా వికాస ఉద్యమంలో భాంగా సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని, అందుకోసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా, మండల / పట్టణ శాఖల బాధ్యులు తగిన ముందస్తు ప్రణాళికతో కార్యక్రమాలను రూపొందించుకొని విజయవంతానికి కృషి చేయాలని యుటియఫ్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఎ.నర్సిరెడ్డి, ఐ.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

**కథలు - కవితల పోటీల్లో కన్సొలేషన్ బహుమతి పొందిన కవిత**

## బ్యానర్

**సింహాద్రి పద్మ**
అవనిగడ్డ,కృష్ణా జిల్లా

ఎప్పుడు పుట్టిందో, ఎలా వచ్చిందోగాని
ఆక్టోపస్ లా అన్నిటా ఆక్రమించిన ఆధిక్యత 'బ్యానర్'దే!
సభైన, సమావేశమైన, సంతాపమైన, సత్కారమైన,
ముందుగ "బ్యానర్" కట్టవలసిందే!
ఒక్కొక్క బ్యానర్, భావావేశానికి బారిగేడ్ లా ఆవిష్కరిస్తుంది!
మరొకటి స్వాగత ద్వారమౌతుంది!
వేరొకటి మామిటి తోరణాన్ని మరిపిస్తుంది
వధూవరుల మధ్య తెరసెల్లాగ మురుస్తుంది!
ఊరేగింపుకు తానే ముందుంటుంది
రిటైర్మెంట్ సన్మానంలో తీపిగుర్తుగ నిలుస్తుంది
అవార్డుల పండుగల వేళ సందేశమవుతుంది!
ఎన్నికల్లో అంబరాన్నంటే సంబరమవుతుంది!
ప్రజల కోర్కెలు ప్రభుత్వానికి విన్నవించే దీక్షా శిబిరమవుతుంది!
బ్రహ్మోత్సవాలు, బ్రహ్మోరథాలు
యజ్ఞాలు, దానాలు, ఆవిష్కరణలు, ముగింపులు
కులాలు, మతాలు, పార్టీలు, పండుగలు
సమస్త సందర్భాల్లో తానై
ఒక సూర్యుడు తానొక్కక్కటిగ
వేన వేలుగ వెలిగినట్లు, అన్నిటా తానై ఆవహిస్తుంది!
నిజానికి బ్యానర్లు అన్నీ బ్యానర్లు కావు!!
సందర్భోచిత భావలాస్యాలు! ఆనందావేశపు రంగుల విన్యాసాలు!
వైదుష్యపు మంగళ శాసనాలు!
నాకిప్పుడు మానవకుల బ్యానర్ ఆవిష్కరించాలని ఉంది!
మమతాను బంధాల బ్యానర్ కట్టాలని ఉంది!
నిత్య నూతనమైన ప్రేమ పతాకమవ్వాలని ఉంది!
త్యాగానికి బ్యానరవ్వాలని ఉంది!

**పాఠకుల అభిప్రాయాలు**

### ఎదురు చూస్తూ

ఐక్య ఉపాధ్యాయ మే సంచిక రాలేదని ఎదురు చూస్తూ అందరిని మీకు వచ్చిందా అని అడుగుతుండగా రెండు నెలలు కలిపి ప్రత్యేక సంచిక వస్తుందని తెలిసి దానిని సంతోషంగా మన సంచిక అందుకున్నాము. 13వ రాష్ట్ర మహాసభల చిత్రాలతో అత్యంత ఆకర్షణీయంగా రూపొందించిన కవర్‌పేజి డిజైనర్‌కి ప్రత్యేక అభినందనలు. పాఠశాల నిర్వహణ గురించి ఎన్.కుమారరాజా రాసిన వ్యాసం ఉపయుక్తంగా వుంది. కథలు, కవితలు పోటీలలో బహుమతులు పొందిన వారికి నా ప్రత్యేక అభినందనలు. రాష్ట్ర మహాసభల విశేషాలు ప్రచురించి రానివారికి అక్కడి విశేషాలు తెలుసుకునే అవకాశం కల్పించారు. మన పత్రిక నివేదిక చూసినాము. చందాదారులను పెంచుకోవలసిన అవసరం చాలా వుంది. దీనికి మా మండలం తరపున కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. ఉద్యమ వార్తలు బాగున్నాయి.

– **గ్రంథి శివప్రసాద్,** ఐ.పోలవరం,తూ॥గో॥ జిల్లా

### చాలా బాగున్నాయి

ఐక్య ఉపాధ్యాయ మే–జూన్ 2013 పత్రికలోని వ్యాసాలు చాలా బాగున్నాయి. విషయ అవగాహనను పెంచేలా, పదిమందిలో చర్చనీయాంశాలుగా చేసి వాస్తవాలు వివరించేందుకు దోహదపడ్డాయి. మహాసభలు, వక్తల ఉపన్యాసములు ప్రచురించడంలో శ్రద్ధ హాజరు కాని కార్యకర్తలకు ఉపయోపడినవి.

**విన్నపం :** ఉద్యమ దిక్సూచి "ఐక్య ఉపాధ్యాయ" క్యాంపెయిన్‌పై ఆయా స్థాయిలలో నాయకత్వం మరింత శ్రద్ధ కనపరచాలి. ప్రతి కార్యకర్తకు పత్రిక చేరేలా కనీసం ప్రతి పాఠశాలకైనా పత్రిక అందేట్లు చూస్తే బాగుంటుంది. వ్యాసాల పరంపరను కొనసాగించగలరు.

– **పి.ప్రేమ్‌కుమార్,** గుంటూరు జిల్లా

### ఆకర్షణీయంగా ఉంది

మే,జూన్ నెలల ఐక్య ఉపాధ్యాయ చాలా ఆకర్షణీయంగానూ, విజ్ఞాన దాయకంగానూ ఉన్నది. నర్సిరెడ్డిగారి ఎస్ఎస్‌సి ఫలితాలు, నారాయణగారి ఎవరు విద్యా శత్రువులు, విజయగౌరి బాలలే భారమా వ్యాసాలు, సంపాదకీయం, కథ, కవితలు బాగున్నాయి. మహాసభల విశేషాలు కళ్ళకు కట్టినట్లు చూపించారు. పీఆర్‌సీకి యుటియఫ్ ప్రతిపాదనలు శాస్త్రీయంగా వున్నాయి. రచయితలు, సంపాదక వర్గానికి అభినందనలు. – **జి.వి.నాగమల్లేశ్వరరావు,** పాల్వంచ, ఖమ్మం జిల్లా

# ఇంటర్ కమీషనరేట్ ఎదుట ధర్నా యుటియఫ్ నాయకుల అరెస్ట్




ఇంటర్ విద్యా కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న యుటియఫ్ నేతలు



ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్స్ ఇవ్వాలనే డిమాండ్‌తో జులై 5న యుటియఫ్ ఆధ్వర్యంలో హైదరాబాద్, నాంపల్లిలోని ఇంటర్ కమీషనరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ నేతృత్వంలో 100మంది ఉపాధ్యాయులు కార్యాలయం గేటు దగ్గరకు చేరుకునేటప్పటికీ అక్కడ పెద్ద సంఖ్యలో పోలీసులు 'ధర్నా' చేయుటకు అనుమతి లేదని తెలిపి అడ్డుకున్నారు. దాంతో ఆందోళనకారులు గేటుముందే బ్యానరు, ప్లకార్డుతో నినాదాలు యిస్తూ నిరసన మొదలు పెట్టారు. "జిఓ 223ను రద్దు చేయాలి. జిఓ 302 ప్రకారము 40% జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో ప్రమోషన్స్ ఇవ్వాలి, యుటియఫ్ వర్ధిల్లాలి" అనే నినాదాలతో గేటుముందు ఆందోళన కొనసాగిస్తుండగా పోలీసులు అప్రమత్తమై అరెస్టులకు పూనుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డిని, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావులతో పాటు గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ, సీనియర్ నాయకులు సిహెచ్.సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి పి.మాణిక్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు టి.లక్ష్మారెడ్డి, సిహెచ్.దుర్గాభవాని, ఆయా జిల్లాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లక్ష్మీరాజా, సురేశ్ (కడప), ఎం.రాజశేఖర్‌రెడ్డి (నల్లగొండ), ఆంజనేయులు (రంగారెడ్డి), సాయిలు (మెదక్), సోమశేఖర్, వెంకట్‌రెడ్డి, మహిళా కన్వీనర్ ఏ.విద్యాదేవి (వరంగల్), దేవదాస్ (హైదరాబాద్), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమాదేవి, పోలె వెంకటయ్య, బి.సత్యనారాయణ తదితర 60మంది కార్యకర్తలను అరెస్టు చేసి ఆబిడ్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఎ.నర్సిరెడ్డి అధ్యక్షతన ధర్నాను కొనసాగించారు. ఐ.వెంకటేశ్వరరావు సమస్య పూర్వాపరాలను వివరించి సమస్య పరిష్కారానికి న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# "మాతృభాషలోనే ప్రాథమిక విద్య"
## కేసు సుప్రీం రాజ్యాంగ ధర్మాసనానికి నివేదన



ప్రాథమిక స్థాయిలో బోధనా మాధ్యమం మాతృభాష లేదా ప్రాంతీయ భాషాలోనే సాగాలని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించవచ్చునా అనే అంశంపై 5గురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయిస్తుందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పి.సదాశివన్, రాజన్ గొగోయిలు స్పష్టం చేశారు.

కర్ణాటక రాష్ట్రంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 1 నుండి 4వ తరగతి వరకు బోధనా మాధ్యమంగా కన్నడ భాషను తప్పనిసరి చేస్తూ 1994లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులకు సంబంధించిన కేసులో జులై 5వ తేదీన తీర్పునిస్తూ, పిల్లల అభివృద్ధిపై మాతృభాష ప్రభావం ఎంతో ఉంటుంది. అయితే ఈ కేసులో ఈ తరంతో పాటు భవిష్యత్ తరాలను కూడా ప్రభావితం చేసే ప్రాథమిక హక్కులకు సంబంధించిన అంశాలు ఇమిడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ప్రాథమిక విద్యలో క్రమంగా అభివృద్ధి అయ్యే నైపుణ్యాలు, విలువలే భవిష్యత్ అభ్యసనానికి పునాదిగా దోహదపడతాయని అదే విధంగా భాష యొక్క ప్రాధాన్యతను కూడా తక్కువగా అంచనావేయ జాలమని, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజన జరిగిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. రాజ్యాంగ ప్రాధాన్యత కలిగిన కొన్ని ప్రశ్నలు ఈ కేసులో ఉత్పన్నమైనందున ఈ కేసును రాజ్యాంగ ధర్మాసనం విచారించాల్సిన అవసరం ఉందని న్యాయ మూర్తులు పేర్కొన్నారు.

మాతృభాష అంటే ఏమిటి? ఒకవేళ అది శిశువుకు సౌకర్యవంతంగా ఉండే భాషే అయినట్లైతే దానిని నిర్ణయించేది ఎవరు? విద్యార్థి లేదా తల్లిదండ్రులు లేదా పౌరులకు ప్రాథమిక స్థాయిలో బోధనా మాధ్యమాన్ని ఎంచుకునే హక్కు ఉంటుందా? మాతృభాషనే నిర్దేశించటం వలన రాజ్యాంగం 14,19,29,30ల ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులపై ఏమైనా ప్రభావం ఉంటుందా? ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలు అంటే ప్రభుత్వ సహాయం పొందినవేనా? లేక ప్రభుత్వ సహాయం పొందని ప్రైవేటు పాఠశాలలు కూడానా? అల్ప సంఖ్యాక భాషల వారికి కూడా ప్రాథమిక విద్యలో బోధనా మాధ్యమంగా వారి మాతృభాషను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందా? తదితర ప్రశ్నలతోపాటు వీటికి అనుబంధంగా ఉత్పన్నమయ్యే ప్రశ్నలను కూడా జోడించి విచారించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని న్యాయమూర్తులు అభిలషించారు.

# కంప్యూటర్ విద్య బోధనకు శాశ్వత ఉపాధ్యాయులను నియమించాలి




కె.రాజేంద్రన్

సమాచార, ప్రసార సాంకేతిక విద్య (కంప్యూటర్ విద్య)ను బోధించుటకు పాఠశాలల్లో శాశ్వత ఉపాధ్యాయులను నియమించాలని, అన్ని సబ్జెక్టులలో కంప్యూటర్ ఆధారిత బోధనా ప్రక్రియను తప్పనిసరి చేసి దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులందరికీ శిక్షణ ఇవ్వాలని భారత పాఠశాల ఉపాధ్యాయుల సమాఖ్య (ఎస్‌టిఎఫ్‌ఐ) ప్రధానకార్యదర్శి కె.రాజేంద్రన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎస్‌టిఎఫ్‌ఐ కంప్యూటర్ విద్య జాతీయ సలహామండలి (ఎన్‌సిసిసిఇ) అఖిలభారత కార్యశాల జూన్ 30న హైదరాబాదు శివారు గండిపేటలోని ఎంజిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌టిఎఫ్‌ఐ ఉపాధ్యక్షులు ఎన్.నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌తోపాటు త్రిపుర, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కె. రాజేంద్రన్ కార్యశాలను ప్రారంభించి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కంప్యూటర్ విద్యను రాష్ట్ర ప్రభుత్వాలు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. పాఠశాలల్లో రోజువారీ విద్యా బోధనలో కంప్యూటర్‌ను బోధనోపకరణంగా వినియోగించుకోవడంలో కేరళ రాష్ట్ర ఉపాధ్యాయులు సఫలీకృతులైనారని, కేరళలో రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఐటి IT@School అనే సంస్థను ప్రారంభించి ఉపాధ్యాయులందరికీ కంప్యూటర్ వినియోగం పై అవగాహన కల్పించారని, దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేరళను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.




నారాయణ మాట్లాడుతూ 2004 నుండి అమలు జరుగుతున్న ఈ **ఐసిటి** విద్యా పథకానికి కేంద్ర ప్రభుత్వం 75% నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ప్రైవేటు కంపెనీలకు అప్పగించిన కారణంగా ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు. దేశ వ్యాప్తంగా ఏకరూప విధానాన్ని అమలు జరపాలని, గత 5,6 సంవత్సరాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్న కంప్యూటర్ బోధకుల సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.

ఫ్రీ సాఫ్ట్‌వేర్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎంఐ) ప్రధానకార్యదర్శి వై.కిరణ్‌చంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం **ఐసిటి** విద్యా పథకం విధాన పత్రంలో సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఫ్రీ & ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించుకోవాలని సూచించినప్పటికీ కేరళ మినహా ఇతర రాష్ట్రాలు పట్టించు కోవడం లేదన్నారు. చౌకగా లభించే స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్‌ను కాదని అత్యంత ఖరీదైన నియంత్రిత సాఫ్ట్‌వేర్‌లను వినియోగిస్తున్నారని అయితే అవికూడా పైరేటెడ్ (అక్రమ పద్ధతిలో రూపొందించిన) వాటిని వినియోగిస్తున్నందున పాఠశాలల్లోని కంప్యూటర్లు వైరస్ సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. లైనెక్స్ ఆపరేటింగ్ విధానంలోని స్వేచ్ఛా సాఫ్ట్‌వేర్‌లో వివిధ సబ్జెక్టుల విద్యా బోధనకు ఉపయోగపడే అనేక అప్లికేషన్‌లు ఉన్నాయని ఉపాధ్యాయులకు వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాబోధనకు ఉపయోగపడే బాలస్వేచ్ఛ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను తెరపై ప్రదర్శించి చూపారు.

ఎస్‌టిఫ్ఐ జాతీయ కంప్యూటర్ విద్య సలహా మండలి కన్వీనర్ చావ రవి మాట్లాడుతూ, 2010 ఫిబ్రవరిలో సలహామండలి ఏర్పడిందన్నారు. వివిధ రాష్ట్రాలలో కంప్యూటర్ విద్య అమలు జరిగే తీరును పరిశీలించి ఆయా రాష్ట్రాలలోని ఉపాధ్యాయ సంఘాల ద్వారా ప్రభుత్వానికి ప్రాతినిధ్యాలు చేసినట్లు చెప్పారు. 3 సంవత్సరాల కార్యకలాపాల నివేదికను సమర్పించారు. కంప్యూటర్ విద్యను కేవలం లాబరేటరీకే పరిమితం చేయకూడదని ప్రతి ఉపాధ్యాయుడూ తరగతి గదిలో కంప్యూటర్‌ను వినియోగించుకునే విధంగా శిక్షణ ఇవ్వాలని కోరారు. కంప్యూటర్ వినియోగంలో ప్రతిభ కనవరిచిన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డులు ఇచ్చి సత్కరిస్తుందని, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి, స్వేచ్ఛ ఛైర్మన్ ఎల్.ప్రతాప్‌రెడ్డి, కార్యదర్శి భువనకృష్ణ, కేరళ నుండి వి.పి.శశికుమార్, త్రిపుర నుండి సైబల్‌రాయ్, తమిళనాడు నుండి గులాం దస్తగిర్, భక్తవత్సలం, ఎ.పి. కంప్యూటర్ టీచర్స్ సంఘం రాష్ట్ర నాయకులు బ్రహ్మాజీ, యాకూబ్‌పాషా తదితరులు మాట్లాడారు. సలహామండలి నూతన కమిటీ కన్వీనర్‌గా చావ రవి తిరిగి ఎన్నికయ్యారు. రానున్న 6 నెలల కాలంలో హిందీ భాషా రాష్ట్రాల కోసం మరో కార్యశాలను నిర్వహించాలని, వివిధ రాష్ట్రాలలోని కంప్యూటర్ విద్య, బోధకుల సమస్యలపై ఎస్‌టిఎఫ్‌ఐ పక్షాన కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిని కలిసి చర్చించాలని నిర్ణయించారు.

## విరాళం

**కె.అనసూయదేవి** ఖమ్మం జిల్లా ఖమ్మం గ్రామీణ మండలం జలగంనగర్, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్ సోషల్‌గా పనిచేస్తూ 2013 మే 31న ఉద్యోగ విరమణ పొందారు. గత 3 దశాబ్దాలుగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌తో ఉన్న అను బంధాన్ని పురస్కరించుకొని ఐక్య ఉపాధ్యాయ పత్రిక అభివృద్ధిని కాంక్షిస్తూ రు.5000/- విరాళం అందించారు. వారికి ఐక్య ఉపాధ్యాయ పక్షాన రిటైర్మెంట్ శుభాకాంక్షలు మరియు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ఎయిడెడ్ టీచర్ల రేషనలైజేషన్ జిఓలు సవరించాలి

## వరంగల్ జిల్లా మహాసభ డిమాండ్

ఎయిడెడ్ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పదోన్నతి, రేషనలైజేషన్ జిఓలు 39,40ను సవరించాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎ.నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండలోని డైట్ కళాశాలలో జూన్ 23న ఏర్పాటు చేసిన యుటియఫ్ జిల్లా మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఎయిడెడ్ హైస్కూళ్లలోని అదనపు పోస్టులను ఇతర ఎయిడెడ్ పాఠశాలలతోపాటు జెడ్పీ యాజమాన్యానికి బదిలీ చేసే అవకాశం కల్పించాలే తప్ప ఏ పోస్టును కూడా రద్దు చేయొద్దని సూచించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య తగ్గిందనే కారణం చూపుతూ ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుండడం వల్ల... నిరుపేద పిల్లలు విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఎదురవుతాయని పేర్కొన్నారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ప్రభుత్వ విద్యారంగ వికాస ఉద్యమాన్ని వరంగల్ జిల్లాలో విజయవంతం చేయాలని సూచించారు. సభలో యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు అవారి శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.సదానంద్, కె.రంజిత్‌కుమార్‌తోపాటు కె.సోమశేఖర్, బి.వెంకట్‌రెడ్డి, డి.కిరణ్ కుమార్, ఆర్.వాసుదేవరెడ్డి, ఎస్.మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాత్కాలిక సర్వీసు నిబంధనలు రూపొందించి ఎంఈఓలుగా పదోన్నతులు ఇవ్వాలని, జేఎల్ పోస్టుల్లో ఇన్‌సర్వీస్ కోటా పునరుద్ధరించి పదోన్నతులు ఇవ్వాలని, స్పెషల్ టీచర్ల సర్వీస్‌కు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, వ్యాయామ ఉపాధ్యాయులను అప్‌గ్రేడేషన్ చేయాలని తీర్మానించారు.

అనంతరం ప్రధానకార్యదర్శి కె.రంజిత్ కుమార్ కార్యకలాపాల నివేదికను, కిరణ్‌కుమార్ ఆర్థిక నివేదికను ప్రతిపాదించగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు. తదుపరి నిర్వహించిన ఎన్నికలలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ :**

జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.సదానంద్, అధ్యక్షులు కె.సోమశేఖర్, ప్రధానకార్యదర్శి బద్దం వెంకట్‌రెడ్డి, సహాధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, ఎస్.సుమిత్ర, కోశాధికారి డి.కిరణ్‌కుమార్, కార్యదర్శులు కె.శౌరీ అసంతీనా, జి.సమ్మరావు, జి.శ్రీనివాస్, ఎం.సదాశివరెడ్డి, బి. నారాయణ, ఎస్‌డీ మోయినొద్దీన్, ఎ.శ్రీనివాస్‌రావు, మధుకర్‌రావు, ఇ.లక్ష్మీనారాయణ, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఆర్.వాసుదేవరెడ్డి, సభ్యులు ఎం.రాజేందర్, ఎ.వెంకటేశ్వర్లు, పి.రాజు, ఎ.రాజారాం, బి.శ్రవణ్‌కుమార్, కె.నాగమల్లయ్య, మహిళా కమిటీ కన్వీనర్ డాక్టర్ ఏ.విద్యాదేవి, అకడమిక్ కమిటీ కన్వీనర్ కె.రంజిత్‌కుమార్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎండి హమీద్, ప్రచురణల కమిటీ కన్వీనర్ జి.రవి.

### డిఇఓను నిర్బంధించిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ గుర్తింపులేని పాఠశాలల తనిఖీ నోటీసులు జారీ చేసే కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి మధుసూదన్‌రావు అనంతపురం నగరంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యానికి జూన్ 14న నోటీసులు యిచ్చారు. అందుకు ఓ రాజకీయ పార్టీ ఎమ్మెల్యే తన అనుచరులు డిఇఓను 6 గంటల పాటు నిర్బంధించి బెదిరించారు.

అనంతపురం జిల్లా "ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక" అదే రోజు సమావేశమై డిఇఓపై నిర్బంధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలన్నీ జూన్ 17న బంద్ చేసి, జిల్లా కేంద్రంలోనూ, తాలూకా కేంద్రాలలోనూ 'నిరసన ర్యాలీలు' నిర్వహించాలని ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఈ ఐక్య వేదికకు యుటియఫ్ నుండి గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్‌జిలాన్, ఏపిటిఎఫ్ (257) బసవరాజు, ఎస్‌టియు జె.రామన్న అన్ని సంఘాల నుండి ఒక్కొక్కరు బాధ్యత వహించారు.

జూన్ 17న జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలు యుటియఫ్ జిల్లాశాఖ నుండి ఎస్. మహమ్మద్‌జిలాన్, కె.నాగేంద్ర, ఎన్.విజయభాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.కె.నాగేంద్రబాబు,కార్యదర్శులు వి.కోటేశ్వరప్ప, వేణు గోపాల్‌రెడ్డి, సాయినాథ్‌బాబు, కార్యకర్తలు 100మందికిపైగా పాల్గొన్నారు. అన్ని సంఘాల నుండి 800 మంది టీచర్లు పాల్గొన్నారు. అన్ని తాలూకా కేంద్రాలలోను, కొన్ని మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు.

### సామాజిక స్పృహతో కూడిన విద్యనందించాలి

సామాజిక స్పృహ, నీతి, నిజాయితీ, దేశభక్తి పెంపొందించేలా పిల్లలకు విద్యా బుద్ధులు నేర్పించాలని, అప్పుడే వారు భవిష్యత్తులో బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారని హైకోర్టు న్యాయమూర్తి బి. చంద్రకుమార్ అన్నారు. జూన్ 9న యుటియఫ్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో "విద్యా వికాస ఉద్యమం–ఉపాధ్యాయుల కర్తవ్యం" అనే అంశంపై నిర్వహించిన జిల్లా విద్యా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉపాధ్యాయులు బాధ్యతగా తమ విధులను నిర్వహించడంతోపాటు ప్రజలను చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరముందన్నారు. విద్యార్థుల అభిరుచులను గ్రహించి భవిష్యత్తులో వారు ఏ రంగాన్ని ఎంచుకుంటే రాణించగల్గుతారో మార్గనిర్దేశం చేయాలని సూచించారు. పిల్లలకు తల్లిదండ్రులు సమయం కేటాయించి వారిని ప్రయోజకులను చేసే దిశగా కార్యోన్ముఖులు కావాలని సూచించారు. ఉపాధ్యాయులు తల్లి దండ్రుల్లో నమ్మకం కలిగించేలా బోధించి విద్యారంగాన్ని పటిష్ఠ పర్చాలని పేర్కొన్నారు. ముఖ్య వక్తగా హాజరైన యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నాగటి నారాయణ మాట్లాడుతూ జనాభాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తరగతుల ప్రజలు 80%కి పైగా ఉన్నారని, వీరికి విద్య, విజ్ఞానం అందించాల్సిన ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో సతమతమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యా హక్కు చట్టం అమల్లోకి వచ్చి మూడేళ్ళయినా ఆశించిన ప్రయోజనం కలగడం లేదన్నారు. సదస్సులో జిల్లా జడ్జి జయరాజ్, జిల్లా న్యాయ సేవా అధికారి నరసింహారావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సి.లక్ష్మణ్‌రావు, ఎ. వెంకట్, జిల్లా బాధ్యులు రాజేశ్వర్, శాంతికుమారి, సురేఖ, ఇస్తారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సమావేశనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ: సిహెచ్. రవి, ప్రధాన సంపాదకులు
mail : ikyopadhyaya@gmail.com

ప్రశ్న : **2002 జనవరిలో పశ్చిమగోదావరి జిల్లాలో నియాకమై 2005లో తూర్పుగోదావరి జిల్లాకు అంతర్జిల్లా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయిని అక్టోబర్ 2002న తూర్పుగోదావరి జిల్లాలో నియామకమైన ఉపాధ్యాయులతో ప్రీపొన్‌మెంట్ తీసుకోవచ్చా? నాకు ప్రీపొన్ మెంట్ వర్తించదని మా ఎంఇఓగారు అభ్యంతరం పెట్టారు సమంజసమా?**

**- జి.అప్పలనాయుడు,** తుని, తూర్పుగోదావరి జిల్లా

జవాబు : సమంజసమే. ఏ.పి.స్టేట్ & సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌లోని రూల్ 35(బి) ప్రకారం అంతర్జిల్లా బదిలీపై వచ్చిన వారి సర్వీసును ఈ జిల్లాలో చేరిన తేదీ నుండి మాత్రమే సీనియార్టీకి లెక్కిస్తారు. కనుక 2005లో అంతర్జిల్లా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయినికి అక్టోబర్ 2002న నియామకమైన ఉపాధ్యాయులతో పోల్చి ప్రీపొన్‌మెంట్ తీసుకునే అవకాశం లేదు.

ప్రశ్న : **ఒక టీచరు 01.07.2008న ఎస్ఏ ప్రమోషన్ పొంది అదే రోజు ఎఫ్ఆర్ 22'బి' ప్రకారం ఫిక్సేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ఇంక్రిమెంటు తేదీకి ఎఫ్ఆర్ 22'బి' ప్రకారం ఫిక్సేషన్ చేయించుకోవాలనుకుంటున్నారు. వీలుపడుతుందా?**

**- మేడం శివారెడ్డి,** కొనకనమిట్ల, ప్రకాశం జిల్లా

జవాబు : వీలుపడదు. జిఓ ఎంఎస్ నం.102 ఆర్థిక & ప్రణాళిక; తేది. 19.03.1991 ప్రకారం ప్రమోషన్ తేదీ నుండి ఒక సంవత్సరం లోపు మాత్రమే ఎఫ్ఆర్ 22'బి' ప్రకారం వేతన స్థిరీకరణకు రివైజ్డ్ ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం వున్నది.

ప్రశ్న : **నేను ఆర్‌విఎం వారి యుపి స్థాయి శిక్షణా తరగతులకు గాను తేది.26.05.2012 నుండి తేది.01.06.2012 వరకు 7 రోజులు డిఆర్‌పిగా శిక్షణ పొంది తేది.03.06.2012 నుండి తేది.10.06. 2012 వరకు 8 రోజులు డివిజన్ స్థాయిలో శిక్షణ ఇచ్చాను. ఈ కాలానికి ఎన్ని ఇఎల్‌లు వస్తాయి. సంబంధిత జిఓ విడుదలైందా?**

**- వి.భానుడు,** బల్మూరు, మహబూబ్‌నగర్ జిల్లా

జవాబు : ఆర్‌సి నం.142/ఆర్‌విఎం/ఎస్ఎస్ఏ/సి.1/2012; తేది.08.05. 2012 ద్వారా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం సంపాదిత సెలవును జమ చేయాలని అందరు డిఇఓలు, పిఓలకు ఆర్‌విఎం ఎస్‌పిడి ఆదేశాలిచ్చారు. మీరు వేసవిలో మొత్తం 15 రోజులు శిక్షణా కార్యక్రమాలలో పాల్గొన్నందున ఎఫ్ఆర్ 82'బి', జిఓ ఎంఎస్ నం.151 విద్య; తేది.14.11.2000 మరియు జిఓ ఎంఎస్ నం.114 ఆర్థిక; తేది.28.04.2005ల ప్రకారం దామాషా సంపాదిత సెలవు 8 రోజులు జమ చేయబడతాయి.

ప్రశ్న : **మరణించిన రిటైర్డ్ ఉపాధ్యాయుని భార్య కుటుంబ పెన్షన్ పొందుతూ ఇటీవల మరణించింది. వారికి మూగ, చెవుడు వైకల్యం కలిగిన 45 సం॥ల అవివాహిత కుమారుడు ఉన్నాడు. అతనికి కుటుంబ పెన్షన్ వస్తుందా? మూగ, చెవుడు అంగ వైకల్యం క్రిందకు రాదని కృష్ణా జిల్లా ఆడిట్ అధికారి కుటుంబ పెన్షన్ మంజూరు చేయ నిరాకరించినారు. సమంజసమా?**

**- కె.రంగరామానుజం,** ఉయ్యూరు, కృష్ణా జిల్లా

జవాబు : సమంసజం కాదు. మూగ, చెవుడు అంగవైకల్యం కాదని పేర్కొనడం అర్థరహితం. పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ యాక్ట్ 1995లోని నిబంధనల ప్రకారం నిర్ధారించబడిన వినికిడి లోపం (హియరింగ్ ఇంపెయిర్‌మెంట్) కలిగిన వారిని డిసేబ్‌ల్డ్ పర్సన్స్‌గా పరిగణించాలని జిఓ ఎంఎస్ నం.31 డబ్ల్యుడి, సిడబ్ల్యుటి డిసేబ్‌ల్డ్ వెల్ఫేర్ శాఖ; తేది.01.12.2009 (అ.ద.27, పే. 327) స్పష్టంగా పేర్కొనబడింది. జిల్లా కలెక్టర్‌కు లేదా జిల్లా పెన్షన్ అదాలత్‌కు ఫిర్యాదు చేయండి.

ప్రశ్న : **నేను బిఎస్‌సి, బిఇడి, ఎంఇడి విద్యార్హతలతో ఎస్‌జిటిగా పని చేయుచూ డిగ్రీ, బిఇడి, ఎంఇడిలకు గాను 3 అదనపు ఇంక్రిమెంట్లు పొందుచున్నాను. కాని ఆడిట్ వారు పిజి వుంటేనే ఎంఇడి అదనపు ఇంక్రిమెంటు వస్తుందని, నాకు పిజి లేనందున ఎంఇడి ఇంక్రిమెంటుపై అభ్యంతరం తెలిపి రికవరీ చేశారు. సమంజసమేనా?**

**- డి.వెంకయ్య,** అన్నారెడ్డి పాలెం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా

జవాబు : సమంజసమే. ఉన్నత విద్యార్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసిన జిఓ నం.40 ఆర్థిక & ప్రణాళిక శాఖ; తేది. 02.02.19993 (అ.ద.11; పే.85)లోని అనెగ్జరునందు ఎస్‌జిటిలకు డిగ్రీ విత్ బిఇడికు 2 ఇంక్రిమెంట్లు పిజి విత్ బిఎడ్‌కు 3, పిజి విత్ ఎంఇడికు 4 ఇంక్రిమెంట్లు ఇచ్చారు. కానీ డిగ్రీ విత్ ఎంఇడికు ఇంక్రిమెంట్లు ఇవ్వలేదు.

ప్రశ్న : **ఉపాధ్యాయులకు గల 7 స్పెషల్ క్యాజువల్ సెలవులను ఒక పూట చొప్పున కూడా వాడుకోవచ్చా? సిఎల్‌లు మాత్రమే ఒక పూట వాడుకోవచ్చు ఎస్‌సిఎల్ పూర్తి రోజుగానే వాడుకోవాలని అంటున్నారు. నిజమా?**

**- పారేపల్లి సత్యనారాయణ,** దేవుపల్లి, పశ్చిమగోదావరి జిల్లా

జవాబు : నిజంకాదు. స్పెషల్ క్యాజువల్ సెలవులు (ఎస్‌సిఎల్‌లు)ను సాధారణ క్యాజువల్ సెలవులు (సిఎల్‌లు) మాదిరిగానే 1/2 రోజు, 1 రోజు చొప్పున మొత్తం 7 రోజులకు మించకుండా వినియోగించుకోవచ్చునని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్, ఏపి ఆర్‌సి నం.1115-జి2/66; తేది.02.03.1966 (అ.ద. 2, పే. 26) ద్వారా వివరణ ఉత్తర్వులు ఇచ్చి వున్నారు.

ప్రశ్న : **నేను తేది.17.12.1996న నా మిత్రుడు తేది.14.11.1996న ఎస్‌జిటిగా నియామకమయ్యాము. నా సీనియార్టీ ప్యానల్ నం. 5056, అతనిది 5086 ఇరువురము 24 జనవరి 2012న ఎస్ఏ మాథ్స్ ప్రమోషన్ పొందాము. జూనియరు నా కంటే ఒక నెల ముందుగా ఇంక్రిమెంటు తీసుకుంటున్నాడు. నా ఇంక్రి మెంట్ తేదీ ముందుకు జరుపుకునే అవకాశం ఉందా?**

**- బి.శ్రీనివాసరావు,** తాడేపల్లి, గుంటూరు జిల్లా

జవాబు : లేదు. మీకంటే జూనియరు అయినప్పటికీ మీ మిత్రుడు ముందు నెలలో సర్వీసులో చేరిన కారణంగా ఇంక్రిమెంటు ముందుగా పొందుతున్నారు. అయితే జిఓ నం.52 ఆర్థిక; తేది.25.02.2010 ప్రకారం తేది.01.07.2008 నాడు ఆర్‌పిఎస్ 2005లో మీకంటే తక్కువ వేతనం పొందుతూ ఆర్‌పిఎస్ 2010 వేతన స్థిరీకరణలో ఒకే స్టేజి వద్ద స్థిరీకరించబడి, జూనియరు ముందుగా ఇంక్రిమెంటు పొందుతున్న సందర్భంలో మాత్రం సీనియరు ఇంక్రిమెంటు తేదీని ప్రీపొన్ చేస్తారు. తేది.01.07.2008 నాడు మీ ఇరువురి వేతనాలను పరిశీలించి చూసుకోగలరు.

ప్రశ్న : **నేను ఎస్‌జిటిగా పనిచేస్తున్నాను. డిగ్రీలో బోటనీ, అగ్రికల్చర్, కెమిస్ట్రీ, బిఇడిలో టీచింగ్ ఆఫ్ సైన్స్ మెథడాలజీ విద్యార్హతలు కలిగివున్నాను. నాకు ఎస్ఏ (బయోసైన్స్) పదోన్నతికి అర్హత ఉన్నదా?**

**- ఓఎస్ఎన్.మూర్తి,** అన్నవరం, తూర్పుగోదావరి జిల్లా

జవాబు : లేదు. జిఓ నం.4 విద్య; తేది.09.01.2012 (అ.ద.29, పే 30) నందు స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్) నియామకానికి విద్యార్హతలు పేర్కొనబడినవి. అవే పదోన్నతులకూ వర్తిస్తాయి. ఆ జిఓ ప్రకారం డిగ్రీలో బోటనీ, జువాలజీలలో ఒక సబ్జెక్ట్ ప్రధానంగానూ ఇంకా ఆ జిఓలో ఇవ్వబడిన జాబితాలోని ఏవైనా రెండు అనుబంధ సబ్జెక్టులు కలిగి వుండాలి. అయితే ఆ జాబితాలో అగ్రికల్చర్ వున్నది కానీ

కెమిస్ట్రీ లేదు. కనుక మీకు ఎస్ఏ (బయోసైన్స్) పదోన్నతికి అర్హత లేదు.

ప్రశ్న : **నేను 2003 డిఎస్‌సి ద్వారా ఎంపికై తేది.03.12.2005 నుండి రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తూ 610 జిఓ బదిలీలలో 2007 జులైలో నల్లగొండ జిల్లాకు వచ్చాను. రంగారెడ్డి జిల్లాలో నాకంటే జూనియర్లు తరువాత డిఎస్‌సిలో నియామకమైన ఉపాధ్యాయులతో స్టెప్‌అప్ చేసుకొని నాకంటే ఎక్కువ వేతనం పొందుతున్నారు. నేను కూడా అదే విధంగా రంగారెడ్డి జిల్లా వారితో స్టెప్‌అప్ / ప్రీపోన్‌మెంట్ తీసుకోవచ్చా?**

**- టి.వేణుకుమార్,** నక్రెకల్, నల్లగొండ జిల్లా

జవాబు : 2003,2005 డిఎస్‌సి ఉపాధ్యాయుల వేతనాలలో వ్యత్యాసం అప్రెంటిస్ కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కారణంగా ఏర్పడింది. ఆ వ్యత్యాసం సవరించటానికి ప్రస్తుతం ఉన్న స్టెప్‌అప్, ప్రీపోన్‌మెంట్ నిబంధనలు అనుమతించవు. ప్రభుత్వం నుండి ప్రత్యేక ఉత్తర్వుల కోసం లోగడ అనామలీస్ కమిటీకి, ప్రస్తుతం 10వ పీఆర్‌సీ కమీషనర్‌కు యుటియఫ్ పక్షాన ప్రాతినిధ్యం చేశారు.

ప్రశ్న : **ఒక టీచరు తేది.22.10.2011 నుండి తేది.01.11.2012 వరకు సస్పెన్షన్‌లో ఉండి తేది.02.11.2012న నియమింపబడినాడు. ఆ నాటికి అతని ఇఎల్ ఖాతాలో నిల్వయున్న 45 రోజుల నుండి 30 రోజులు సరెండర్ చేస్తూ ఎంఇఓకు అర్జీ సమర్పిస్తే ఎంఇఓ తిరస్కరించినారు. సబబేనా?**

**- టి.శ్రీనివాసులు రెడ్డి,** ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా

జవాబు : సబబుకాదు. ఏ కారణంతో తిరస్కరించారో పేర్కొనలేదు. అయితే సస్పెన్షన్ కాలంలో సరెండర్ లీవ్ మంజూరు చేయటానికి వీలులేదు. కానీ రీయిన్‌స్టేట్ అయిన మరుసటి రోజు నుండి సెలవు సరెండర్ చేసుకోవడానికి అనుమతించవచ్చు. సెలవు సరెండర్ చేసిన కాలానికి ముందు రోజు పొందిన వేతనంతో సమానమైన వేతనం చెల్లిస్తారు.

ప్రశ్న : **నేను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పిజిటిగా పని చేస్తూ తేది.01.09.1996న జేఎల్‌గా ప్రమోట్ అయ్యాను. 2004 లో 8 సం॥ల స్కేలు తీసుకున్నాను. 2008 సెప్టెంబర్‌కు 12 సం॥ల సర్వీసు పూర్తయింది. కనుక ఫిబ్రవరి 2010 నుండి 12 సం॥ స్కేలు రావాలి. కానీ నేను నవంబర్ 2011లో డిపార్ట్‌మెంటల్ పరీక్షలు పాసయ్యాను. నాకు 12 సం॥ల స్కేలు ఎప్పటి నుండి వస్తుంది? నాకు 18 సం॥ల ఇంక్రిమెంటు ఎప్పటి నుండి వస్తుంది.**

**- ఎం.ఎల్లయ్య,** మరిపెడ, వరంగల్ జిల్లా

జవాబు : జిఓ నం.96 ఆర్థిక; తేది.20.05.2011 (అ.ద.28,పే 13) మరియు జిఓ నం.93 ఆర్థిక; తేది.04.03.2010 (అ.ద.27, పే 65)ల ప్రకారం తదుపరి పదోన్నతికి అవసరమైన పూర్తి అర్హతలు పొందిన నాటి నుండి SPP-IA (12 సం॥) స్కేలు మంజూరు చేయబడుతుంది. కనుక మీకు 2011 నవంబర్‌లో డిపార్ట్‌మెంటల్ పరీక్ష తేదీ మరుసటి రోజు నుండి SPP-IA స్కేలు మంజూరుకు అర్హత లభిస్తుంది. ఆర్థికశాఖ సర్క్యులర్ మెమో నం.020091/125/పిసి.II/2011; తేది.17.08.2011 (అ.ద.28, పే 17)లోని వివరణ నం.5 ప్రకారం మీకు జేఎల్ క్యాడర్‌లో 18 సం॥ సర్వీసు పూర్తి అయిన మరుసటి రోజు (1.9.2014)నుండి SPP-I'B' స్కేలు (ఇంక్రిమెంటు) వస్తుంది.

ప్రశ్న : **నేను గ్రేడ్-1 హిందీ పండిట్‌గా పనిచేస్తూ తేది.30.06.1998న రిటైర్ అయ్యాను. తేది.01.07.1998 నుండి అమలులోకి వచ్చిన పీఆర్‌సీ ఒక్క రోజు తేడాతో నాకు వర్తించనందున నేను చాలా నష్టపోయాను. 98, 2003, 2008 పీఆర్‌సీలలో ఈ విధంగా నష్టపోయిన వారికి నూతన స్కేళ్ళు వర్తింపజేస్తూ హైకోర్టు 5182/ 2001 ద్వారా తేది.02.09.2008న తీర్పునిచ్చినట్లు తెలిసింది. ఆ తీర్పు అమలు జరిగిందా? నాకు కూడా వర్తించే అవకాశం ఉన్నదా?** **- పి.నారాయణరెడ్డి,** పీలేరు, చిత్తూరు జిల్లా

జవాబు : డబ్ల్యుపి నం.5182/2001లో; తేది.02.09.2008న హైకోర్టు యిచ్చిన తీర్పు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉద్యోగికి సంబంధించినది. అతనికి మాత్రమే ఆ యూనివర్శిటీ అమలు జరిపింది. ఇతర ఉద్యోగులు ఏపిఏటి నుండి పొందిన ఉత్తర్వులను ప్రభుత్వం అమలు జరపలేదు. ప్రస్తుతం హైకోర్టు డివిజన్ బెంచివద్ద కేసు పెండింగ్‌లో ఉంది.

ప్రశ్న : **నేను తేది.07.09.1994న ఎస్ఏ ప్రమోషన్ పొంది తేది.22.01. 1995న ఎస్ఏ పోస్టులో ఆప్షన్ ఇచ్చుకున్నాను. తేది.22.01. 2007 నాటికి 12 సం॥ల సర్వీసు పూర్తయినందున, జిఓ నం. 96; తేది.20.05.2011 ప్రకారం తేది.01.02.2010 నుండి SPP-IA స్కేలు పొందాను (54 సం॥ వయస్సు ఉన్నందున డిపార్ట్‌మెంటల్ పరీక్షల మినహాయింపుతో) డిపార్టుమెంటల్ పరీక్షలు ఉత్తీర్ణత కాకుండానే 18 సం॥ స్కేలు పొందవచ్చునా.**

**- పి.వి.ఎన్.పి.వి. అప్పారావు,** మచిలీపట్నం, కృష్ణా జిల్లా

జవాబు : 18 సం॥ల స్కేలు SPP-I 'B' పొందటానికి ఏ పరీక్షలూ పాస్ కావాల్సిన అవసరం లేదు. SPP-IA పొంది వుండి 18 సం॥ల సర్వీసు పూర్తి అయితే చాలు.

ప్రశ్న : **నేను 1986 డిఎస్‌సి ద్వారా ఎంపికై తేది.18.03.1986న ఎస్‌జిటి (రెగ్యులర్)గా జాయిన్ ఐ 1997 మార్చి 19న ఎస్ఏ మాథ్స్ ప్రమోషన్ పొందాను. మా జిల్లాలో 1986 డిఎస్‌సి 1986 ద్వారా ఎంపికై తేది.18.03.1986న స్పెషల్ టీచర్‌గా చేరి 22 ఏప్రిల్ 1987న ఎస్‌జిటి పోస్టులో విలీనమై ఎస్ఏ (మాథ్స్) సీనియార్టీలో నాకంటే 25 నెంబర్లు వెనుక వుండి, నాతోపాటే 1997 మార్చి 19న ఎస్ఏ మాథ్స్ ప్రమోషన్ పొందిన పివికె ఉపేందర్ అనే ఉపాధ్యాయు నికి (ఏపిఏటి మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం) హెచ్‌ఎం పదోన్నతి కల్పిస్తూ వరంగల్ ఆర్‌జెడి ఉత్తర్వులు ఇచ్చారు. నేను కూడా అతనితో సమానంగా హెచ్‌ఎం ప్రమోషన్ పొందే అవకాశం ఉన్నదా?**

**- బి.శివకుమారి,** ఖమ్మం జిల్లా

జవాబు : ఉన్నది. మీరు తెలిపిన వివరాల ప్రకారం పివికె ఉపేందర్ కంటే మీరు సీనియర్ కనుక అతనితో సమానంగా హెచ్‌ఎం పదోన్నతి పొందడానికి మీరు అర్హులు. ఆర్‌జెడికి అప్పీల్ చేయండి. అయితే మీరు పంపిన ఏపిఏటి మధ్యంతర ఉత్తర్వులలో, పిటీషనర్ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని, సీనియార్టీ, అర్హత, పరిగణించాల్సిన పరిధిని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట 4 వారాలలో విహితమైన ఉత్తర్వులు ఇవ్వాలని మాత్రమే పేర్కొనబడింది. అయితే ఆర్‌జెడి వరంగల్, డిఇఓ ఖమ్మం అవేమీ పరిశీలించకుండా, సీనియార్టీలో మార్పుచేసే సందర్భంలో అనుసరించాల్సిన పద్ధతిని పాటించకుండానే అతనికి ప్రధానోపాధ్యాయుని పదోన్నతి ఇచ్చినట్లు కన్పిస్తున్నది.

ప్రశ్న : **ఒక ఉపాధ్యాయుడు 1996లో ఎస్‌జిటిగా చేరి తేది.03.02. 2009న ఎస్ఏ మాథ్స్ ప్రమోషన్ పొందాడు. 1983లో ఎస్‌జిటి గా చేరిన మరొక ఉపాధ్యాయుడు తేది.05.02.2009న ఎస్ఏ (సోషల్) ప్రమోషన్ పొందారు. ఒకే ప్రమోషన్ షెడ్యూల్‌లో వేర్వేరు తేదీలలో కౌన్సిలింగుకు హాజరైన వారిలో ఎవరిని సీనియరుగా పరిగణిస్తారు?**

**- ఎస్.జానకిరామయ్య,** బారువ, శ్రీకాకుళం జిల్లా

జవాబు : 1983లో ఎస్‌జిటిగా చేరి తేది.05.02.2009న ఎస్ఏ (సోషల్) ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయుడినే సీనియరుగా పరిగణిస్తారు. ఒకే ప్రమోషన్ షెడ్యూల్‌లో వేర్వేరు తేదీలలో కౌన్సిలింగ్ జరిగి, 15 రోజులలోపు పదోన్నతి పోస్టులో చేరిన వారందరికీ ఫీడర్ కేటగిరీలోని సీనియార్టీనే కొనసాగుతుందని పాఠశాల విద్యా కమీషనర్ ఆర్‌సి నం.7933/సి2-2/2001, తేది.28.02.2001 (అ.ద.19, పే.149) ద్వారా స్పష్టం చేశారు.

# రౌండ్ టేబుల్ సమావేశాలు

**కాకినాడలో**

ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి ఉపాధ్యాయ విద్యార్థి యువజన ప్రజా సంఘాలన్నీ పాటుపడాలని 'విద్యా వికాస వేది' రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. జూన్ 7న కాకినాడలోని వివిఎస్ఆర్ టీచర్స్ హోమ్‌లో యుటియఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ అధ్యక్షత వహించగా ప్రముఖ విద్యావేత్త డా॥పి. చిరంజీవినీ కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం పాలకులచే నిర్లక్ష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగంపై కన్వీనర్ వర్మ చర్చాపత్రాన్ని ప్రవేశపెట్టారు.

పిఆర్‌టియు జిల్లా ప్రధానకార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు సత్యనారాయణరాజు, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ట్రెజరర్ సి.వి.వి.సత్యన్నారాయణ, జెవివి జిల్లా కార్యదర్శి కేసరి శ్రీనివాసరావు, సిఐటియు నగర అధ్యక్షులు ఎం.వి.రమణ, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ప్రధానకార్యదర్శి కిశోర్‌కుమార్, కెవిపిఎస్ నగర ప్రధానకార్యదర్శి బచ్చుల నాగేశ్వరరావు, పెన్షనర్ల సంఘం నాయకులు సిహెచ్. సత్యనారాయణరాజు, కాకినాడ పౌర సంక్షేమ సంఘం నాయకులు వీరబాబు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.సత్తిరాజు, కృష్ణశ్రీ, విజయజ్యోతి తదితరులు ప్రసంగించారు.

**విజయనగరంలో**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు పోరాటానికి సిద్ధం కావాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి పిలుపునిచ్చారు. జూన్ 9న ఆర్ & బి అతిథి గృహంలో యుటియఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన "విద్యా వికాస ఉద్యమం"పై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రాము అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విజయగౌరి మాట్లాడారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి రెడ్డి శంకరరావు మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు యుటియఫ్ విద్యా వికాస ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. ఏపి ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శి డి.సన్యాసిరాజు, పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వి.రమణమూర్తి, ఏపిటిఎఫ్,ఆర్‌యుపిపి, పిఇటిఏ, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, అంగన్వాడీ వర్కర్సు యూనియన్, కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం, కంప్యూటర్ టీచర్ల సంఘం, ఎయిడెడ్ టీచర్స్ గిల్డు, ప్రధానోపాధ్యాయుల సంఘం, చేతి వృత్తి దార్ల సమన్వయ కమిటీ, ఏపి ప్రజా నాట్య మండలి నాయకులు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు శివవర్మ, సహాధ్యక్షులు జి.నిర్మల తదితరులు మాట్లాడుతూ యుటియఫ్ చేపట్టిన విద్యా వికాస ఉద్యమానికి మద్దతు తెలిపారు.

**కర్నూలు జిల్లా ఆదోనిలో**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతానికి అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య అన్నారు. యుటియఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఆదోనిలో జూన్ 9న విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామశేషయ్య మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు మహానందరెడ్డి, ఎపిటిఎఫ్ నాయకులు రఘురామయ్య, ప్రేమ్‌కుమార్, కేశవయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, విక్రం, డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, సిపిఐ నాయకులు అజయ్‌బాబు, టిడిపి నాయకులు గోపాల్‌రెడ్డి, వైఎస్సార్సీపి నాయకులు ప్రసాదరావు, యుటియఫ్ నాయకులు బసప్ప, భాస్కర్, క్రిష్ణమూర్తి, జంబులింగయ్య, సునీల్‌కుమార్, శేకన్న, శంకరయ్య, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురంలో**

అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌నందు జూన్ 10న యుటియఫ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో "పాఠశాల విద్య-తక్షణ కర్తవ్యం" అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్ర అధ్యక్షత వహించగా, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్‌జిలాన్ రౌండ్‌టేబుల్ సమావేశ ఉద్దేశ్యాన్ని వివరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.విజయభాస్కర్, కోశాధికారి పి.ఈశ్వరయ్య, కార్యదర్శులు ఎం.సుధాకర్, వి.కోటేశ్వరప్ప లతోపాటు మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్.భాస్కర్, ఏపిటిఎఫ్ (257) రామచంద్ర, ఏపిటిఎఫ్ (1938) హరిక్రిష్ణ, వై.ఎస్.ఆర్.టి.ఎఫ్. కులశేఖర్‌రెడ్డి, టిఎన్‌యుఎస్ రామలింగప్ప, హెచ్ఎం అసోసియేషన్ బాలమురళి, బిఇడి అసిస్టెంట్ నారాయణస్వామి, బిసి ఉద్యోగుల సంఘం చంద్రమోహన్, ఎస్ఎఫ్ఐ అంజనేయులు, ఏపిఎస్ఎఫ్ రాఘవేంద్ర, సీనియర్ లెక్చరర్ ఎం.ప్రగతి, రామచంద్రలు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మంలో**

బలమైన ప్రజా ఉద్యమం ద్వారానే ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ సాధ్యమౌతుందనీ, దీనిని రాజకీయ ఎజెండాగా మార్చాలనీ, ఈ ఉద్యమంలో ఉపాధ్యాయ వర్గాలు ముఖ్య పాత్ర పోషించాలని యుటియఫ్ ఖమ్మం జిల్లా కమిటీ జూన్ 4న ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్ధారించింది. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహారావు విద్యారంగంపై చర్చాపత్రం ప్రవేశపెట్టారు. నున్నా నాగేశ్వరరావు (రైతుసంఘం), ఆర్.రవి కుమార్ (ఏపిటిఎఫ్), మాధవరావు (ఎస్‌టియు), పి.లక్ష్మీ నారాయణ (ఏపియుఎస్), డి.రాములు (ఏపిటిఎఫ్-1938), విజయ్‌కృష్ణ (ఏపిపిటిఏ), కె.మనోహర్ (టిఎన్‌యుఎస్), ఎన్.వెంకటేశ్వర్లు (జిటిఏ), మచ్చా వెంకటేశ్వర్లు (వ్యవసాయ కార్మిక సంఘం), బస్కీనాయక్ (గిరిజన సంఘం), ఏ.నాగేశ్వరరావు (జెవివి), పి.ఝాన్సీ (శ్రామిక మహిళ), ఉపేందర్ (ఎస్ఎఫ్ఐ) తదితరులు చర్చలో పాల్గొన్నారు. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.విక్రమ్‌రెడ్డి, కోశాధికారి ఎన్.వీరబాబు పలువురు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

### మణుగూరులో



ఖమ్మం జిల్లా మణుగూరులో జూన్ 23న "విద్యా వికాస ఉద్యమం – పాఠశాల విద్య సమస్యలు" అను అంశంపై ఖమ్మం జిల్లా యుటియఫ్ అధ్యక్షులు జి.రాజశేఖర్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశయిలో సిపిఎం, టిడిపి, సిపిఐ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఎఐవైఎఫ్, సిఐటియు, కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, హెచ్ఎం అసోసియేషన్, ఏపిటిఎఫ్ మరియు పిల్లల వైద్యులు ఎం.బాలక్రిష్ణ, బి.రామక్రిష్ణ తదితర 15 సంఘాల నాయకులు హాజరై యుటియఫ్ జిల్లా నాయకులు బి.రాజు, బి.బాలు, మండల నాయకులు ఎం.ప్రసాద రావు, రాంబాబు, రాజు, రాము, వీరస్వామి, ఇంద్రసేనా రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, సైదారావు, సీతారామయ్య, కిషోరి, స్వరూపరాణి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### హైదరబాద్‌లో

హైదరాబాద్‌లోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం చెన్నుపాటి భవన్ జూన్ 19న ఎయిడెడ్ పాఠశాలల రేషనలైజేషన్ జిఓలు 39,40లపై రౌండ్‌టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎయిడెడ్ పాఠశాలలకు మంగళం పాడేందుకే ఈ జిఓలు ఉపయోగపడతాయని వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిమందికి ప్రమోషన్లు రావచ్చుకాని అత్యధిక పోస్టులు రద్దు కానున్నాయని తెలిపారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎన్.నారాయణ, ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు, ఏపిటిఎఫ్(1938) నాయకులు అశోక్, ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు పి.లక్ష్మయ్య, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రవి, సీనియర్ నాయకులు ఎం.ఏ.కె.దత్తు, హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.వై.కొండలరావు, మేడె దేవదాస్, జిల్లా నాయకులు, పలువురు ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వికారాబాద్‌లో

ఎయిడెడ్ పాఠశాలల పరిరక్షణకై యుటియఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని ధర్మ విద్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు పి.మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ విద్యా రంగాన్ని పరిరక్షించు కునేందుకు రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్ మాట్లాడుతూ, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని అన్నారు. ధర్మ విద్యాలయ బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ ముద్దసుధాకర్, ఆక్టా జోనల్ కార్యదర్శి డాక్టర్ రాజరత్నం, మేరీ ఏ నాట్స్ ప్రిన్సిపాల్ స్వరూపరాణి, ధర్మ విద్యాలయ కరస్పాండెంట్ దీపా భక్తవత్సలం, ఎంవీఎఫ్ ఇన్‌చార్జి బి.శ్రీనివాస్, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వెంకటరత్నం, నవాబుపేట యుటియఫ్ అధ్యక్షుడు ఎం.పవన్‌కుమార్, ప్రేమ్‌కుమార్, ప్రభాకర్, పి.మల్లేశం, సిఐటియు, కేవీపీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మంలో

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓలు 39,40లు ఎయిడెడ్ విద్యా వ్యవస్థకు మరణ శాసనం వంటివని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ రవి అన్నారు. జూన్ 26న ఖమ్మంలో యుటియఫ్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రవి మాట్లాడారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.దుర్గాభవాని, హెచ్ఎం అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి రమేష్‌బాబు, డివిజన్ నాయకులు ఎస్‌విఆర్ పురుషోత్తం, టిఎన్‌యుఎస్ ప్రధానకార్యదర్శి మనోహర్, యుటియఫ్ మాజీ జిల్లా కార్యదర్శి చిట్టెమ్మ, కోశాధికారి ఎన్.వీరబాబు, జిల్లా నాయకులు నర్సింహారావు, ఉద్దండు షరీఫ్, ఎయిడెడ్ ప్రతినిధులు శామ్యూల్, నాగేశ్వరరావు, అనిల్, రేఖారాణి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

### జీపీఎఫ్ అకౌంట్ల ఆన్‌లైన్ కోరుతూ ఖమ్మంలో ధర్నా

ఉపాధ్యాయుల జీపీఎఫ్ అకౌంట్లు ఆన్‌లైన్ చేయాలని, మిస్సింగ్ క్రెడిట్స్ సరిచేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు జూన్ 28న ఖమ్మం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.దుర్గాభవాని మాట్లాడుతూ జీపీఎఫ్ అకౌంట్ల ఆన్‌లైన్, ఇతర పెండింగ్ సమస్యలపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న ఉపాధ్యాయుల వద్దకు జిల్లా పరిషత్ సీఈఓ పులి దేవరాం వచ్చి మాట్లాడుతూ కొంత కాలంగా యుటియఫ్ చేస్తున్న డిమాండ్ మేరకు అకౌంట్ల ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేశామని, పది రోజుల్లో ఉపాధ్యాయుల జీపీఎఫ్ అకౌంట్లు, పొదుపు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని వివరించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.విక్రమ్‌రెడ్డి అధ్యక్షత వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎన్.వీరబాబు, కార్యదర్శులు ఎం.నరసింహారావు, ఎస్.కె.ఉద్దండు షరీఫ్, ఎస్.నాగేశ్వరరావు, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

### జేఎల్ పదోన్నతులకై విజయనగరంలో ధర్నా

స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్‌గా ఉద్యోగోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జులై 3న విజయనగరం కలెక్టరేట్ వద్ద యుటియఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు కె.విజయగౌరి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించకపోవడం తగదని అన్నారు. జూనియర్ లెక్చరర్లతో పాటు ఎంఇఓ, పండితులు, పిఇటిలు అప్‌గ్రేడేషన్ కాకపోవడంతో ఉన్నత పాఠశాలల్లో స్తబ్దత నెలకొందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు డి.రాము అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో జిల్లా గౌరవాధ్యక్షులు అల్లూరి శివ వర్మ, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి, సహాధ్యక్షులు జి.నిర్మల, కోశాధికారి కె.శ్రీనివాసరావు, తదితర యుటియఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యవర్గ సమావేశాలు

**విజయనగరంలో**

జిల్లాలో అన్ని మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఆందోళనలు చేపట్టాలని జిల్లా కార్యవర్గం పిలుపునిచ్చింది. తక్షణమే ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలతోపాటు పాఠశాలల్లో టీచర్ల కొరత, మౌలిక వసతుల కొరత, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని, మున్సిపల్ టీచర్ల పిఎఫ్ నిధులను లెక్కలు తేల్చి, పిఎఫ్ స్లిప్పులు ఇవ్వాలని తదితర స్థానిక సమస్యలపై ఆందోళనలు చేపట్టాలని కార్యవర్గం నిర్ణయించింది.

అన్ని మేనేజ్‌మెంట్ల అధికారులకు మెమోరాండంలు యిచ్చి, జూన్ 3న స్కూల్ అసిస్టెంట్లతో ధర్నా, జూన్ 6న విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నాలు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. జిల్లా అధ్యక్షులు డి.రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, నాయకులు ఎ.శివవర్మ, కె.శ్రీనివాస్, ఎం.కృష్ణారావు, జి.నిర్మల, ఇ.రాములపుడు, వై.స్వామినాయుడు, పి.మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరులో**

విద్యారంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా బ్రాడీపేటలోని యుటియఫ్ కార్యాలయంలో జూన్ 6న యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ వైఖరిపై పోరాటం చేస్తూనే మరోవైపు ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ఉపాధ్యాయులు కృషి చేయాలని లక్ష్మణరావు కోరారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల ముద్రణను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం సరికాదన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.తాండవకృష్ణ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టాన్ని అమలుజేయడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హను మంతరావు, జిల్లా అధ్యక్షుడు జి.ప్రభుదాస్, జిల్లా నాయకులు టి.వినోద, పి.ప్రేమ్‌కుమార్, ఎన్.కుమార్‌రాజా, ఎన్.వెంకటేశ్వర్లు, కె.విజయ భాస్కర్, జి.శివపూర్ణయ్య, ఆదిలక్ష్మి, మస్తానవలి, డేవిడ్‌రాజు, మోహన రావు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కడపలో**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు పూర్వ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాల్సి వుందని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. కడప సిఎస్ఐ పాఠశాలలో జూన్ 16న జిల్లా అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కడప జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయినుంచే తరగతికొక ఉపాధ్యాయుడి ని నియమించాలన్నారు. ప్రభుత్వం బడిఈడు పిల్లలను ఆరేళ్లనుంచి పాఠశాలల్లో చేర్పిస్తున్నారని అదే ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో అయితే మూడేళ్లనుంచి ప్లే స్కూల్ అంటూ నర్సరీ అంటూ విద్యార్థులను చేర్పించు కుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పూర్వ ప్రాథమిక పాఠశాలలు ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. పలు ఉపాధ్యాయ సమస్యలపై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీరాజా, నాయకులు విజయ్‌కుమార్, ఎస్.విసుబ్బరాజు, రమణారెడ్డి, చంద్రశేఖర్, శేషగిరిరావు, మృత్యుంజయరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

**అనంతపురంలో**

అనంతపురం జిల్లా యుటియఫ్ విస్తృత కార్యవర్గ సమావేశము జూన్ 16న అనంతపురం నగరంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలయందు జిల్లా అధ్యక్షుడు కె.నాగేంద్ర అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వమే పనికట్టుకొని నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకుందన్నారు. అందులో భాగంగానే ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను ప్రోత్సహిస్తూ విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చే సిందన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.మహమ్మద్ జిలాన్ సంఘ కర్తవ్యాలు-అమలు గురించి వివరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.విజయభాస్కర్ గత జిల్లా మహాసభ జనవరి నాటి నుండి సంఘ కార్యకలాపాల నివేదికను, కోశాధికారి పి.ఈశ్వరయ్య ఆర్థిక నివేదికను వివరించారు. 40మందిపైగా నివేదికలపై చర్చించారు. భవిష్యత్ కర్తవ్యాలు, క్యాంపెయిన్లు, విద్యా వికాస ఉద్యమంలో భాగంగా 20లోపు విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల సర్వే, ఎస్ఎంసి సభ్యులను కలుపుకొని పాఠశాల పరిరక్షణకు బాధ్యతలు తీసుకున్నారు. జిల్లా పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.కె. నాగేంద్రబాబు మరియు జిల్లా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు 120 మందికిపైగా పాల్గొన్నారు.

**నల్లగొండలో**

యుటియఫ్ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యుటియఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా వికాస ఉద్యమాన్ని విజయవంతం చేయుటకు పాఠశాలల సర్వేను, రౌండ్‌టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వ విద్యా సంబరాల్లో పాల్గొని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎ.నర్సిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పున:ప్రారంభానికి ముందే ఉచిత పాఠ్య పుస్తకాలను, దుస్తులను అందించాలని, సక్సెస్ పాఠశాలల్లోని ఆంగ్ల మాధ్యమముకు ప్రత్యేక నియామకాలు చేపట్టాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.బలరాం, జిల్లా సహాధ్యక్షులు పి.లక్‌పతి నాయక్, జి.ఉషాదేవి, జిల్లా కోశాధికారి ఎడ్ల సైదులు పలువురు జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మంలో**

ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపటం లేదని, సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూపక దుస్తులు అందించాలని యుటియఫ్ ఖమ్మం జిల్లా కార్యవర్గం డిమాండ్ చేసింది. జూన్ 16న ఖమ్మం, భద్రాచలం, సత్తుపల్లి, కొత్తగూడెం పట్టణాలలో జిల్లా ప్రాంతీయ కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఖమ్మంలో రాష్ట్ర కార్యదర్శి నరసింహా రావు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అపరిష్కృతంగా ఉన్న ఉ

పాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా వాటిలో సరైన వసతులు, ఉపాధ్యాయ స్థానాల భర్తీ, వెంటాడుతున్న ఇతర సమస్యలను పరిష్కరించకుండా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. సమావేశానికి జిల్లా సహాధ్యక్షులు రాందాసు అధ్యక్షత వహించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రమ్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పలు తీర్మానాలపై కార్యవర్గం ఆమోదం తెలిపింది. జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు, రమాదేవి, బ్రహ్మారెడ్డి, రాంబాబు, ఉద్దండు పాల్గొన్నారు.

**భద్రాచలంలో** ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జి.రాజశేఖర్ మాట్లాడారు. జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తీర్మానించారు. సంఘం జిల్లా కార్యదర్శులు పి.కృష్ణయ్య, రాజు, వెంకటేశ్వర్లు, అనసూయ, సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ, చలం తదితరులు పాల్గొన్నారు.

**కొత్తగూడెంలో** జిల్లా కార్యదర్శి జి.వి.నాగమల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కోశాధికారి ఎన్.వీరబాబు మాట్లాడారు. జిల్లా కార్యదర్శి ఎస్.కె.మహబూబ్ అలీ, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలోని** జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్. దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయులు పోరాడాలని, అదే సమయంలో వారు తమ పనితీరు మెరుగుపర్చుకుని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

**సత్తుపల్లిలో గెట్ టు గెదర్ :**

యుటియఫ్ సత్తుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో జూన్ 20న "గెట్ టు గెదర్" మరియు మండల కార్యవర్గ సమావేశం చెరుకు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. బదిలీలపై వచ్చిన వెళ్ళిన వారికి స్వాగత, వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. 60మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యారంగ పరిణామాలు, విద్యా వికాస ఉద్యమం ఆవశ్యకత గూర్చి వివరించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు, నాయకులు సిసి వెంకటేశ్వర్లు మండల నాయకులు పి.నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, టి.రత్న సుశీలా రాణి, బాల నాగేశ్వరరావు, మధు, అశోక్, విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మురళీమోహన్, కేశవరెడ్డి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలులో**

విద్యా వికాస ఉద్యమాన్ని విజయవంతం చేసి మన బడులను మనము కాపాడుకునేందుకు సమాయత్తం అవ్వాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నరసింహుడు పిలుపునిచ్చారు. యుటియఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు డి.రామశేషయ్య అధ్యక్షతన జూన్ 16న కర్నూలు కార్మిక కర్షక భవన్‌నందు నిర్వహించిన యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఎన్.నరసింహుడు ప్రారంభించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి కె.సురేష్‌కుమార్ కార్యకలాపాల నివేదికను, భవిష్యత్ కార్యాచరణను ప్రతి పాదించారు. మండలాల ప్రతినిధులు చర్చలో పాల్గొని నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. వివిధ సమస్యలు పరిష్కరించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వై.మనోహర్, జిల్లా కోశాధికారి జె.సుధాకర్, జిల్లా కార్యదర్శులు బి.ప్రతాప్, ఎస్ఎం జయరాజు, ఆర్. ప్రసాద్‌బాబు, ఎం.నాగరాజు, ఎన్.ఎస్.బాబు, బి.పి.వెంకటేశ్వరరెడ్డి, జి.సర్వేశ్వరరెడ్డి, బి.వై.సుబ్బరాయుడు, ఎ.ఎండి. రఫిక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.మాణిక్యంశెట్టి, జిల్లా కార్యవర్గ సభ్యులు రంగమ్మ, శోభా విలియమ్స్, సీత తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్‌లో**

రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డిఎస్‌సి-2013ని ప్రకటించి ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. జూన్ 16న మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జిల్లా విస్తృత కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.కిష్టయ్య ప్రసంగిస్తూ ప్రభుత్వం వెంటనే పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందించాలని, మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు కె.జంగయ్య సమావేశానికి అధ్యక్షత వహించగా ప్రధానకార్యదర్శి ఎం.వెంకటప్ప నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా గౌరవాధ్యక్షులు రవిప్రసాద్‌గౌడ్, కోశాధికారి ఎన్.వెంకటేష్, సహాధ్యక్షులు సీత్యానాయక్, హేమలత, కార్యదర్శులు చందూనాయక్, ఉమాదేవి, తిప్పన్న, నర్సింహులు, గోపాలు, నాగేంద్రం, కె.రవికుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మెదక్‌లో**

మెదక్ జిల్లా యుటియఫ్ కార్యవర్గ సమావేశం జూన్ 8న సంగారెడ్డిలో నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, ఇతర సామాజిక సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులతో విద్యా వికాస వేదికలను ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఉద్యమాలు చేపట్టాలన్నారు. పలు తీర్మానాలను సమావేశం ఆమోదించింది. జిల్లా ప్రధానకార్యదర్శి బి.సాయిలు కార్యకలాపాల నివేదికను, భవిష్యత్ కర్తవ్యాలు, ప్రణాళికను ప్రవేశ పెట్టారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు వి.సత్యనారాయణ, సహాధ్యక్షులు అశోక్, కోశాధికారి శ్రీనివాసరావు, కార్యదర్శులు చంద్రారెడ్డి, పద్మారావు, ఏశప్ప, యాదగిరి, జ్ఞానమంజరి, సువర్ణ, కిషన్, సాయితేజ, సుధాకర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

**రంగారెడ్డిలో**

యుటియఫ్ రంగారెడ్డి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జూన్ 8న హైదరాబాద్ దోమల్‌గూడలోని యుటియఫ్ రాష్ట్ర కార్యాలయంలో పి.మాణిక్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వ నిర్లప్తత, నిర్లక్ష్య ధోరణి మారినట్లైతే మరిన్ని మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.ఆంజనేయులు నివేదిక ప్రవేశపెట్టగా, గౌరవాధ్యక్షులు ఆర్.నర్సింహ్మాచారి, సహాధ్యక్షులు ఎస్.రాజశేఖర్, కోశాధికారి ఇ.గాలయ్య, కార్యదర్శులు ఎం.శ్రీధర్, ఎం.విజయలక్ష్మి, పి.రమేశ్‌కుమార్, సిహెచ్.వెంకటరత్నం, బి.రాములయ్య, వి.బాలకోటి, పి.మల్లేశ్, ఎస్.జగన్నాథ్, మహిపాల్ రెడ్డి, సుందరయ్యతో పాటు అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ఎస్ఆర్ పోలిశెట్టి టీచర్స్ హోమ్ ప్రారంభం




పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో నిర్మించిన డివిజన్ స్థాయి యుటియఫ్ నూతన భవనం ఎస్ఆర్ పోలిశెట్టి టీచర్స్ హోంను జూన్ 30న రాష్ట్ర సీనియర్ నాయకులు సిహెచ్.సుభాష్‌చంద్రబోస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా నరసాపురం రెవెన్యూ డివిజినల్ అధికారి జె.వసంతరావు జాతీయ జెండాను ఆవిష్కరించగా, యుటియఫ్ సీనియర్ నాయకులు శ్రీరామమూర్తి యుటియఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. పై అంతస్తులోని సమావేశపు మందిరాన్ని పూర్వపు శాసనమండలి సభ్యులు కె.జార్జివిక్టర్ ప్రారంభించారు. అనంతరము జరిగిన సమావేశమునకు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.సాల్మీ అధ్యక్షత వహించగా, ఆర్‌డిఓ మాట్లాడుతూ యుటియఫ్ కృషిని అభినందించి, ఈ భవనాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగము చేసుకోవాలని ఆకాంక్షించారు. వలవల శ్రీరామమూర్తి యుటియఫ్ చేస్తున్న కృషి త్యాగధనుల జీవిత విశేషాలను ప్రస్తావించారు. జిల్లా సీనియర్ నాయకులు పి.సోమరాజు, పి.కృష్ణమూర్తిలు ఎస్ఆర్ పోలిశెట్టితో తమ అనుభవాలను వివరించారు. సుభాష్‌చంద్రబోస్ ప్రసంగిస్తూ 10వ పీఆర్‌సీ ఆవశ్యకతను, ఉపాధ్యాయుల కర్తవ్యాలను భవిష్యత్ ప్రణాళికలను గురించి ప్రసంగించారు. భవన నిర్మాణ కమిటీ కన్వీనర్ కె.నందికేశవరావు నివేదికను సమర్పించినారు. స్థానిక శాసన సభ్యులు కొత్తపల్లి సుబ్బారాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యుటియఫ్ సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘం అని శ్లాఘించారు. నూతన భవనంలో గ్రంథాలయ నిర్వహణకు లక్ష రూపాయలు విరాళంగా యిస్తున్నట్లు ప్రకటించారు. మాజీ శాసన సభ్యులు కె.జానకీరామ్ యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్, నాయకులు జయప్రభ, జగన్మోహన్, ఎంఎన్ఆర్‌కె ప్రసాద్, పి.వి.నరసింహరావు, కనకదుర్గ, ఏ.కె.వి.రామ భద్రం, ఎస్ఎస్‌వి అవధాని మరియు అధిక సంఖ్యలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిఎస్‌సి-2012 టీచర్ల జీతాల కోసం బయ్యారంలో ధర్నా



ఖమ్మం జిల్లా బయ్యారం మండలానికి డిఎస్‌సి-2012 ద్వారా వచ్చిన 10మంది ఎస్‌జిటి ఉపాధ్యాయులకు గత 3 నెలలుగా జీతాలు చెల్లించనందుకు నిరసనగా యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో జూన్ 26న ఎంఆర్‌సి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. యుటియఫ్ మండల అధ్యక్షులు బాణోత్ రాజు అధ్యక్షతన వహించగా, జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ బయ్యారం ఎంఇఓ ఉపాధ్యాయుల సమస్యల పట్ల వ్యహరిస్తున్న తీరు సరిచేసుకోవాలని, గిరిజన ఉపాధ్యాయులు మూడున్నర నెలలుగా జీతాలు లేకుండా ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. ధర్నాతో దిగివచ్చిన ఎంఇఓ ధర్నా శిబిరానికి వచ్చి 3 మండలాల బాధ్యతలతో పనిభారం వల్ల ఆలస్యమైందని వివరణ యిచ్చారు. తక్షణమే 4 నెలల వేతనాలు చెల్లించడానికి అంగీకరించారు. ఆ మేరకు మరుసటి రోజే బిల్లులు ఎస్‌టిఓకు పంపించారు.

## విజయనగరంలో గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులంతా కృషి చేయాలని విజయనగరం జిల్లా యుటియఫ్ కమిటీ పిలుపునిచ్చింది. యుటియఫ్ ప్రచురించిన ప్రభుత్వ పాఠశాలలు - విద్యా వికాస ఉద్యమం గోడ పత్రికను రాష్ట్ర ప్రాథమిక విద్యాశాఖ ఆర్జెడీ భార్గవ్, డిఇఓ జి.కృష్ణారావు, ఆర్వీఎం పీఓ కె.వెంకటరమణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ, అధ్యక్షులు డి.రాము, ప్రధాన కార్యదర్శి కె.శేషగిరి, నాయకులు రమేష్ పట్నాయక్, జి.నిర్మల, కె.శ్రీనివాస రావు, తిరుపతినాయుడు, సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో ప్రభుత్వ విద్యపై ప్రచారం

ప్రభుత్వ విద్యను కాపాడుకునేందుకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి.రామశేషయ్య కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యా వికాస ఉద్యంలో భాగంగా జూన్ 11న ఆదోని పట్టణంలోని శ్రీరామ్‌నగర్, అరం జ్యోతి నగర్, ప్రశాంత్‌నగర్, బార్‌పేట, పింజరిగేరి తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామశేషయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకులు సునీల్‌రాజ్ కుమార్, బసప్ప, భాస్కర్, రమణ, వలిబాషా, రహెమాన్, జంబులింగయ్య, నజీర్ అహ్మద్, శేకన్న, అమానుల్లా, మహేంద్రరెడ్డి, జియావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంబరాలు

### తూ॥గో॥ జిల్లా సామర్లకోటలో



తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో ఎస్ఎఫ్ఐ, యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీనగర్‌లోని గాంధీబొమ్మ వద్ద యుటియఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పి.గిరిధర్ గోపాలరావు అధ్యక్షతను ఏర్పాటు చేసిన ఈ జాతాను ఎంఇఓ ఐ.వెంకటరావు, ప్రారంభించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి బి.అనంతరావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వర్రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### పెద్దాపురంలో




ప్రభుత్వ విద్యా రంగాన్ని రక్షిద్దామని యటియఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు జి.ప్రభాకర వర్మ అన్నారు. పెద్దాపురం మండలం కట్టమూరు, ఆనూరు గ్రామాల్లో యుటియప్, జెవీవీ ఆధ్వర్యంలో విద్యా వికాస ఉద్యమం జాతా నిర్వహించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, ఎంఇఓ పి.సూర్యకళ, సాంఘిక సంక్షేమశాఖ సహాయ అధికారి యు.చెన్నయ్య, వి.శంకర నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ జాతా మండలంలోని కట్టమూరు, జె.తిమ్మాపురం, ఆనూరు, కొండపల్లి, వాలుతిమ్మాపురం మీదుగా పెద్దాపురం పట్టణానికి చేరింది.

### జగ్గంపేటలో

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటలో ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకుందాం – విద్యారంగాన్ని కాపాడుకుందాం! అంటూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. జె.వి.వి. జిల్లా కార్యదర్శి జిఎస్‌హెచ్‌పి వర్మ మరియు యుటియఫ్ కుటుంబ సంక్షేమ కార్యదర్శి ఎం.వి.వి.సాయిరాం ఆర్థిక సహాయంతో రూపొందించిన కరపత్రము జిల్లా ఏఎంఓ ఏసుదాసు మరియు ఎండిఓ కిషోర్ కుమార్ విడుదల చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్.వి.రమణ, యుటియఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు టి.సూర్యనారాయణ, ఎం.మల్లేశ్వరరావు, జెవివి అధ్యక్షులు శ్రీహరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అచ్యుతాపురంలో



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) ఆధ్వర్యంలో విద్యావికాస ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు సంఘం విశాఖపట్నం జిల్లా సహాధ్యక్షుడు కె.గంగాధర్ తెలిపారు. యుటియప్ అచ్యుతాపురం మండలం కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటా తిరిగి 14 ఏళ్లలోపు వయసున్న పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడంతో పాటు విద్యార్థులను ప్రవేటు పాఠశాలలకు పంపించడానికి గల కారణాలపై సర్వే చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.రవికుమార్, ఎండీ జాకీర్ అలీ, జె.ప్రసాదరావు, ఎస్.పద్మ, నూకరాజులు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా కర్లపాలెంలో



ప్రభుత్వ పాఠశాలలు పరిరక్షణే కర్తవ్యంగా గుంటూరు జిల్లా యుటియఫ్ కర్లపాలెం మండల శాఖ జూన్ 6 నుండి కర్లపాలెం మండలం లోని గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి ఆర్.శోభాచంద్ జెండా ఊపి ప్రారంభించారు. యుటియఫ్ అధ్యక్షుడు వై.భూపతిరావు, ప్రధాన కార్యదర్శి జి.రవికాంత్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ఆర్.రమేష్‌ల నాయకత్వంలో కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోలు పెంచుటకు ఈ కార్యక్రమం బాగా ఉపయోగపడింది.

**ఐరాలలో**



యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు "విద్యావికాస ఉద్యమం"లో భాగంగా గత విద్యా సంవత్సరంలో పిల్లలు లేరని మూసి వేయబడిన పాఠశాలలపై ఐరాల మండల యుటియఫ్ శాఖ జిల్లా కార్యదర్శి ఎం.సోమేశేఖర్‌నాయుడు మరియు ఎంఇఓ జి.రామచంద్రానాయుడు ఆధ్వర్యంలో ఎంపిపిఎస్ అక్కంచెరువు పల్లెలో ఇంటి ఇంటికి వెళ్లి సర్వేచేసి బడి ఈడూపిల్లలను 21మందిని గుర్తించి పాఠశాలను పునరుద్దరించడానికి తగు ఏర్పాట్లు చేయగలనని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పి.కన్నయ్యనాయుడు ప్రధాన కార్యదర్శి మోహన్.రాష్ట్ర కౌన్సిలర్ ఏకాంబరం, కార్యదర్శులు, రామచంద్రనాయుడు, ఎల్.సుబ్రమణ్యం, రమేష్ నాయుడు, జగన్నాధం నాయుడు, బాబు, దారస్వామి సి.ఆర్.పి. మహేష్, మహిళా కార్యకర్తలు లక్ష్మీదేవి, పి.ఆర్ హేమలత, అంగన్‌వాడీ టీచరు లక్ష్మమ్మ గ్రామస్థులు చెంగలర్రావు నాయుడు, రామానాయుడు తదితరులు సర్వేలో పాల్గొన్నారు.

## విద్య ద్వారానే బాలికా సాధికారత



విద్య ద్వారానే బాలికా సాధికారత, బాలల హక్కులు కాపాడ బడతాయని, బాల, బాలికలకు నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి చావ దుర్గాభవాని అన్నారు. ఖమ్మం జిల్లా సింగరేణి మండంలోని గేట్ కారేపల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో జూన్ 15న విద్యా పక్షోత్సవాలలో భాగంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు అధ్యక్షత వహించిన సెమినార్‌లో దుర్గాభవాని ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడుతూ విద్య ద్వారా విద్యార్థులలో విజ్ఞానం, ఆత్మ విశ్వాసం పెంపొందాలని, ప్రతికూల పరిస్థితులను సైతం తట్టుకొని సామాజిక అభివృద్ధికి కృషి చేయగల వ్యక్తిత్వం అభివృద్ధి చెందాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైై సహాయ గిరిజన సంక్షేమ అధికారి రామ్మూర్తి సందేశం ఇచ్చారు. 640మంది విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చివరగా విద్యార్థినులు దుర్గాభవానిని సన్మానించారు.

**మణుగూరులో**

ప్రభుత్వం జూన్ 1 నుండి ప్రకటించిన విద్యా సంబరాల్లో యుటియఫ్ మణుగూరు మండల శాఖ రెండు గ్రామాల్లోని విద్యార్థులను పాఠశాలల్లో నమోదు చేయించారు. జూన్ 1న అన్నారం ప్రాథమిక పాఠశాలను జూన్ 6న చెరువు ముందు సింగారం ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఆ గ్రామంలో ఉన్న 5 సంవత్సరాలు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు ప్రసాదరావు, రాంబాబు, సీతారామయ్య, హతిరామ్, బాలోజి, సైదా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీశ్వరరెడ్డి, కిషోరి, ఉ పాధ్యాయులు రామక్రిష్ణ, అంజలిదేవి, శారద మరియు ఇంద్రసేనా రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూలు ప్రకారం ప్రమోషన్స్ ఇవ్వాలి




ఉపాధ్యాయుల నెలవారీ ప్రమోషన్స్ షెడ్యూల్ ప్రకటించిన డిఇఓ అకస్మాత్తుగా వాయిదా వేస్తూ పత్రికా ప్రకటన చేయడాన్ని నిరసిస్తూ యుటియఫ్ నల్లగొండ జిల్లాశాఖ జూన్ 28న డిఇఓ కార్యాలయం ముందు "నిరసన ప్రదర్శన" నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.రాములు మాట్లాడుతూ ప్రమోషన్ల షెడ్యూల్ ప్రకటించి, సీనియార్టీ జాబితాలను ప్రకటించి, అభ్యంతరాలను స్వీకరించి అకస్మాత్తుగా వాయిదా వేయడం ఎవరి ప్రయోజనాల కోసమో డిఇఓ తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్స్ ఇవ్వకపోవడం వలన అర్హతగల ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్ట్ బోధించే టీచర్లు లేక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వెంటనే ప్రమోషన్స్ ఇవ్వాలని రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యం.రాజశేఖరరెడ్డి, సహాధ్యక్షులు పి.లక్‌పతినాయక్, కోశాధికారి వై.సైదులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలె వెంకటయ్య, పలువురు జిల్లా కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాల అభినందన సభలు

**కాకినాడలో**

2013 సంవత్సరం మార్చి నెలలో జరిగిన ఎస్ఎస్‌సి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల అభినందన సభ యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లాశాఖ ఆధ్వర్యంలో పి.ఆర్.డిగ్రీ కాలేజీ, కాకినాడలో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాల విద్యారంగం తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్నదని, దానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణ మన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా కార్పొరేట్ పాఠశాలల మాయాజాలంలో పడ్తున్నారన్నారు.

జిల్లా పరిషత్ అభివృద్ధి అధికారి కె.జయరాజ్ మాట్లాడుతూ నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయుల కృషి అభినంద నీయమన్నారు. కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారి జి.జవహర్‌లాల్ మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించిన పాఠశాలలను అభినందించే పని చేస్తున్న యుటియఫ్ సంఘాన్ని అభినందించారు. జిల్లా పరిషత్ విద్యాశాఖాధికారి కె.నరసింహారెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ చేపట్టిన కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలకు మంచి ఉత్తేజాన్ని ఇచ్చేదన్నారు. యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు చేస్తున్న కృషిని వివరించారు. తరువాత ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో జిపిఏ 10 పాయింట్లు సాధించిన 24మంది విద్యార్థులకు మెమెంటో, ప్రశంసా పత్రంతో బాటు రూ.2000/- చొప్పున నగదు బహుమతి చెల్లించారు. 100% శాతం ఫలితాలు సాధించిన 155 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బందిని శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలలనుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు 500మంది హాజరయ్యారు.

**మొగల్తూరులో**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో 10వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం సాధించిన 4 జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అభినందన, అత్యున్నత గ్రేడులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. జూన్ 20న మొగల్తూరు మండల యుటియఫ్ కార్యాలయమునందు అధ్యక్షులు వై.ధర్మారావు అధ్యక్షతన నిర్వహించిన అభినందన సమావేశం లో ముఖ్య అతిథులుగా జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎస్.శ్రీకాంత్ పాల్గొని ప్రసంగిస్తూ ప్రభుత్వ విద్యారంగంలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చే బోధన జరుగుతున్నందునే ఈనాడు 10వ తరగతి పరీక్షలలో అత్యున్నత గ్రేడులు సాధించినారని, ఈ ఫలితాలే కార్పోరేట్ రంగానికి చెంపపెట్టు అన్నారు. ఎంఇఓ సిహెచ్.ప్రభాకరరావు, జిల్లా కార్యదర్శి ఎంఎస్ఆర్‌కె ప్రసాద్, సీనియర్ నాయకులు పొదిల కృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శి కె.బ్రహ్మయ్య తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. తదుపరి 10వ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం సాధించిన 4 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఘనంగా శాలువాలతో, మెమొంటోలతో సత్కరించారు. మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతులు, మెమొంటోలు యిచ్చి తల్లిదండ్రులతో కలిపి సత్కరించారు.

**కనిగిరిలో**

ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతీయ మండల శాఖలు కనిగిరి, పామురు, పి.సి.పల్లె, వెలిగండ్ల, సిఎస్ పురం మండల శాఖల ఆధ్వర్యంలో 100% ఫలితాలు సాధించిన, జిపిఏ 10/10 సాధించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనసభ కనిగిరి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన మే 25న నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విఠపు బాలసుబ్రహ్మణ్యం హాజరై ఈ ప్రాంత కార్యకర్తలు ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అభినందించారు. గ్రామీణ ప్రాంతాలలో 3 పాఠశాలల విద్యార్థులు 10/10 జిపిఏ సాధించడము ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకాన్ని పెంచుతుందన్నారు. విశిష్ఠ అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ 100% ఫలితాలు సాధించిన పాఠశాలలకు తన నిధుల నుండి ఒక్కొక్క పాఠశాలకు లక్ష రూపాయలు గ్రాంటు మంజూరు చేస్తానని పాఠశాల అభివృద్ధికి వినియోగంచుకోవచ్చని హామీ ఇచ్చారు. ఇంకను డిప్యూటి విద్యాశాఖాధికారి షేక్ చంద్ బేగం, 6 మండలాల విద్యాశాఖాధికారు లు, ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కె.క్రిష్ణమూర్తి, వి.మాలకొండారెడ్డి, ఎన్.రామచంద్రా రెడ్డి, జిల్లా కార్యదర్శి ముక్కు తిరుపతిరెడ్డి, ఎ.రామిరెడ్డి మరియు 6 మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాయుడు పేటలో**

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా నాయుడు పేటలో జూన్ 27న టి.గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన మండల విద్యా వికాస ఉద్యమం ద్వారా జరిగిన ప్రగతి విశ్లేషణ మరియు ఎస్ఎస్‌సి 2013 విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యా వికాస ఉద్యమం ఆవశ్యకతను, ప్రభుత్వ పాఠశాలల్లోని ఎస్ఎస్‌సి విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేయడం ద్వారా వచ్చే ఫలితాలు గురించి చెప్పారు. మౌలిక సౌకర్యాల కల్పనకు ఎమ్మెల్సీ కోటాలో వచ్చే నిధులను పూర్తిగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు పి.బాబురెడ్డి మాట్లాడుతూ డేంజర్ జోన్‌లో వున్న 30,20మంది విద్యార్థులున్న పాఠశాలలను మనము కాపాడుకోకపోతే ప్రాథమిక పాఠశాలలే కాక భవిష్యత్‌లో ఉన్నత పాఠశాలలు సైతం మూత పడే ప్రమాదం వున్నదని, కావున ఉపాధ్యాయులు సమాజంతో మమేకమై పనిచేయాలని కోరారు. స్థానిక ఎంఇఓ ఏ.ఎం.అజేయ్‌కుమార్, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు మునిరత్నం, అన్నామణి, భారతి, రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షులు కె.బాపూజి, హెడ్‌మాస్టర్‌లు వేమా సుధాకర్, భూపయ్య, యుటియఫ్ సీనియర్ నాయకులు వై.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు పి.ప్రసాద్, పి.చిరంజీవి, సహాధ్యక్షులు ఎన్.రమేష్‌బాబు, వై.స్వరూపకుమారి తదితర నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో**

ఎస్ఎస్‌సి-2013 సం॥లో రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్, శంశాబాద్ మండలాల పాఠశాలల్లో ప్రతిభ కనబరచిన ఉపాధ్యాయుల, విద్యార్థుల అభినందన సభ జులై 2న శంశాబాద్‌లో యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి ఇమాన్యుయెల్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ డా॥కె.నాగేశ్వర్

మాట్లాడుతూ చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యుటియఫ్‌ను అభినందించారు. విద్యారంగ ప్రాముఖ్యతను వివరిస్తూ చదువుకోవటం ద్వారానే లక్ష్యానికి చేరుకొంటామని అందుకు బాగ కష్టపడి చదువుకోవాలన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, డిఇఓ సోమిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను, విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.మాణిక్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి ఎం.ఆంజనేయులు, ఎంపిడిఓ, జిఎంఆర్ అవినాశ్, రాజేంద్రనగర్, శంశాబాద్ ఎంఇఓలు భూపతిరావు, నర్సింహారావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శులు టెలీశ్వరయ్య, విజయలక్ష్మి, శ్రీధర్, శంశాబాద్, రాజేంద్రనగర్ మండల శాఖల బాధ్యులు, గోపాల్, రవి, భూపాల్‌రెడ్డి, రాములు, గౌరయ్య, నర్సింహులతో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రకాశం జిల్లాలో ప్రారంభమైన క్యాంపెయిన్లు

ప్రకాశం జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశము జూన్ 7వ తేదీన జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మీగడ వెంకటేశ్వరరెడ్డి రాష్ట్ర కర్తవ్యాలు వివరించారు. రాష్ట్ర శాఖ యిచ్చిన సభ్యత్వ కోటాను అధిగమించాలని ప్రతి సభ్యుని దగ్గర సంఘ అవసరాల కొరకు జనరల్ ఫండ్ వసూలు చేయాలని ప్రతిపాదించగా ఆఫీసు బేరర్లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. రాష్ట్ర సీనియర్ నాయకులు పూర్వ ఎమ్మెల్సీ డి.రామిరెడ్డి హాజరై రాష్ట్ర కర్తవ్యాలను అమలు జరపాలని, సంఘ అవసరాల నిమిత్తం తగిన మొత్తములో నిధులు సమీకరించుకోవాలని, బాధ్యతగా ఖర్చు పెట్టాలని చెప్పారు.

జిల్లా కార్యవర్గ సమావేశం జూన్ 8వ తేదీన జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరావు, రిపోర్టు అనంతరము రాష్ట్ర కర్తవ్యాలు, క్యాంపెయిన్‌లపై చర్చ జరిగింది. క్యాంపెయిన్లు జయప్రదము కావాలంటే ముందుగా మండల కార్యవర్గ సమావేశాలు తప్పనిసరిగా జరగాలని, కార్యకర్తలను ఉత్తేజపరిచి ఒక ప్రణాళిక ప్రకారము క్యాంపెయిన్‌లు ప్రారంభించి జూన్ 30నాటికి 56 మండలాలు 3 పట్టణ శాఖలు పూర్తి చేయాలని కార్యవర్గం ఏకగ్రీవంగా నిర్ణయించి అందుకు జిల్లా కార్యదర్శులను బాధ్యులుగా నిర్ణయించారు. అందులో భాగంగా మొదటగా కనిగిరి ప్రాంతములోని పిసి పల్లె, వెలిగండ్ల, పామూరు మండల శాఖలు 14వ తేదీ నుండి పూర్వ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు వి.మాలకొండారెడ్డి, జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, ఎం.రాజు ఆధ్వర్యములోను, జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, ఎస్. కొండారెడ్డి ఆధ్వర్యంలో పొదిలి, కె.కె.మిట్ల ప్రాంతంలో క్యాంపెయిన్ ప్రారంభించి పూర్తి చేశారు. జూన్ 25వ తేదీ నాటికి 35 మండలాలలో 5500 సభ్యత్వం పూర్తి చేశారు. మిగిలిన 24 మండలాలలో 30వ తేదీ నాటికి కోటాలు పూర్తి చేస్తామని మండల బాధ్యులు, జిల్లా కార్యదర్శులు హామీ యిచ్చారు.

### సూళ్ళూరుపేటలో ఎస్ఎస్‌సి విద్యార్థుల అభినందన సభ

ఉపాధ్యాయులంతా కలిసి ప్రజల సహకారంతో ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకుందామని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు పి. బాబురెడ్డి పిలుపునిచ్చారు. విద్యా వికాస వేదిక ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేటలో జరిగిన సభలో సూళ్ళూరుపేట మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతిలో టాపర్స్‌గా నిలిచిన బాలబాలికలను మెమెంటోలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బాబురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాజశేఖర్, సూళ్ళూరుపేట మండల అధ్యక్షులు బి. సుబ్రహ్మణ్యం, ప్రధానకార్యదర్శి రవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



### పి.సత్యనారాయణ మృతికి సంతాపం

నల్లగొండ జిల్లా యుటియఫ్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు, జిల్లా వ్యవస్థాపక ప్రధానకార్యదర్శి మరియు రాష్ట్ర కార్యదర్శిగా ఉద్యమ ప్రథమార్థంలో పనిచేసిన పసుపులేటి సత్యనారాయణ(73) అనారోగ్యంతో జులై 7న నల్లగొండ జిల్లా సూర్యాపేట పట్టణములో తన స్వగృహములో మరణించారు. యుటియఫ్ రాష్ట్ర కమిటీ ఆయన మరణానికి సంతాపాన్ని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపింది.



### ధన్యజీవి వడ్డేరం వెంకటేశ్వర్లు

గుంటూరు జిల్లా, పాత సత్తెనపల్లి తాలూకాలో పెద్దకూరపాడు మండలం సనిగళ్లపాడు గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి, హైయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయ వృత్తిలో వుండి. ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌లోను ఆతరువాత యేర్పడిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఎ.పి.యు.టి.యఫ్)లోను ముఖ్య కార్యకర్తగా యుటియఫ్ వ్యాప్తికి అవిరళ కృషి చేసిన, గుంటూరు జిల్లాలో పాతతరానికి చెందిన **వడ్డేరం వెంకటేశ్వర్లు** (79సం॥) ఏప్రియల్ 6వ తేదీన సనిగెళ్లపాడు నందు అనారోగ్యంతో మృతి చెందారు. వెంకటేశ్వర్లు మరణవార్త తెలియగానే యుటియఫ్ సీనియర్ నాయకులు యం.రామన్న, జి.కోటేశ్వరరావు, ఎం.వీరయ్య, ఎం.వెంకట రత్నం, పెదకూరుపాడు మాజీ సర్పంచ్ నాదెండ్ల అప్పారావు పౌల్‌రాజు, వగైరా ప్రజాప్రతినిధులు మరియు, సత్తెనపల్లి డివిజన్ సిపిఎం పార్టీ కార్యదర్శి గద్దె చలమయ్య, సిఐటియు అధ్యక్షురాలు జి.నాగమల్లేశ్వరి తదితర కార్యకర్తలు, వడ్డేరం బంధువులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు వడ్డేరం మృతదేహాన్ని దర్శించి పూలమాల ఉంచి జోహారులర్పించారు. ఏప్రిల్ 7వ తేదీన అంతిమ యాత్ర నిర్వహించి దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఏప్రిల్20న సనిగెళ్ళపాడులో వడ్డేరం సంస్మరణసభ నిర్వహించారు. యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం.రాయన్న అధ్యక్షత వహించగా, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, విశ్వనాథం, కోటీశ్వరరావు, మురహరిరావు తదితర బంధు, మిత్రులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ సామాజిక స్పృహతో ఉపాధ్యాయులకు, సమాజానికి సేవలందించిన ధన్యజీవి వెంకయ్య పంతులు అని ఘనంగా నివాళు లర్పించారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**01.01.2013 నుండి 54.784% కరువుభత్యం (డిఏ) మంజూరు చేసిన ఉత్తర్వులు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

ALLOWANCES – Dearness Allowance – Dearness Allowance to the State Government Employees from **1st January 2013** – Sanctioned – Orders – Issued.

**FINANCE (PC-I) DEPARTMENT**

**G.O.Ms.No. 136** **Dated: 11.06.2013**

**Read the following:**

1. G.O.(P).No.588, Finance (PC-I) Deptt, dated 7-8-2004.
2. G.O.(P).No.4, Finance (PC-I) Deptt, dated 10-1-2005.
3. G.O.(P).No.161, Finance (PC-I) Deptt, dated 22-6-2005.
4. G.O.(P).No.213, Finance (PC-I) Deptt, dated 27-8-2005.
5. G.O.(P).No.214, Finance (P.C.I) Deptt, dated 30-8-2005.
6. G.O.(P).No.112, Finance (P.C.I) Deptt, dt 05-05-2006.
7. G.O.(P).No.117, Finance (P.C.I) Deptt, dt 08-05-2006.
8. G.O.(P).No.139, Finance (P.C.I) Deptt, dt 05-06-2006.
9. G.O.(P).No.19, Finance (P.C.I) Deptt, dated 02-02-2007.
10. G.O.(P).No.133, Finance (P.C.I) Deptt, dated 12-06-007.
11. G.O.(P).No.255, Finance (P.C.I) Deptt, dt 17-10-2007.
12. G.O.(P).No.100, Finance (P.C.I) Deptt, dt. 09-04-2008.
13. G.O.(P).No.372, Finance (P.C.I) Deptt, dt. 13-11-2008.
14. G.O.(P).No.104, Finance (P.C.I) Deptt, dt. 31-03-2009.
15. G.O.Ms.No.265, Finance (PC.I) Deptt, dated 26.10.2009.
16. G.O.Ms.No.9, Finance (PC-I) Deptt, dated: 18.01.2010
17. G.O.Ms.No.63, Finance (PC.I) Deptt, dated: 09.03.2010.
18. G.O.Ms.No.248, Fin. (PC-I) Deptt, dated: 07.07.2010.
19. G.O.Ms.No.352, Fin. (PC-I) Deptt, dated: 06.12.2010.
20. G.O.Ms.No.104, Fin. (PC-I) Deptt, dated: 30.05.2011.
21. G.O.Ms.No. 25, Finance (PC-I) Deptt, dated: 02.02.2012.
22. G.O.Ms.No. 178, Fin. (PC-I) Deptt, dated: 04.07.2012.
23. G.O.Ms.No. 250, Fin. (Pension- I) Deptt, dt: 06.09.2012
24. G.O.Ms.No. 297, Finance (PC.I) Deptt, dt: 14.11.2012

*****

**O R D E R:**

Government hereby order the revision of Dearness Allowance (DA) sanctioned in the G.O. 24th read above to the State Government employees in the Andhra Pradesh Revised Pay Scales 2010 from **47.936%** of the basic pay to **54.784%** of basic pay from **1st January, 2013.**

**2. The Dearness Allowance sanctioned in the above para shall also be payable to:**

i) The employees of Zilla Parishad, Mandal Parishad, Gram Panchayats, Municipalities, Municipal Corporations, Agricultural Market Committees and Zilla Grandhalaya Samasthas, Work Charged Establishment, who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010 and to the full time contingent employees whose remuneration has been revised from Rs.3850/- to Rs.6700/- per month vide G.O.Ms.No.171, Finance (P.C.III) Department, dated 13.05.2010.

ii) Teaching and Non-Teaching Staff of Aided Institutions including Aided Polytechnics who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010.

iii) Teaching and Non-Teaching Staff of Universities including the Acharya N.G. Ranga Agricultural University, the Jawaharlal Nehru Technological University who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2010.

**3.** Government also hereby order the revision of Dearness Allowance rates in respect of State Government employees drawing the Revised U.G.C Pay Scales, 2006, from 72% to 80% of the basic pay with effect from 1st January, 2013.

**3.1. The above rate of Dearness Allowance is also applicable to:**

(i) The Teaching and Non-Teaching staff of Government and Aided Affiliated Degree Colleges who are drawing pay in the Revised U.G.C Pay Scales, 2006.

(ii) The Teaching staff of the Universities including the Acharya N.G. Ranga Agricultural University and the Jawaharlal Nehru Technological University and the Teaching staff of Govt. Polytechnics who are drawing pay in the Revised UGC/AICTE Pay Scales,2006.

**4.** Government also hereby order the revision of Dearness Allowance rates in respect of State Government employees drawing the Revised U.G.C Pay Scales 1996, from 151% to 166% of the basic pay with effect from 1st January 2013, as DA equivalent to 50% Basic Pay was already merged through G.O.Ms.No.9, Higher Education (U.E.I) Department, dated: 8-2-2006 and G.O.(P)No.173, Finance (PC.I) Department, dated:23.07.2007.

**4.1. The above Dearness Allowance rate is also applicable to:**

(i) the Teaching and Non-Teaching staff of Government and Aided Affiliated Degree Colleges who are drawing pay in the Revised U.G.C Pay Scales, 1996.

(ii) the Teaching staff of the Universities including the Acharya N.G. Ranga Agricultural University and the Jawaharlal Nehru Technological University and the Teaching staff of Govt. Polytechnics who are drawing pay in the Revised UGC/AICTE Pay Scales,1996.

**5**. Government also hereby order the revision of Dearness Allowance rates in respect of Judicial Officers whose pay scales were revised as per Fifth National Judicial Pay Commission Report vide G.O.Ms.No.60, Law (LA&J SC-F) Department, dated: 07.05.2003 from **151%** to **166%** of the basic pay with effect from 1st January 2013, as Dearness Allowance equivalent to 50% of basic pay was already merged as Dearness pay vide G.O.Ms.No.27, Law (LA&J SC-F) Department, dated: 13.03.2008.

**6.** Government also hereby order the revision of rates of Dearness Allowance in respect of Judicial Officers whose pay scales were revised as per Shri E.Padmanabhan Committee Report vide G.O.Ms.No.73, Law (LA&J SC-F) Department dated: 01.05.2010 from 72% to 80% with effect from 1st January, 2013.

**7.** Government hereby order the revision of Dearness Allowance rate sanctioned in the G.O. 24th read above to the State Government employees in the Andhra Pradesh

Revised Pay Scales 2005 from **133.764%** of the basic pay to **147.894%** of the basic pay with effect from **1st January, 2013** in the Revised Pay Scales of 2005.

**7.1. The Dearness Allowance sanctioned in the above para shall also be payable to:**

i) The employees of Zilla Parishad, Mandal Parishad, Gram Panchayats, Municipalities, Municipal Corporations, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas and Work Charged Establishment who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2005.

ii) Teaching and Non-Teaching Staff of Aided Institutions including Aided Polytechnics who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2005.

iii) Teaching and Non-Teaching Staff of Universities including the Acharya N.G. Ranga Agricultural University, the Jawaharlal Nehru Technological University who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 2005.

**8.** Government hereby order the revision of Dearness Allowance rate sanctioned in the G.O. 19th read above to the State Government employees in the Andhra Pradesh Revised Pay Scales, 1999 from **146.422%** of the basic pay to **158.692%** of the basic pay with effect from **1st January,2013** in the Revised Pay Scales of 1999.

**8.1. The Dearness Allowance sanctioned in the above para shall also be payable to:**

i) The employees of Zilla Parishad, Mandal Parishad, Gram Panchayats, Municipalities, Municipal Corporations, Agricultural Market Committees and Zilla Grandhalaya Samsthas and Work Charged Establishment who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 1999.

ii) Teaching and Non-Teaching Staff of Aided Institutions including Aided Polytechnics who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 1999.

iii) Teaching and Non-Teaching Staff of Universities including the Acharya N.G. Ranga Agricultural University, the Jawaharlal Nehru Technological University who are drawing pay in a regular scale of pay in the Revised Pay Scales, 1999.

**9.** Government also hereby sanction an ad-hoc increase of **Rs.100/-** per month in cash to the Part-Time Assistants and Village Servants from **1st January 2013.**

**10.** The Dearness Allowance sanctioned in the paras 1-9 above shall be paid in cash with the salary of **May, 2013 payable in June, 2013**. The arrears on account of payment of Dearness Allowance for the period from **1st January 2013 to 30th April 2013** shall be credited to the **General Provident Fund Account** of the respective employees.

**10.1.** However, in the case of employees who are due to retire before **31st August 2013** the arrears of Dearness Allowance shall be drawn and paid in cash as the employee due to retire on superannuation is exempted from making any subscription to the General Provident Fund during the last four months of service.

**10.2.** In respect of those who do not have General Provident Fund accounts, the arrears of Dearness Allowance for the period of **1st January 2013 to 30th April 2013** shall be credited to the Major Head “8009 - State Provident Funds – 01 Civil – M.H.101. General Provident Fund- S.H.(01) General Provident Fund (Regular)”, to be transferred to the General Provident Fund Account whenever opened. However, in the case of an employee who ceases to be in service prior to the opening of a General Provident Fund account, the arrears so impounded shall be drawn and paid with interest on the date on which such employee ceases to be in service.

**10.3.** In respect of the employees who were appointed to Government service on or after 01.09.2004 and are governed by the Contributory Pension Scheme (CPS), the arrears from **1st January 2013 to 30th April 2013**, 10% of the DA arrears shall be credited to the PRAN accounts of the individuals along with the government share as per G.O. at reference 23rd read above and the remaining 90% of arrears shall be paid in cash.

